

# జయంత

జైనేంద్రకుమార్

అంతా ముగిసిపోయింది—అన్న భావం యీ నా పుట్టిన పండుగనాటి ఉదయాన, నా మనసునంతా ఆక్రమించుకుని గందరగోళ పరచ సాగింది. ఈ నిరాశాభావం నా నరనరంలో, జీవతంతువుల్లో స్థానం ఏర్పరుచుకుని ఎక్కడలేని సంచలనం ప్రారంభించింది. నా వయ

సిప్పుడు నలభై అయిదేళ్ళు. ఈ వయసుకే నా జీవితమంతా కడతేరి పోయిందని అనుకోవలసిందేనా? ఈ భావం ఆశ్చర్యాన్నేకాక, భయాన్ని కూడా కలిగిస్తున్నది. మనిషికి నలభై అయిదేళ్లంటే, ఏమంత పెద్ద వయస్సుకాదు. అయినా బతుకంతా ముగిసిపోయిందని ఆందోళన పడు న్నానంటే, అందుకు కారణం ఏమిటి? 'నా బతుకు ముగిసింది. నాకిక భవిష్యత్తంటూ ఏమీలేదు' అన్న భావం నన్ను ప్రతిక్షణం వెన్నాడు తూనే వుంటున్నది. ఈ పరిణామానికి కారణం ఏమిటి?

నాకు చాలామంది శుభాకాంక్షలు తెలుపుతూ టెలిగ్రాములు పంపారు. ఈ నా జన్మదినాన్ని పురస్కరించుకుని కొందరు విద్యార్థులు, ఉత్సవం జరిపి, నన్ను సన్మానించ చూస్తున్నారని తెలిసింది. ఇదంతా చూసి నాకు నవ్వొస్తున్నది. బతుకంతా వ్యయపడ్డ తరవాత మిగిలేది యిదే. గతంలో నేను ఎన్నో స్వప్నాల్లో తేలియాడాను. ఈ నాటికీ అలాంటి స్వప్నాలు నన్ను పూర్తిగా విడిచిపెట్టి పోలేదు. అవి నన్ను వదలకుండా పట్టుకుని అవహేళన చేస్తున్నాయి. జీవిత సుఖాలు అందనివాళ్ల శూన్యహృద యాల్లో స్వప్నాలే మిగులుతాయి.

ఇది నిన్నమొన్నటి సంగతిలా అనిపిస్తుంది; నాకు ఇరవై ఒకటో ఏడనుకుంటాను. బి. ఏ. పాసయాను. క్లాసుకూడా వచ్చింది. అందరూ చాలా సంతోషించారు. నేను ఒంటరిగా వున్న సమయం చూసి అన్ని వచ్చింది. ఆమె వెంట తెచ్చిన పూలదండొకటి నా మెడలోవేస్తూ, "ఏదీ, నా బహుమానం యిచ్చెయ్యి," అన్నది.

అన్నీ మరో ఊళ్లో వుంటోంది. "ఎప్పుడొచ్చావు?" అని అడి గాను ఆశ్చర్యపడుతూ.

"ఇప్పుడే వచ్చాను—అంత దూరం నుంచి, నువ్వేం బహుమతీ యిస్తావో తీసుకు పోదామని," అన్నది అన్నీ.

"రావటం బాగానే వుంది. మరి నీ పెళ్ళి నిశ్చయమై పోయిందా?" అని అడిగాను.

"అయింది. కార్తీక మాసంలో.... పెళ్ళి."

నేను ఆమె కళ్ళల్లోకి చూడలేకపోయాను. ఆమె ముఖంలో సంతోషచ్ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. "మీ పిన్నికూడా వచ్చిందా?" అని అడిగాను.

"వచ్చింది. నేను ఒంటరిగా ఎక్కడికీ వెళ్లటంలేదు. సరే, ఏదీ నీ బహుమతి?" అన్నది అన్నీ.

"సంతోషకరమైన వార్తే తెచ్చావు, అనితా! మరి నాకెలాంటి బహుమతీ యివ్వవా?" అన్నాను.

"నేనివ్వాలా? సరే, యిస్తాను. ఇంటికి వస్తావా మరి?"

ఆమె వెంట వాళ్ళింటికి వెళ్ళాను. వాళ్ళ కుటుంబానికీ, మాకూ దూరపుచుట్టరికం వుంది. అందరూ నన్ను ఎంతో ఆప్యాయంగా పలకరించారు. నేను సివిల్ సర్వీస్‌లో చేరి చాలా పెద్ద ఉద్యోగి నౌతా నని వాళ్ల వూహ. అలా అనుకోవటంలో తప్పేమీలేదు. నేనూ అలాగే అనుకుంటూ వచ్చాను. అన్నీ వెంట వాళ్ళింటి కెళ్ళిం తరవాత నాకే ఎందుకో సందేహం కలగసాగింది. అక్కడ అందరూ చూస్తుండ గానే అన్నీ నన్ను చేయిపట్టుకుని లోపలికి తీసుకుపోయింది. బంగారు గొలుసున్న చిన్న పెట్టె ఒకటి నా చేతికిచ్చి, "ఇదీ నా బహుమతి!" అంటూ చిరునవ్వు నవ్వింది.

అన్నీ చాలా సంతోషంగా వుందని నా మనసుకు ఒకటికి రెండు సార్లు తెలియ చెప్పుకున్నాను. అలా కాక మరో విధంగా అనుకోవటం భ్రమే అవుతుంది. అలాంటి భ్రమకు ఆమె ఏ మాత్రం చోటివ్వ దలుచుకున్నట్టులేదు. నేను మౌనంగా పెట్టె తీసుకుని వూరుకున్నాను.

"ఏం, నా బహుమతి నీకు తృప్తికలిగించినట్టు లేదే?" అన్నది అన్నీ.

ఇదీ ఆ బంగారు గొలుసు కథ: ఒకప్పుడు, ఒకానొక వ్యాస రచన పోటీలో నాకు రెండు వందల యాభై ఒక్క రూపాయి బహుమతిగా యిచ్చారు. ఎవ్వరికీ చెప్పకుండాపోయి, ఈ గొలుసుకొన్నాను. తర వాత నిశ్శబ్దంగా అన్నీ గదిలోకి వెళ్ళాను. ఆ సమయంలో ఆమె మేజా బల్లపక్కన నించుని తలదువ్వుకొంటోంది. అది నేనా గదిలోకి వెళ్లేం దుకు ఉచితమైన కాలం కాదు. జుట్టులో ఒక పాయను మెడమీంచి ముందుకు తీసుకుని దువ్వెనతో చిక్కు విడదీస్తున్నది. ఆమె మెడ కొంచెం పక్కకు వంగివుంది. నేను అడుగులో అడుగు వేసుకుంటూ పోయి, గొలుసును ఆమె తలవెంట్రుకల్లో తగిలించి, వెనక్కి తిరిగాను.

"ఎవరది?" అంటూ అన్నీ చప్పున తల పక్కకు తిప్పి, "నువ్వా, జయంత్!" అన్నది.

చేసింది అపరాధం కదా! భయపడ్డాను. ఆగకుండా బయిటికి పరి గెత్తుదా మనిపించింది. కాని, ఆమె గబగబావచ్చి నా చేయిపట్టుకుని. తన జుట్టులో వేళ్లాడుతున్న గొలుసును బయిటికిలాగి, "ఏమిటిదీ?" అన్నది.

"గొలుసు!" అన్నాను నేను.

ఆనాటినుంచీ ఆ బంగారు గొలుసు అన్నీ దగ్గిరే వుండిపోయింది.

ఇప్పుడు, ఆ గొలుసు నా చేతికివ్వగానే, "దీన్ని తిరిగి నా కిచ్చేస్తున్నావా, అనితా?" అని అడిగాను.

అప్పటివరకూ ఆమె ముఖంలో కనిపించిన ఆనందం, గాంభీర్యంగా మారిపోయింది. "తిరిగి యిచ్చివేయటం కాదు.... నేను స్వయంగా కోరి యిస్తున్నదే—మా వదినెగారికి నేనై యిస్తున్నాను," అన్నది.

"వదినా?" ఎంతో ఆశ్చర్యపడుతూ అన్నాను.

అన్నీ కళ్ళల్లో ఎలాంటి భావం తళుక్కుమన్నదో నేను వివరించ లేను. "ఆశ్చర్యమెందుకు? వదినెగారికే యిస్తున్నాను. నాదంటూ యిచ్చేందుకు నా దగ్గిర మరేం లేదు కదా?" అన్నది.

నేను ఆమె ముఖంలోకి సూటిగా చూశాను. ఆమే అలాగే చూస్తు న్నది. కొన్ని క్షణాలవరకూ యిద్దరం మౌనంగా వూరుకున్నాం.

"అలా అయితే దీన్ని నేను తీసుకోక తప్పదా?" అని అడిగాను చివరకు.




"ఆఁ, తీసుకోవాల్సిందే. ఇది నా వస్తువు గదా!......"

అంతలో ఆమెను లోపల్నించి ఎవరో పేరుపెట్టి పిలిచారు. తల వనితలంపుగా వచ్చిపడ్డ పిలుపు! అన్నీ లోపలికి వెళ్ళిపోయింది. నేను బయిటికి వచ్చేశాను.

ఆ రోజుల్లో నా మనస్తత్వం ఏ ధోరణిగా వుండేదో యిప్పుడు సరిగా చెప్పలేను. చదువూ సంధ్యలనేవి అవసరమే. వస్తు పరిశీలన, తత్వచింతనా అలవరచుకోవాలి. వీటివల్లనే లోకవృత్తం నడుస్తూం టుంది. కాని, మరో వస్తు వొకటి వుంది. దానివల్ల మనిషిపూర్ణత్వం సిద్ధించుకోలేక, పతనమౌతూంటాడు. అదే మనస్సు. అది మనిషిని మోసంలో, భ్రమల్లో ముంచెత్తుతూ వుంటుంది. ఒకసారి దానికి దాసోహం అంటే, ఆ తరవాత మనిషిని ఎందుకూ పనికిరానివాణ్నిగా చేస్తుంది, అంటారు. బహుశా, యీ మాట నిజమే కావచ్చు....ప్రేమ అనేది కేవలం భ్రమ ఏనేమో. జ్ఞానం ఒక్కటే సత్యం కాబోలు. ఏమో మరి-ఇదమిత్థమని నే నేమీ తేల్చి చెప్పలేను. సివిల్ సర్వీసులో చేరి నేను సాధించగలిగిం దేమిటి? ఎం. ఎ. పాసయితే ఏం జరుగుతుంది? ఈ లోకమంతా క్షణభంగురమేకదా. సంసారం అనే దాంట్లో సారం మాత్రం లేదు. మరి ఆ 'సారం' ఎక్కడున్నదో!—ఈ మానసిక స్థితిలో నాలోనుంచి కవిత్వం వెలువడింది. జయంత్ అనే నూతన నామంతో కవినై పోయాను.

కార్తీక మాసం రానే వచ్చింది. అన్నీ పెళ్ళి ముహూర్తం యింకా ఏడెనిమిది రోజులుంది. ఒక రోజున ఆమె హఠాత్తుగా మా యింటికి వచ్చింది.

"ఇదేమిటి? యిలా వచ్చా వెందుకు?" అన్నాను.

"నువు కాంపిటీషన్ పరీక్షకు కూర్చోవటం లేదటగా! ఆ సంగతి తెలిసివచ్చాను," అన్నది అన్నీ.

"నీ పెళ్ళి యింకా ఏడురోజులే. ఇలా రావటం ఏమిటి నువు?" అన్నాను కోపంగా.

"కోప్పడకు, వెళ్తాలే. కాంపిటీషన్ పరీక్షకు కూర్చుంటానని మాట యివ్వు," అన్నది అన్నీ.

నేను ఆమె ముఖంలోకి పరీక్షగా చూస్తూ, "సరే, అలాగే కూర్చుం టాను. ఇక వెళ్ళు," అన్నాను.

ఆమె కదల్లేదు. "నిజంగానా!" అన్నది.

"నిజంగానే. ఇక పో."

అన్నీ, నాకేసి చూస్తూ కదలా మెదలక నిలుచున్నది. నేను కుర్చీలో నేలచూపులు చూస్తూ కూర్చున్నాను. బహుశా, యీ నేలగర్భంలో ఏమున్నదా అని ఆలోచిస్తున్నానేమో. అక్కడే ముంటుంది? పాతాళం. దానికింద? ఏమిటీ ప్రశ్నలు? తలెత్తి చూశాను. అన్నీ కళ్ళల్లో నీళ్ళు తిరుగుతునై ఎ.

"ఏమిటిది, అన్నీ? త్వరగా వెళ్ళిపో యిక్కణ్ణించి," అన్నాను చాలా కోపంగా.

అన్నీ ద్వారంకేసి నడిచి, అక్కడ ఆగి వెను దిరిగి, "నాకు మాట యిచ్చావు, బాగా జ్ఞాపకం వుంచుకో," అన్నది.

జ్ఞాపకం వుంచుకున్నాను. ఇప్పటికీ బాగా జ్ఞాపకం వుంది. కాంపి టీషన్ పరీక్షకు కూర్చుంటానని మాట యిచ్చాను, కాని కూర్చోలేదు. కూర్చోలేదన్న యీ సంగతీ జ్ఞాపకం వుంది. ఇది బాగా జ్ఞాపకం వుంచుకోవలసిన సంగతి మరి! మరుద్దామన్నా మరుపు రాకుండా యిది నన్ను అన్ని వేళలా వెంటాడుతూనే వుంది.

కాంపిటీషన్ పరీక్ష జరిగింది. కొందరు పాసయారు. వాళ్ళను నేను అభినందించాను. వాళ్ళు మంచి మంచి హోదాగల ఉద్యోగాలే సంపాయిస్తారు. నేను మాత్రం వాళ్ళ మార్గం అనుసరించలేక పోయాను. క్షమించాలి. హోదా, గౌరవం—అష్టాలకే లభ్య మవుతాయి.

ఒకనాడు మా నాన్న, నన్ను పిలిచి, "ఏమిట్రా నీ సంగతి! ఇలా మారిపోయావేం? 'జయంత్' వయిపోయావా? కవిత్వం కూడు పెడుతుందా? కాంపిటీషన్ పరీక్షకూర్చుంటే పాసవకపోయేవాడివా. ఏదైనా ఉద్యోగం చూసుకో," అన్నాడు.

"పత్రికోదానిలో సహాయ సంపాదకుడుగా ఉద్యోగం దొరికింది. ఎల్లుండి వెళ్ళి ఆ పనిలో చేరుతాను," అన్నాను మెల్లిగా.

"ఏమిటీ:" అన్నా డాయన చాలాకోపంగా. నేను ఆ ఉద్యోగాన్ని గురించిన వివరం అంతా చెప్పాను. ఆయన మరింతగా కోపం తెచ్చుకుని," డెభై అయిదు రూపాయిల గుమాస్తా గిరి చేస్తావా? ఇందు కోసమేనా నువు బి. ఏ. లో క్లాసు కూడా తెచ్చుకున్నది!" అన్నాడు.

నేనేమీ జవాబివ్వలేదు. మా నాన్న కంఠ ధ్వని మేఘగర్జనలా ధ్వనించింది. "ఇక నీకు తోచినట్టు అఘోరించు, పో, యిక నీ ముఖం చూపించబోకు," అన్నాడు.

ఆ రోజునుంచీ నాన్నకు నా ముఖం చూపించకుండా వుండాలనే నిశ్చయించుకున్నాను. కాని, అది సాధ్యం కాలేదు. మనం వుండే యీ ప్రపంచం ఏమంత విశాలమైంది! హృదయంకూడా ఒక్కసారిగా రాయి అయిపోదు గదా....చివరికి—ఆనాడు ఇంట్లోనుంచి వెళ్ళిపోయిన వాడిని, మళ్ళీ ఇంటికి తిరిగి వెళ్లలేదు. ఇది నాకు చాలా సంతృప్తిని కలిగించే విషయం.

సంతృప్తి అన్నానే కాని, యీనాడు నా నలభై అయిదవ జన్మదినం నాడు సంతృప్తి ఏమీ కనిపించటంలేదు. కేవలం గర్వం కాకపోతే, ఆనాటినుంచీ, యీనాటివరకూ నా జీవితమంతా మొండితనమూ, కర్కశమూ కాక మరేమిటి? ఇంతకాలం స్వశక్తిమీదే ఆధారపడి నిల్చాను. అనేకులతో నాకు సంబంధాలు ఏర్పడినై. అయినా, నేను మాత్రం తామరాకు మీది నీటిబొట్టులా వుండిపోయాను. ఇదంతా అహంకారం కాకపోతే మరేమవుతుంది? హృదయాన్ని యిలాంటి ఆలోచనలు గందరగోళ పరుస్తూండగా, యీ రోజున యీ కథా రచనకు ఉపక్రమించాను.

ప్రపంచంలో ఏమేం జరుగుతున్నదో నేను పట్టించుకోను. అయినా ప్రపంచంలోని అన్ని మూలలనుంచీ వచ్చే వార్తలతోనే నా పని. బాగా చల్లబడి నిగడ దీసుకుపోయిన శవంలాగా మేజా బల్ల ముందున్న సంపాదకుడి స్థానంలో కూర్చుంటాను. ఏవేవో వార్తలు వస్తూంటాయి. వాటిల్లో పనికి రావనుకున్న భాగాలు కొట్టివేసి అవతల పారేస్తూంటాను. ఈ వార్తలతో నాకున్న సంబంధం అంత మాత్రమే. సాయంత్రానికి కుర్చీలోంచిలేచి, ఇంటికి వచ్చేస్తాను. ఇల్లంటే నేనుంటున్న చిన్నగది అన్నమాట. ఎంతో ప్రయత్నం మీదగాని, నాకా చిన్న గది అయినా దొరికింది కాదు. ఆ గది నా జీవితంలోనూ, మెదడులోనూ మూడో వంతు తినివేస్తున్నది. కాని, అది ఏ మాత్రం బాగుపడే లక్షణాలు కనిపించటంలేదు. దాని గోడలమీంచి మట్టి రాలుతూంటుంది, కింది నేల చెమ్మ ఏ మాత్రం తగ్గదు.

ఇలాంటి నా గదికి ఒకరోజున అనిత విలువైన దుస్తులు ధరించి, హఠాత్తుగా వచ్చింది. నేను వెంటనే గుర్తుపట్టలేకపోయాను. అది సాయం సమయం. నేనుండే ఇంటి గది ఒక మారుమూల సందులో నాలుగంత స్తుల ఇంట్లో అట్టడుగున వున్నది. లోపల చీకటిగావుంది. నేను గాభరాపడుతూ, మూలనున్న ఒక మట్టిదీపపుబుడ్డి తెచ్చి వెలిగించాను.

"జయంత్!"

అనిత పిలుపుకు, నేను అపరాధిలా అయిపోయి మాటాడలేకపోయాను.

"....ఆయనగారు కూడా వచ్చారు!" అన్నది అనిత.

ఆ మాట నాకు మరింత గాభరా కలిగించింది. వెళ్ళి స్వాగతం పలికి ఆయన్ని లోపలికి తీసుకురావాలి కదా? బయలుదేరాను.

"ఈ సందు చివర కార్లోవున్నారు. పోనీలే....దాంట్లోనే వుండనీ," అన్నది అనిత.

బావుంది. గది మధ్య నిల్చుని చుట్టూచూశాను. ఎక్కడ కూర్చోబెట్టటం? అసలిక్కడ కూర్చో మనటం ఎలా? దీపపు వెలుగు బాగా మసగ్గావుంటం మంచిదే అయింది. ముఖలక్షణాల్ని స్పష్టంగా చూసేందుకు వీలుండదుగా.

"సరే....యిక నేను పోతాను, జయంత్!" అన్నది అనిత.

"ఓ, వెళ్లొచ్చు! నా బలవంతం ఏముంది?" నేను మౌనంగా వూరుకున్నాను.


"రేపు, ఆఫీసుకు వస్తాను," అన్నది అనిత.

"ఆఫీసుకు రాకు. మా యజమానికి కోపం కలుగుతుంది." అన్నాను.

మా యజమానిగారి కోపం తనకో లెక్కకాదన్నట్టుగా, అనిత, "సరిగా మూడు గంటలకు వస్తాను," అనేసి వెళ్ళిపోయింది.

గదంతా దుమ్మూ ధూళితో కశ్మలంగావుంది. అనిత కడిగిన ముత్యం లాటిది. ఈ గదిలోని కశ్మలం మధ్య ఆ సజీవముత్యం మరింత సౌందర్యవంతంగా వెలగొందింది. బహుశా, యిది నా చూపుల్లోని మోహమే కావచ్చు! నా మనస్సుకు చాలా హాయి కలిగింది. అనిత ఒక సంపన్నుడి అర్ధాంగి అయింది కదా అని చాలా ఆనందించాను. పేదరికం చాలా భయంకరమైనది. పగలుకూడా దీపం వెలిగించుకోవలసిన యిలాంటి చీకటి గదిలో వుంటున్నానంటే—అది తప్పని సరి కాబట్టే. చేతిలో నాలుగు డబ్బులు మెదులుతూంటే యిక్కడెందుకుంటాను? తిరిగి మానాన్న దగ్గిరకు వెళ్ళిపోయినా, లేక ఆ కాంపిటీషన్ పరీక్షకు కూర్చున్నా—నాకు ధనాభావం లేకుండా పోయేది. ఏమైతేనేం, అనిత గొప్ప సంపన్నురాలైంది, ఆ సంగతి తెలుసుకున్నాను, కళ్ళారా చూడటం కూడా జరిగింది.

మరసటి రోజున మూడు గంటలవేళ అనిత ఆఫీసుకు వచ్చింది. సాక్షాత్తూ మేనకలావుంది. చాలా చక్కగా ముస్తాబైంది. ఆఫీసంతా




తళుక్కుమన్నది. అనిత మామూలుదుస్తుల్లో వస్తే పోయేది. ఈ డాబూ దర్పం ఎందుకు?

ఆవిడ నేనున్న మేజా బల్ల దగ్గరకు సరాసరి వచ్చి, నాకేసి చేయి చాస్తూ, "లే, జయంత్! పోదాంపద," అన్నది.

అనిత చేయి అందుకుని కరచాలనం చేశాను. ఆమె నాచేయి గట్టిగా పట్టుకుని తనకేసి లాగింది. మేజాబల్ల చుట్టుతిరిగి ఆమె దగ్గరకు వెళ్ళక తప్పింది కాదు. ఆమె నన్ను హఠాత్తుగా—ఎక్కడో నా హృదయపు లోతుల్లో అజ్ఞాతంగావున్న కోరికను రెచ్చకొడుతున్న ధోరణిలో—నన్ను దాదాపు గట్టిగా కౌగలించుకున్నంత పనిచేసింది.

అంతలో ఒక యువకుడు ఆఫీసు గదిలోకి వచ్చాడు. అతడు మంచి ఖరీదైన దుస్తులు ధరించి వున్నాడు. అనిత మందహాసంచేస్తూ అతడి కేసి తిరిగి, "రండి....ఇతనే, జయంత్! జయంత్—వీరే....నా.... మిష్టర్ పురీ! ఇక బయలుదేరు. ఆలశ్యం అయితే షో అందుకో లేం," అన్నది.

"నా కిక్కడ యింకా పనుందే," అన్నాను.

"పనా గినా—" అంటూ అనిత తలతిప్పి చుట్టూ ఓమారుచూసింది ....నీతోపాటు పనిచేస్తున్నవాళ్లు ఆఫీసులో యింకా చాలామంది వున్నారులే అన్నట్టు.

ఆ వున్నవాళ్ళంతా కుర్చీల్లోంచి లేచి మాకేసే చూస్తున్నారు. వాళ్ళల్లో ఏ ఒక్కడైనా నా పని చేసేందుకు ముందుకొస్తాడేమో అని, ఆమె భావించి వుంటుంది. ఎవరూ ముందుకు రాలేదు. అనిత చిన్నబుచ్చుకున్న ముఖంతో, "మీలో ఎవరైనా యితని పని కాస్తచూడకూడదూ-ఇతను మాతో బయటికి వచ్చేందుకు వీలవుతుంది," అన్నది.

ఆ మాటవిని ఒకతను ముందుకొచ్చాడు. నేను అనితతో, "అదేం బావుండదు!" అన్నాను.

"మనకు ఆలశ్యం అయిపోతున్నది. ఆట అందదు," అన్నాడు, పురీ.

అనిత భర్త మాటలు వినిపించుకోకుండా, "మీ చీఫ్ ఎక్కడుం టాడు?" అన్నది.

ఆ ప్రశ్నకు నేను జవాబివ్వక ముందే గబగబాపోయి, రెండు మూడు నిమిషాల్లో తిరిగొచ్చి, "ఇక పద, వారితో చెప్పొచ్చాను," అన్నది.

నేను పురీ కేసి తిరిగి, "దయచేసి నన్ను క్షమించాలి!" అన్నాను.

"మీరుకూడా వస్తే చాలా సంతోషంగా వుంటుంది," అన్నాడు పురీ.

అనిత నా ముందున్న కాయితాలూ అవీ దూరంగా నెట్టేసింది. "ఏమిటీ మొండిపట్టు? రమ్మంటుంటే! లే," అంటూ బలవంతం చేసింది.

నా తప్పించుకునే ప్రయత్నం విఫలమై పోయింది. పురీ దంపతులు పట్నంలో మూడు రోజులున్నారు. ఆ మూడు రోజులపాటూ ప్రతి సాయంత్రం మేం కలుసుకునే వాళ్లం. రాత్రివేళ వాళ్ళు నన్ను గొంది మొగదల విడిచిపెట్టి వెళ్ళేవాళ్ళు. నేను నా గదినిచేరి దీపం బుడ్డి వెలిగించి, పక్కవేసుకుని పడుకునే వాడిని. నిద్రపట్టే ముందు ఏవేవో ఆలోచనలతో కొట్టుమిట్టాడేవాడిని. నాకూ, ఆ దంపతులకూ కూడా ప్రతి సాయంకాలమూ వృథాగా గడిచి పోతున్నదనిపించేది. వాళ్ళిద్దరి మధ్యా పానకంలో పుడకలాగా నేనెందుకు?

మూడోనాటి రాత్రి పదిగంటల రైలుకు వాళ్ళు ప్రయాణం పెట్టుకున్నారు. తొమ్మిదింటికల్లా నేను నా గదిచేరాను. వెంటనే నిద్ర పట్టింది. కొంతసేపయాక ఎవరో తలుపు కొడుతున్న శబ్దంఅయింది. విసుగ్గాలేచి, తలుపు తెరిచాను. ఎదురుగా అనిత! చాలా సాధారణమైన దుస్తులు ధరించివుంది, ఒంటిమీద ఆభరణా లేమీలేవు.

"ఇదేమిటి, అన్నీ? ఇప్పుడు టైం ఎంత?" అన్నాను.

"పదకొండవుతుందేమో. అడ్డంలే, లోపలికిరానీ!" అంటూ నన్ను తొలగతోసుకుని, ఆమె గదిలోకి వచ్చింది. నేను గబగబా దీపం బుడ్డి వెలిగించాను. గోడపక్కవున్న చిన్న మంచంమీద కూర్చుంటూ, "కూర్చో, జయంత్!" అన్నదామె.

నేను కిందున్న చాపమీద కూర్చున్నాను. అనిత అభ్యంతరం ఏమీ చెప్పలేదు. కాసేపాగి ఆమె, "మేం ట్రెయిన్‌లో కాక, విమానంలో వెళ్ళవలసి వచ్చింది. తెల్లవారు జామున నాలుగ్గంటలకు అది బయల్దేరుతుంది. జయంత్! చెపుతున్నాను, యీ నౌకరీ వదిలిపెట్టు," అన్నది.

నేను మౌనంగా వూరుకున్నాను. అనిత కొంచెం ఆగి, "నే చెప్పింది, వినబడిందా? ఈ నౌకరీ మానేసెయ్యి," అన్నది.

"మాని ఏం చెయ్యాలి?" అన్నాను.

"ఏం చెయ్యాలా! మీ నాన్నగారికి జబ్బుగా వుంది. దగ్గర ఎవరూ లేరు కదా! ఈ ఆఖరి దినాల్లో అయినా, కాస్త యింటి పట్టున వుండి, ఆయనకు సేవ చెయ్యలేవూ?" అన్నది అనిత.

"ఆఖరి దినాలా?"

"ఏమో, ఎవరు చూశారు? నీ సోదరులందరూ ఉద్యోగాలమీద తలా ఒకచోటా వున్నారు. వాళ్ళ వాళ్ళ భవిష్యత్ చూసుకుంటున్నారు,

నువ్వు అలాగే చేస్తావా? ఈ పనికిమాలిన నౌకరీ వదిలేసిరా," అన్నది అనిత.

ఆ మాటలు నాకు చాలా బాధ కలిగించినై. "ఈ నౌకరీ పనికి మాలినదా? దీనివల్లే పొట్ట గడుస్తున్నది. నెల ముగిసేసరికి డెబ్బై అయిదు రూపాయిలు దొరుకుతున్నై. వాటి విలువ నీకు తెలియదు. నౌకరీ మానితే బతకటం ఎలా?" అన్నాను.

"అర్థం లేకుండా వాగకు!....మాతో కూడా రా," అన్నది అనిత.

"సరే, నాన్నగారి ఆరోగ్యం నిజంగా ఎలా వుందో, చెప్పు," అన్నాను.

"మేం యిక్కడ హోటల్ చేరగానే టెలిగ్రాం వచ్చింది. పరిస్థితి ఏం బావులేదట."

"నేను మా నాన్న కడుపున చెడపుట్టినవాణ్ణి, ఏం చేసేది!" అన్నాను.

నా మాటలు అనితకు చాలా కోపం తెప్పించినై. "దేనికీ క్షణం తీరిక లేనివాళ్ళు తండ్రంటే ప్రేమ వుండే పుత్రు లెలా అవుతారు? బయలుదేరు, విమానంలో నీక్కూడా ఒక సీటు రిజర్వుచేయించాను," అన్నదామె.

"నువు వెళ్ళిం తర్వాత ఎలా వుందో నాకు టెలిగ్రాం యివ్వు. అప్పుడు అవసరం అయితే బయల్దేరి వస్తాను," అన్నాను.

"అలా కుదరదు, జయంత్! మీ నాన్న అడిగితే నేనేం చెప్పేది? నెలకు డెబ్బై అయిదు రూపాయిలు సంపాయిస్తున్నాడు, అని చెప్ప మంటావా? నీ అభిమానం తప్ప, ఆయన గౌరవ మర్యాదలూ, ఇప్పటి అనారోగ్య స్థితీ చూడవా?" అన్నది అనిత.

"నువ్వు వెళ్ళి, పరిస్థితి చూసి, టెలిగ్రాం యివ్వు....మీతో మాత్రం రాను," అన్నాను మెల్లిగా.

"పట్టుదలకూ్కడా హద్దంటూ వుండాలి. నా సొంత విషయం కూడా నిన్నొకటి అడగాలనివచ్చాను. చెప్పు, నా ప్రవర్తనా ధోరణి మాత్రం ఏంబావుందీ?" అన్నది అనిత.

ఆమె కంఠస్వరంలో ఏదో తెలియని బాధ కనిపించింది. నేను చాలా ఆదుర్దా పడిపోతూ, "ఏమిటి, అనితా? ఏం జరిగింది?" అని అడిగాను.

"ఏం జరిగిందంటావా? మా వారి గౌరవానికీ, అంతస్థుకీ తగినట్టు ప్రవర్తించలేకపోతున్నాను. అదీ సంగతి! నువు చిన్న గుమాస్తా గిరీ లాంటి నౌకరీ చేస్తూ, ఈ బూజుపట్టిన చీకటి గదిలో వుంటున్నావు.... నేను మిసెస్ పురీని. నా అంతస్థు గుర్తుంచుకోవాలిగదా. నీతో యిలా వచ్చి కలుసుకుని మాట్లాడిపోవటం అదీ—మిష్టర్ పురీకి ఎంత బాధా కరంగా వుంటుందో నువే ఆలోచించి చూడు, జయంత్!" అన్నది అనిత.

"నన్ను కలుసుకోవటం మానెయ్యి." అన్నాను.

"....కాని, నువ్వు నాకు కాస్త సహాయం చెయ్యలేవా?" అన్నది అనిత.

"ఏం సహాయం? చేస్తూనే వుంటినే—అనితా....!"

అనిత విసురుగా, "ఇదా సహాయం? ఇలాంటి చోటుకు నన్ను రప్పించటమా? నువ్వు లేకపోతే యిలాంటి చోటుకేసి కన్నెత్తయినా చూస్తానా? నీ ఉచితమైన స్థానానికి నువ్వు వచ్చెయ్యి, నన్నవసరంగా కిందికి దిగలాగబోకు....మిష్టర్ పురీకి యిది చాలా బాధ కలిగిస్తుంది," అన్నది.

"అనితా, అవేం మాటలు! నా స్థానం యిదే. నన్ను బలవంతంగా పైకి లాగి ఎలా కూర్చోపెట్టగలవ్? మీరు హాయిగా ఉన్నత స్థానం లోనే వుండండి. కింద వున్న వాళ్ళను, వాళ్ళ దురదృష్టానికి వాళ్ళను వదిలి వూరుకోండి. సమాజంలో యీ హెచ్చు తగ్గులు తప్పవు. నా నెల సంపాదన డెబ్బై అయిదు రూపాయిలు. మా యజమాని నెల ఖర్చు రెండున్నర వేల రూపాయిలు—నువ్వు నా దగ్గరకు రానేకూడ దసలు. మిసెస్ పురీలాగా ప్రవర్తించగల తాహతు నీకు కాక మరెవరికున్నది," అన్నాను.

ఇదంతా తల వంచుకునే చకచకా అనేశాను. ఇంతలో హఠాత్తుగా అనిత కంఠంనుంచి దుఃఖపూరితమైన చిన్న ధ్వని వినిపించింది. తలెత్తి చూశాను. అనిత తనను తాను సంబాళించుకుంటూ, "జయంత్! నన్ను యిలా ఏడ్పించబోకు, పోతున్నాను," అన్నది.

"సరే, వెళ్ళు అనితా! భగవంతుడు బాధ్యత అనేదాన్ని ఏ కొద్ది మంది అదృష్టవంతులమీదో పెడతాడు," అన్నాను.


అనిత నా మాటలేం వినిపించుకున్నట్టు లేదు. బెంబేలు పడుతూ లేచి వెళ్ళటానికి నిలబడింది. నేనో అడుగు ముందుకువేశాను. ఆమె చప్పున వచ్చి, నా చేతుల్లో వాలిపోయింది. నే నామెను పట్టుకుని గడప దాటించి, వీధిలో వదిలాను. ఆమె వెనక్కు తిరిగి చూడకుండా గబగబా సందుదాటి వెళ్ళిపోయింది. ఆ పోవటంలో తొట్రుపాటు లేదు. ధీమాగా తలెత్తి నడిచిపోయింది—ఆ అనితను నే నెన్నటికీ మర్చిపోలేను!

ఆ తరవాత నాలుగురోజులకు అనిత దగ్గిర్నుంచి టెలిగ్రాం వచ్చింది—నాన్నగారు పోయారు. భగవంతుడు నన్ను కాపాడాడను కున్నాను; ఉద్యోగం వదిలిపోవలసిన అవసరం తప్పింది. ఇతర్ల దయాదాక్షిణ్యాలమీద తప్ప, కవి పొట్టపోసుకునే ఉపాయం మరొకటి లేదు గదా!

## 2

మా నాన్నగారి అంత్యక్రియలకు బంధు మిత్రులంతా వచ్చారు.

నా కంటే పెద్దవాడు—ఒక అన్నయ్య లేకపోవటం నాకు చాలా వెలితిగా కనిపించింది. ఆయన నిరంతర పుస్తక పఠనంలో మునిగి, వైరాగ్యం బాగా తలకెక్కి ఆత్మహత్య చేసుకున్నాడు! మా నాన్న మాకు వదిలిపోయింది అంత చెప్పుకోదగిందేమీ కాదు. రొఖ్ఖం ఏమీ లేదు. దూరాన ఎక్కడో ఓ పల్లెపట్టున కొంచెం పొలం వుంది.




ఆ పొలం భారం మా పెద్దన్నగారు నెత్తినేసుకున్నారు. రెండు ఇన్సూరెన్స్ పాలసీల బాపతు వచ్చిన మొత్తంలో, నాకు ముట్టిన వంతు రెండువేల అయిదువందల రూపాయిలు. ఆ డబ్బును మా అక్కయ్యకు యిచ్చేశాను. కాని, ఆమె తనకు వద్దంటున్నది. నేను మాత్రం ఏం చేసుకునేది?

కర్మకాండంతా ముగియగానే బంధువులంతా వెళ్ళిపోయారు. ఇప్పుడు నేను సర్వస్వతంత్రుణ్ని. ఇల్లంతా నిర్మానుష్యమైపోయి బావురుమంటున్నది. నాలుగు పెద్ద పుస్తకాల పెట్టెలు నాచేత పడ్డాయి. ఇంటికి యీ నెలాఖరు దాకా అద్దెకట్టటం జరిగింది. శూన్యంగా వున్న ఆ పెద్ద ఇంట్లో, ఆ నాలుగు పుస్తకాల పెట్టెల ముందు కూర్చుని, అనితకు ఉత్తరం రాశాను. ఈ పుస్తకాల పెట్టెలు నాలుగూ తన ఇంటికి పంపుతానని.

నా ఉత్తరానికి జవాబుగా అనితే వచ్చింది. ఇల్లంతా ఓ సారి కలయ చూసి, "సామానంతా ఎత్తుకు పోయారా ఏం?" అన్నది.

"ఎత్తుకుపోక, వుంచుతారా!" అన్నాను.

"జయంత్! నువ్వీ ఇంట్లోనే వుండి పోరాదా?" అన్నది అనిత.

ప్రశ్న సందర్భ శుద్ధిగానే వుందొచ్చు. కాని, ఇంత పెద్ద ఇంట్లో నేనొంటరిగా ఎలా వుండగలను? నేనాశ్చర్యపోతూ అనిత ముఖంలోకి చూశాను.

అనిత అదేం గుర్తించనట్టు, "మీ అన్నయ్య చేసిన పని నాకేం బాగా లేదు. ఇల్లంతా ఊడ్చి మరీ ఎత్తుకుపోయాడే! నేనే వున్నట్టయితే పూచికపుల్ల కూడా ఎత్తుకుపోనిచ్చే దాన్ని కాదు," అన్నది.

"ఎత్తుకు పోనీ, ఈ ఇంట్లో ఎవరుండబోతున్నారు!" అన్నాను.

"నువ్విక్కడుండక ఏమవుతావ్?" అన్నది అనిత.

నా వద్ద వున్నవి నూటయాభై రూపాయిలు మాత్రం. ఆ మొత్తాన్ని అనితకు చూపించాను. ఈ వారంలోనే తిరిగి వెళ్ళకపోతే, ఉద్యోగం వూడుతుందని చెప్పాను. నాన్నగారు వదిలిపోయిన నగదు సంగతి అడిగింది, అనిత. నావంతు వచ్చిన రెండువేల అయిదు వందల రూపాయిలూ అక్కయ్య దగ్గిర వున్నవని చెప్పాను.

"సరే. ఆ పుస్తకాల పెట్టెలు తెరువ్. ఇవి పెట్టేందుకు బీరువాలూ అవీ కావాలే....అసలీ ఇంటి సొంతదార్లెవరు?" అనిత యీ విధంగా ప్రశ్నమీద ప్రశ్నవేస్తూ....నాకేవేవో పనులు పురమాయిస్తుండేది. చూస్తూండగానే ఇల్లంతా తిరిగి ఫర్నీచరుతో నిండిపోయింది. పుస్తకాలు చక్కగా బీరువాల్లో కుదురుకున్నాయి. ఇదంతా ఒక్కవారం రోజుల్లో జరిగిపోయింది.

ఆ తరవాత ఒక రోజున, "అనితా ఇక నేను వెళ్ళిపోతాను. ఏదో టెలిగ్రాం యిచ్చి ఆ ఉద్యోగం యిన్నాళ్ళూ నిలుపుకున్నాను," అన్నాను.

"అలాగా! వచ్చే నెల యీ ఇంటి అద్దె ఎవరిచ్చుకుంటారు? ఇల్లు మా కిందే వుంచుకుంటామని యజమానితో చెప్పాం గదా. నువిక యీ ఇల్లు విడిచిపెట్టి వెళ్ళేందుకు వీలులేదు," అన్నది అనిత.

"అయితే నన్నేం చెయ్యమంటావ్?" అన్నాను.

"ఆగు, చెపుతా. డబ్బుకోసం గొడవ పడక్కర్లేదు. చేస్తే నీకు బోలెడన్ని పనులు దొరుకుతాయి. ఇన్సూరెన్సు, స్టాకులు, షేర్లు— మిష్టర్ పురీ ఏమంటూంటాడో తెలుసా నీకు? డబ్బు అలా ఆగకుండా ప్రవహిస్తూ పోతూనే వుంటుందట, మనం చేయవలసిందల్లా దాన్ని దొరక పుచ్చుకోవటమే—" అన్నది అనిత.

"ఈ పరిహాసాలు ఆపు. ఈ రాత్రికి నన్ను వెళ్ళిపోనీ, అనితా!" అన్నాను.

"సరే. ఒకసారి బజారుకు పోయివద్దాం, రా!" అన్నది అనిత.

ఇద్దరం బయలుదేరాం. నన్ను ఒక రెస్టారెంటుకు తీసుకుపోయింది. అక్కడ మంచి టీ తెప్పించి, దాన్ని చప్పరిస్తూ ఆమె సమాజాన్ని గురించీ, అందులోని హెచ్చు తగ్గు తరగతి వర్గాలను గురించీ చాలా మాట్లాడింది. అవీ యివీ చాలా చర్చించాం. చివరకు నన్నో టెయిలరింగ్ షాపుకు తీసుకుపోయి మంచి సూట్‌కు ఆర్డరిచ్చింది. ఆ విధంగా నాకు మంచి సూటే దొరికింది. దానికోసం నా ప్రయాణం మరి అయిదు రోజులు వాయిదా పడిపోయింది.

ఆరవరోజు ఉదయం అనిత వున్నట్టుండి హఠాత్తుగా, "ఇక నేను బయలుదేరి పోతాను." అన్నది.

నేను బిత్తరపోయాను. బయలుదేరి పోవలసింది నేనుగాని ఆమె కాదు గదా! అనిత నాకేసి చూసి నవ్వి, "ఇవాళ కాదులే, రేపు నా ప్రయాణం. ఇంట్లో వంట చేసేందుకు ఓ మనిషిని కుదిర్చాను. పై పనులు చూసేందుకు ఓ కుర్రాణ్ణి చూడు. వాళ్ల జీతాలూ అవీ ఏర్పాటు చేశాను. ఇకపోతే నీ సంగతి. ఎన్నాళ్ళిలా ఒంటరిగా వుంటావు? వచ్చే సంవత్సరం వరకూ నీకు గడువిస్తున్నాను. ఈ లోగా నువే చేసుకుంటే సరే సరి. లేకపోతే మిసెస్ జయంత్‌ను వెదికి తేవలసిన బాధ్యత నామీద పడుతుంది," అన్నది.

"ఊరికే వదరబోకు," అన్నాను.

అనిత నవ్వుతూ, "నేను ఖర్చుపెట్టిన ప్రతి పైసా లెక్కరాసి వుంచుతాను. జయంత్ జమీందారయాక వడ్డీతో సహా అంతా వసూలు చేస్తాను," అన్నది.

"నువ్వు పనికి కుదిర్చిన మనుషులు వచ్చిం తరవాత, ఇల్లు వాళ్ళకు ఒప్పచెప్పి నే వెళ్ళిపోతాను," అన్నాను.

అనిత ముఖంలో విచారచ్ఛాయలు కనిపించినై. "తమాషా కాదు. మంచి ఏజన్సీ ఒకటి దొరికేలా వుందని మిష్టర్ పురీ ఉత్తరం రాశాడు. నేను వచ్చి చాలా రోజులైంది, ఇక వెళ్ళాలి. ప్రతినెలా యిక్కడికి మేం వచ్చిపోతూనే వుంటాం," అన్నది.

"సరే, వెళ్ళు," అన్నాను.

ఆమె వెళ్ళేప్పుడు నాకు అయిదు వందల రూపాయి లిచ్చింది. సందేహించకుండా పుచ్చుకున్నాను. కాని, ఆ మొత్తాన్ని ఒక స్నేహి తుడికిచ్చేసి, ఆ మర్నాడే వెళ్ళిపోయి నా మామూలు ఉద్యోగంలో చేరాను. ఆలస్యం అయినందుకు యజమానికి కోపం వస్తుందేమో అనుకున్నాను కాని, ఆయన ముఖంలో సంతోష చిహ్నాలే కనిపించినై. లోగడకన్న ఆయనతో నాకు ఎక్కువ సాన్నిహిత్యం కూడా ఏర్పడింది. ఒకటి రెండుసార్లు ఇద్దరం కలిసి టీ కూడా తాగాం.

పదిహేను రోజులు గడిచిపోయాయి. నేనిక్కడ మళ్ళీ ఉద్యోగంలో చేరినట్టు అనితకు ఉత్తరం రాసి, పోష్టుచేసి ఆఫీసుకు వచ్చే సరికి, నా మేజా మీద ఆవిడ రాసిన ఉత్తరం వుంది; చాలా పెద్ద ఉత్తరం. చీవాట్లు పెడుతూ రాసింది. ఏజన్సీ ఏదో దొరికిందట. నన్ని ఉద్యోగం తక్షణం విడిచి వచ్చేయమన్నది. ప్రారంభంలో నాలుగు వందల జీతం యిస్తారుట; పైన కొంత కమీషన్. "జయంత్! నువ్వు మనిషివే అయివుంటే, తటపటాయించక వెంటనే వచ్చెయ్యి. అలా చేయకపోయావో నీతో మాట్లాడటమే మానేస్తాను," ఇదీ ఆ వుత్తరం లోని ఆఖరు వాక్యం.

నేను మనిషినే కాకుండా పోయాను. అనిత మళ్ళీ నాకు ఉత్తరం రాయలేదు. రోజులు గడిచిపోతున్నాయి. ఒక రోజున మా యజమాని రమ్మని కబురుచేశాడు. అది ఆఫీసు మూసే సమయం. వెళ్లాను.

"నువు వుంటున్న దెక్కడ? పద ఒకసారి అదెలాంటి చోటో చూస్తాను," అన్నాడాయన.

"ఏమంత మంచి చోటు కాదు లెండి," అన్నాను మెల్లగా.

"అలాంటి చోట వుండవలసిన బలవంతం ఏమొచ్చింది. నాతో ఎన్నడూ మాట మాత్రంగా అయినా అన్నావు కాదే! రా, వెళదాం," అన్నాడు.

తీరా యిద్దరం బయల్దేరిన తరవాత ఆయన నన్ను తన ఇంటికి తీసుకుపోయాడు. అక్కడ ఆయన కుటుంబంతో కలిసి టీ తాగాను. వాళ్ళందరూ మా నాన్నగారిని ఎరుగుదురట. ఎలా ఎరుగుదురో నా కర్థం కాలేదు. యజమానిగారి భార్య, ఆయన పెద్ద కూతురు సుమిత,


*For your requirements of*

**Book Face, Job Types, Lead & Lead Rules on "KOIKE"**
**Automatic Type Casting & Automatic Strip caster Machines**

**AND**


**Our Speciality in Sharpening Knives on Automatic Grinding Machine.**

Contact : Phone : 75970

# VIJAY TYPE FOUNDRY

8-3-277, MARKET STREET, (NEAR POLICE STATION)

SECUNDERABAD. - A. P.




ఆవిడ చిన్న చెల్లెలు, చిన్న కుర్రాడొకడు—ఇదీ ఆ కుటుంబం. సుమిత మెడిసిన్ చదువుతున్నది. ఆ రోజునుంచీ వారింటికి తరుచుగా టీ వేళప్పుడు నా కాహ్వానం వస్తూండేది.

ఒక రోజున యజమానిగారి కారు వచ్చింది, నన్ను వాళ్ళింటికి తీసుకుపోయేందుకు. కుటుంబస్తులంతా నే రాసిన కవిత్వం వినటమేగాక, వాళ్ళ కవిత్వం—సంగీతం కూడా నాకు వినిపించారు. నేను వాళ్ళ ఆఫీసులో డెభ్భై అయిదు రూపాయిల జీతగాణ్ణి. యజమాని గొప్పవాడు, ఆయన ఇల్లూ గొప్పది, పిల్లలూ-అంతా గొప్పవాళ్ళే. కాని, వాళ్ళతో సంబంధించిన వ్యవహారమేదో కాస్త పాకాన పడుతున్నది....

ఆ రోజుల్లోదే అయిన ఒక ముఖ్య సంఘటన గురించి చెప్పాలి. నేను అప్పుడప్పుడూ యజమాని కార్లో రావటం, పోవటం మా సందులో వున్నవాళ్ళంతా చూస్తూనే వున్నారు. ఒకనాడు సందు చివర కారు దిగి వస్తున్నాను. సందంతా చాలా కోలాహలంగా ఉంది, పెద్ద గుంపు. నేను రావటం చూస్తూనే గుంపులోనుంచి ఒకడు, "అదుగో, బాబుగారు వస్తున్నారు. వార్నే చెప్పమనండి!" అన్నాడు. గుంపులో మిగిలిన వాళ్ళంతా గలభాగా మాట్లాడటం ప్రారంభించారు.

ఆ గొడవలో సంగతి బాగా తెలియలేదు. ఆ గొడవ కొంత సద్దుమణిగాక తెలుసుకున్నాను. ఆ సందులోనే వుండే కలుఆ అనే అతని కూతురు బుధియా కోసం యిద్దరు బాకీదార్లు వచ్చారు. కలుఆ వాళ్ళ దగ్గిర డబ్బు అప్పుతీసుకున్నాడట. 'డబ్బు తీసుకోలేదని అనమనండి' అంటున్నారు వాళ్ళు.

కలుఆ బట్టల మిల్లు కూలివాడు. పనిలో నుంచి బయిటికి వస్తూనే బాగా తాగుతాడు. ఆ తాగిన మైకంలో కూతురు బుధియాను ఇష్టమొచ్చినట్టు కొడతాడు. ఆమె మాట్లాడకుండా దెబ్బలు తింటూ వుంటుంది. కలుఆకు కూతురంటే అంత కోపానికి కారణం, ఆమె అందమైన పిల్ల. ఆమెవల్ల అతడికి కొంచెం రాబడి వుంది—ఆ రాబడి నాలుగు డబ్బులు చూస్తే కలుఆకు ఎక్కడలేని సంతోషం. ఇంటి చాకిరీ అంతా ఆ పిల్లే చేస్తుంది. తల్లిపోయినప్పటినుంచీ, ఆ తల్లిని గుర్తు చేస్తూ, ఆమె ఇంట్లో మెలుగుతూండటం వల్ల—ఆమెను చూడగానే చావ చితకకొట్టకుండా వుండలేకపోయేవాడు, కలుఆ. నిత్యం జరుగుతున్న కథే యిది.

"బుధియా ఎక్కడ? ఆమెతో మాట్లాడి సంగతేమిటో తేలుద్దాం," అన్నాను.

కలుఆకు అప్పిచ్చిన వాళ్ళిద్దరూ, అప్పటికప్పుడే డబ్బు వ్యవహారం తేల్చాలన్నారు. చేసేదిలేక నా జేబులోంచి డబ్బు తీసి వాళ్ళ కిచ్చాను.

నేను గదికి చేరిన కాసేపటికి బుధియా వచ్చింది. పద్దెనిమిదేళ్ళ వయసుంటుంది. బాగా పుష్టివంతమైన శరీరం. కళ్ళల్లో విచారం తొణికిసలాడుతున్నది. అసలు సంగతేమిటని అడిగాను.

ఆమె యిలా జవాబిచ్చింది: "మా నాన్న సారా తాగేందుకు అందరి దగ్గిరా అప్పు చేస్తాడు. అమ్మ పోయినప్పటినించీ యిది మొదలైంది. ఏదో ఓపికున్నంతవరకూ అప్పులవాళ్ళను-కాదు పొమ్మనటం లేదు, నేను. అయినా నాన్న నన్ను రోజూ చావచితక కొట్టేస్తున్నాడు. మరీ ఓర్చుకోలేనప్పుడు—ఒళ్ళంతా పుళ్ళయి మంటలు పెడుతూంటే—చూడండి...." అంటూ ఆమె వీపు చూపింది. తిన్న దెబ్బల గుర్తులు బాగా కనిపిస్తున్నాయి.

"ఇలా తన్నులు తిని ఒళ్ళంతా వాచిపోయి, బాధగా వుండటంవల్లగాని, లేకపోతే.... మేం అంత నీతిలేనివాళ్ళం కాదు, బాబూ!వాళ్ళ డబ్బు పుచ్చుకున్నప్పుడు...."

నేను మాట మధ్యలో అడ్డు వచ్చి, "నీకు యిష్టం లేనప్పుడు.... యీ బాధలన్నీ అనుభవించటం ఎందుకు?" అన్నాను.

"ఇష్టంలేకపోవటం అన్నమాటే లేదు, బాబూ! వాళ్ళిద్దరికీ మీరు చెప్పండి, మరి నాలుగు రోజు లాగిరమ్మని—మీరే చూస్తున్నారు కదా, నా ఒళ్ళెలా వుందో. వాళ్ళ బాకీ ఎక్కొట్టంలెండి కాని...."

నేను బుధియా ముఖంకేసి చూశాను. ఇదంతా ఏమిటి?ఆమె కోసం నా తల వంగిపోయిందా. ఇది కేవలం మట్టి శరీరం. ఇది మనది కాదని శాస్త్రాలు కూడా అంటున్నాయి. ఈ పరమరహస్యాన్ని బుధియా అర్థం చేసుకున్నదా? ఆమె దేహం ఆమెది కాదు; దాన్నామె త్యజించింది. అది ఆమెది కాకుండా మిగిలిన వాళ్ళందరికీ భుక్తం అయిపోయింది.

"బుధియా, ఒంటికి వేడినీళ్ళ కాపడం పెట్టుకుని, కాస్త విశ్రాంతి తీసుకో. ఆ బాకీదార్లకు డబ్బిచ్చి పంపాను, వాళ్ళిప్పట్లో రారులే. నువ్వేమైనా కాస్త చదువుకున్నావా?" అని అడిగాను.

"చదువుకున్నాను, దస్కతు పెట్టి చూపించనా?" అన్నది బుధియా.

"అలాగా. చదువుకునేందుకు పుస్తకాలేమైనా కావాలంటే, నా దగ్గిరున్నవి తీసుకుపో," అన్నాను.

“అలాగే!” అంటూ బుధియా నా ముఖంలోకి అదోలా చూసింది. ఆ కళ్ళల్లో కదులుతూన్న భావం ఏమిటి? నేను మనిషిని కాదనా? మనుషుల్ని ఆమె బహు చక్కగా ఎరుగును. బహుశా, అలాంటి మనుషుల్లోవాణ్ణి, కాదనుకుంటుందా నన్ను? నేను జంతువునా మరి?... అలాంటి ఆశ్చర్యమే ఏదో ఆమె కన్నుల్లో తొణికిసలాడుతున్నట్టున్నది.

బుధియా మరేం మాట్టాడకుండా వెళ్ళిపోయింది. కలుఆను పిలిచి గట్టిగా మందలిస్తూ, “మరోసారి ఆ పిల్లమీద చేయి చేసుకున్నావంటే నిన్ను జైలుకు పంపిస్తాను, జాగ్రత్త! తాగుడు మానెయ్యలేవా? కనపడ్డ వాళ్ళందరిదగ్గిరా అప్పులు చేసి నాశనం అయిపోదలిచావా?—ఈడొచ్చిన పిల్లగదా....తొందరగా పెళ్ళి చేసెయ్యి. చచ్చి స్వర్గాన వున్న దాని తల్లి నీ నీచప్రవర్తన చూసి ఏమనుకుంటూవుందో.... ఆలోచించుకో!” అన్నాను.

పొడవాటి మీసాలూ, దుబ్బులా వున్న తలకట్టూ; కలుఆ ముఖం చాలా భీకరంగా వుంటుంది. మరేదో లోకంలో బతికే ఉన్మత్త జీవిలా వుంటాడతను. నా మాటలు వింటూనే వాడి ముఖం చిన్నబోయింది. కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. అవి కిందికి జాలువారి బొద్దుమీసాల్లో చిక్కుకుపోయాయి.

అదే సమయమని కలుఆను మరి కాస్త అదరకొట్టాను: “కూతురు పెళ్ళికి డబ్బు లేదంటావా?—అది ఎలాగోలాగా సంపాయించొచ్చు. ఇదుగో చూడు! స్వర్గంలో వున్న నీ పెళ్ళాం జ్ఞాపకం ఏమైనా నీలో మిగిలివుంటే—ఆవిడ మీద ఒట్టు వేసుకుని, సారా ముట్టకు. ఆ పిల్ల బాధ్యత అంతా నీది, గుర్తుంచుకో.”

కలుఆ తల వంచుకు వెళ్ళిపోయాడు. ఆ రాత్రి నా మనస్సుకు ఎందుకో అనిపించింది—డబ్బు అనేది ముఖ్యాతిముఖ్యమైన అవసరాల్లో ఒకటి! అవసరానికి మించి చేతిలో డబ్బుండటం ఎంతో ఉపయోగం. బహుశా....కలుఆ రేపో ఎల్లుండో వచ్చి డబ్బు కావాలని అడిగితే ఎలా? వందో, రెండొందలో కావాలంటే? ఇవి జీతం వచ్చే రోజులు కూడా కావు. అయినా ఆ జీతం మాత్రం ఎంత? అక్కయ్యకు ఉత్తరం రాయటం బావుంటుందా?.... అనితకు రాస్తే—ఇలాంటి ఆలోచనల మధ్యే నిద్రపోయాను.

కొన్ని రోజులు గడిచినై.

ఒకనాడు మా యజమాని మాటల మధ్య, “జయంత్! నువ్వు ఉన్నత కుటుంబానికి చెందినవాడివి. సంపాదకీయశాఖలో ఎన్నాళ్ళని వుంటావ్? వస్తావా, నిన్ను మేనేజిమెంట్ శాఖలోకి తీసుకుంటాను. కావాలను ఎడ్వర్‌టైజ్‌మెంట్ల పని చూస్తూండు. నీ వంటి అందమైన యువకుడు తలుచుకుంటే చెయ్యలేనిదేం వుంటుంది? నీ గురించి నువు కాస్త శ్రద్ధ తీసుకోవాలి. టిప్‌టాప్‌గా తయారయావంటే, వెయ్యి మందిలో కూడా నువ్వు ప్రత్యేకంగా కనిపిస్తావు. పాంట్, టై.... అరెరె, ఆఫీసుకు ధోవతితోనే వచ్చావల్లే వుందే! ఒకమాట. మన కంపెనీ షేర్లు అమ్మటం ప్రారంభించు. మొదటి నెల్లోనే నీకు నాలుగు రెట్ల ఆదాయం రాకపోతే, నన్ను మారుపేరున పిలువు” అన్నాడు.



*WITH BEST COMPLIMENTS FROM :*

**SHREE SREENIVASA WELDING WORKS**

**AMIRPET, HYDERABAD-16. Phone : 38112**

Manufacturers : GATES, GRILLS, PIPECOTS, STEEL - WINDOWS & WATER HEADTANKS, Etc.,

OUR SPECIALITY IN MANUFACTURE OF TRANSFORMER TANKS




"ఆలోచించి చూస్తాలెండి," అనేశాను, నేను.

"ఆలోచిస్తావా? ఈ లోపలవున్న అవకాశాలు జారిపోతాయి. సాహసించి దిగినవాడే అవతలి ఒడ్డుకు చేరుకుంటాడు," అన్నాడాయన. తరవాత కొంచెం ఆగి, నా మెడమీద చేయివేసి నిమురుతూ, "మనిషికి కాన్ఫిడెన్స్ వుండాలి, అలస భావం పనికిరాదు. నాకు తెలుసు, మీది గొప్ప ఫామిలీ. అటువంటి వాళ్ళకు కవిత్వం పనికిరాదు. యు ఆర్ టు రూల్, టు గవరన్! తెలిసిందా? రా, పోదాం," అంటూ వారింటికి తీసుకుపోయాడు.

హాల్లో సుమిత మాకెదురైంది. "ఏఁవిటమ్మా, హిందీ పరీక్షల వ్యవహారం చెపుతున్నావు నిన్న?" అని అడిగాడాయన కూతుర్ని.

"పరీక్షల సంగతికేంగాని, నాన్నా, హిందీ అందరూ నేర్చుకోవలసిన ముఖ్యభాషే గదా?" అన్నది సుమిత.

"అవునవును. రాష్ట్రభాషాయె! అమ్మాయ్, ఇతను మన ఇంట్లో మనిషిలాంటివాడు. నీకేమైనా అనుమాలొస్తే యితన్ని అడిగి తెలుసుకుంటూ వుండు. కనీసం మూడు రోజులకైనా ఓసారివచ్చి, గంటో అరగంటో కూర్చుని పోతూంటాడు. ఏమంటావ్, జయంత్!" అన్నాడాయన.

నాకు కలుఆ విషయంలో డబ్బు అవసరం అవుతుందేమో నన్న జ్ఞాపకం కలిగింది. "సరే, మీ యిష్ట ప్రకారమే కానివ్వండి," అన్నాను.

తరవాత నెల రోజులు గడిచినై. కలుఆ నా దగ్గరకు రాలేదు. ఆర్థిక లాభం లేకపోయినా, నేను మా యజమాని ఇంటికి వెళుతూనే వున్నాను. నా మీద సుమితాదేవి కృపాదృష్టి మాత్రం దినదిన ప్రవర్ధమాన మవుతున్నది!

కలుఆలో చాలా మంచి మార్పు వచ్చిందని విన్నాను. నేనే గనక అతణ్ణి వెతుక్కుంటూ వెళ్ళకపోతే, అతను నా దగ్గిరకు వచ్చేవాడే కాదు. అతను కొంత డబ్బు కూడబెట్టాడు. కూతురి వివాహాన్ని గురించి అతగాడికి బాగా చింతపట్టింది. కాని, అప్పుచేసి మాత్రం పెళ్ళి చెయ్యడు. ఆ పట్టుదలకు నేను చాలా సంతోషించాను. బుధియా నాకు పాదాభివందనం చేసింది. తన తండ్రిలో వచ్చిన మార్పుకు, నేనేసిన మంత్రమేదో కారణం అని ఆమె నమ్మకం. ఇప్పుడు ముఖంలో ఎలాంటి విచారచిహ్నాలూ లేవు, ఆనందం తొణికిస లాడుతున్నది.

"కులాసాగా వున్నవా, బుధియా?" అన్నాను.

బుధియా అటూ యిటూ చూసి, చిన్న గొంతుతో, "మీ దయవల్ల కులాసాగే వున్నాను, బాబూ! ఆ మధ్య....ఆ అప్పిచ్చిన ఇద్దరు మనుషులువస్తే, వాళ్లను కొట్టి బైటినుంచే తరిమేశాడు. ఇంటికెవరన్నా వస్తే కొట్టి పంపుతామా? అయినా మగవాళ్ళ నైజగుణమే అలాంటిది. బాబూ....మీకింకా పెళ్ళి కాలేదా?" అనడిగింది.

"ఊహుఁ, చేసుకోలేదు," అన్నాను.

నా జవాబు ఆమె హృదయంలో దయారసాన్ని కలిగించినట్టుంది. ఆమె కళ్ళకేసి చూస్తూంటే అలా అనిపించింది, నాకు.

"డబ్బు యిబ్బందివల్లా పెళ్ళిచేసుకోక పోవటం, బాబూ!" అనడిగింది బుధియా.

"ఆఁ ఆఁ. అందువల్లే, బుధియా!....ఇక వెళతాను," అంటూ బయలుదేరాను.

"నన్ను వస్తూవుండ మంటారా, బాబూ?"

"ఆఁ వస్తూండు," అన్నాను, ఆ సమయానికి తప్పించుకుని బయటపడేందుకు.

ఈ తప్పించుకు బయటబడటం సాధ్యం అయే సంగతా? బుధియాకు ఏ విధమైన ఆపేక్షలేదు. గదికివచ్చి ఏదో సేవచేస్తేగాని వుండలేకపోయేది. సమయా సమయాలు చూడకుండా వచ్చేది. గదిలో వస్తువులన్నీ చక్కగా సర్దిపెట్టేది. పుస్తకాల్లోని విషయాలు అడిగి తెలుసుకునేది. అదీ యిదీ మాట్లాడి వెళ్ళిపోయేది. కాని ఆమెలో పొందాలన్న పట్టుదలాలేదు—పొందబడాలన్న పట్టూలేదు. ఏ వేళనైనా సిద్ధంగా వున్నట్టు కనబడేది—సంతోషంగానూ వుండేది.

ఆ రోజున యజమానిగారింటినుంచి ఆలశ్యంగా వచ్చి, పక్కమీద పడుకుని పుస్తకం తెరిచాను. అరె, ఏఁవిటిది? నా శరీరం ఒణికిపోయింది. అప్పటికప్పుడే ఆ ఫొటోను ముక్కలు ముక్కలుచేసి దూరంగా పారేశాను. చాలా జుగుప్స కలిగింది. ఇక ఏ మొహం పెట్టుకుని సుమితను చూసేది! ఆ ఫొటోను—నిస్సందేహంగా ఆమే ఆ పుస్తకంలోపెట్టి వుంటుంది. ఎంత పనిచేసింది! ఎంతో సౌశీల్యంగా వ్యవహరిస్తూండేదే, నాతో! చదువుకున్న యువతి! కులీన! నాలో అసహ్యంతోపాటు లాలసా, ద్వేషంతోపాటు రాగం కలిగాయి.

"ఇంత పొద్దుపోయినా, దీపం యింకా అలా వెలుగుతూనే వుందేం, బాబూ?" అన్న ప్రశ్నకు తలతిప్పి చూశాను. వాకిట్లో బుధియా కనబడింది.

"నిద్రపట్టటం లేదా? కాస్త తలవత్తమంటారా?" అన్నదామె.

ఆ కంఠస్వరంలో ఎంతో సానుభూతివుంది. వేదనా భారంతో

కొట్టుమిట్టాడుతున్న నా రక్తనాళాలకు, ఆమె స్పర్శవల్ల ఉపశమనం అయింది.

"మరేం లేదు, ఇంటినుంచి ఉత్తరం వచ్చింది," అన్నాను.

"అలాగా. సరే, నిద్రపోండి, బాబూ! నేననుకున్నానూ—"

బుధియా ఏమనుకున్నదోగాని, వాక్యం పూర్తిచెయ్యలేదు, వెళ్ళిపోయింది. బహుశా....ఆమె సరిగానే ఊహించి వుంటుంది. ఆమెకు మనసారా కృతజ్ఞత చెప్పుకుని, శాంతపడ్డాను. త్వరలోనే నిద్రపట్టింది.

నాపట్ల సుమిత ప్రవర్తన అతికోమలమూ, సున్నితమూ కాసాగింది. ఒకనాడు చీటి ఒకటి రాసి ఆవిడ చదివే పుస్తకంలో పెట్టాను. "నీ ఫొటో అందింది. డబ్బు చాలా అవసరం."

మర్నాడు ఆ పుస్తకం చూద్దును గదా, అందులో నా చీటీకి బదులు, నూరు రూపాయిలనోటు వుంది. కలుఆను పిల్చి, ఆ డబ్బు అతడికివ్వబోయాను. కాని కలుఆ అది తీసుకోక, "డబ్బు నేనే సిద్ధం చేసుకున్నాలే, బాబయ్యా! అవసరం అయినప్పుడు అడుగుతాను,"అన్నాడు.

ఆ మరుసటి రోజున నోటుతోపాటు, డబ్బు అవసరంపడలేదు గనక, తిరిగి యిచ్చేస్తున్నాను, అని చీటీ రాసి పుస్తకంలోపెట్టి సుమితకిచ్చాను. దానికి జవాబుగా నోటుమీద ఖాళీవున్నచోట, 'గుడ్లగూబ' అనిరాసి, దానికింద గుడ్లగూబ బొమ్మకూడా గీసిందామె. ఆ పుస్తకాన్ని తిరిగి యిస్తూ, అందులోపెట్టిన చీటీలో, 'బాగానేవుంది. నోటు పాడు చేయటవల్ల కలిగే ప్రయోజనం ఏమిటి?' అని రాశాను.

ఆ తరవాత నోటు నా దగ్గిరికే వచ్చింది. దానిమీదవున్న గుడ్లగూబ బొమ్మ కత్తిరించ వేయబడింది. దాని స్థానంలో సుమిత నవ్వుతూవున్న తన ఫొటో అతికించింది. దానితోపాటు ఓ కాయితంమీద, "నోటు తీసుకోండి, బాగయిందిగా!" అని రాసింది.

ఒకనాడు సుమిత నాతో, "నేను పనిమీద పోతున్నాను. కార్లో నాతోపాటు రండి, మీ గది దగ్గిర దిగబెట్టి పోతాను," అన్నది.

సరే అని బయలుదేరాను. కార్లో కూర్చున్న తరవాత సుమితలో ఏదో పెద్ద మార్పు గమనించాను. నేను ఆవిడకు కాస్త దూరంగానే జరిగి కూర్చున్నాను. ఆమె చేయిచాచింది నాకేసి. నేను దాన్ని బలంగా నెట్టేశాను. ఆ చేసిన పని ఆమెను అవమానించినట్టే. సుమిత వెక్కి-వెక్కి ఏడుస్తున్న గొంతుతో, "చవటా! అంత సాహసమా!" అన్నది.

నేను దిగవలసినచోటు రాగానే డ్రైవరు కారు వేగం తగ్గించాడు. "ఏకాఏకిని పోనియ్యి. ముందు నన్నుదింపి, ఆ తరవాత వీరిని వెనక్కు-తీసుకు వద్దువుగాని," అన్నది సుమిత. నేను గబగబా తలుపు తెరిచి దిగబోయాను. సుమిత దాన్ని బలంగా పట్టుకునిలాగి మూసేసింది.

సుమిత ధనపంకుల ఇంటి బిడ్డ. స్వతంత్రురాలు, బాగా చదువుకున్నది. మంచీ చెడులు ఆమెకు బాగా తెలుసు. ఎంత డబ్బూ, చదువూ వున్నా....ఆమె స్త్రీ కదా!

నేనే ఓడాను. ఆమె చేతిని నా రెండు చేతుల్తో పట్టుకుని నొక్కుతూ, "సుమితా!" అన్నాను.


With Best Compliments of :


UNITED STEEL ALLIED INDUSTRIES

D-4, 5, 6, GOVT. INDUSTRIAL ESTATE,
MOULAALI, HYDERABAD-40.

Phone : 71293

FOR PRESSURE VESSELS, CHEMICAL EQUIPMENTS :

**Transmission line towers, Structural Steel Fabrication and Erection, Fxothermic Compounds and Hot Top Inserts**




ఆమె కోపగించుకోలేదు, అభ్యంతరం చెప్పలేదు—విచలిత అయింది—ఇక తాను జయించవలసిన వ్యక్తి ఎవరూ లేనట్టు, తనలోని శక్తీ, స్పర్ధా వ్యర్థమై పోయినట్టు! నేను చాలా చిన్న గొంతుతో, "సుమితా!" అన్నాను.

ఆమెచేయి యింకా నా చేతుల్లోనే వుంది. ఆమె కదలా మెదలక అలా వుండి పోయింది. "నేను అనర్హుణ్ణి. సుమితా!" అన్నాను.

సుమిత నాచేయి పైకెత్తి కళ్ళకు అద్దుకున్నది. తరవాత ముద్దు పెట్టుకుని, వదలి వేసింది.

ఇదంతా క్షణాలమీద జరిగిపోయింది. నేను సుమితకు కృతజ్ఞుణ్ణి. కారణం—ఆమెను నేను పోగొట్టుకుని, ఆ విధంగా ఆమెను శాశ్వతంగా పొందగలిగాను. ఇప్పుడామెకు పెద్ద కుటుంబం, పరివారం చాలావుంది. మంచి ఆదర్శగృహిణి అన్నపేరు తెచ్చుకున్నది. ఆమెను చాలాసార్లు కలుసుకోవటం జరిగింది. కాని....ఎందుకదంతా....పోనీండి.

ఈ సంఘటన జరిగిన వెంటనే అనితకు, "ఏదో ఏజెన్సీ నా కోసం ఏర్పాటు చేశానన్నావు కదూ! అది నా కోసం యిప్పటికీ అలాగే వున్నదా? ఈ సంపాదక నౌకరీ వదిలేస్తున్నాను. ఆ తరవాత ఏదో ఒకటి చెయ్యక తప్పదుగదా—నీ ఏజెన్సీయే పుచ్చుకుంటాను," అని ఉత్తరం రాశాను.

## 3

నా రాజీనామా కాయితం చూసి మా యజమాని చాలా కష్టంగా మాట్టాడాడు. "నీ రాజీనామా కాయితం చూసి నే నేమనుకోవాలి చెప్పు? నిన్నొదులుకోవటం నా కిష్టంలేదు. నువ్వు మా ఇంట్లో మనిషి లాంటివాడివి. మా సుమితను అర్థం చేసుకున్నావు కదా? మీ పెద్దవాళ్ళెవరో, ఎవరికి రాసి స్థిరం చేసుకోవాలో, చెప్పు!" అన్నాడాయన.

ఆ మాటలు విని నేను నిర్ఘాంతపోయాను. సుమితను నేను అర్థం చేసుకోలేకపోయాను. ఆవిడకు నేనూ అర్థం కాలేదు. సంఘంలో చాలా గౌరవనీయమైన స్థానంలో వున్నవాళ్ళు, వాళ్ళు. ఇల్లూ, వాకిలీ కూడా లేనివాణ్ణి, నేను. ఇదంతా సుమితకు చెప్పిచూశాను. కాని లాభం లేకపోయింది.

"సరే, వెళితే వెళ్ళు. తర్వాత ఏదైనా కబురు వింటం జరిగితే, ఆ దోషం మాత్రం నా మీద వెయ్యకు," అన్నదామె.

"అవునవును. త్వరలోనే నీ వివాహ ముహూర్తానికి నేను రావలసి వుంటుందని, నాకు తెలియంది కాదులే," అన్నాను.

"నీ యిష్టం. వెళ్ళు. మొదలు అసలెందుకొచ్చా విక్కడికి?" అన్నది సుమిత.

నేనేం జవాబు చెప్పేది? వుండిపోవటం అసంభవం. గదికి వచ్చి, మూటా ముల్లే సర్దుకోసాగాను. బుధియా వచ్చి, "వెళ్ళిపోతున్నారా ఏవిఁటి, బాబూ?" అని అడిగింది.

"ఆఁ, ఇంటికి పోతున్నా," అన్నాను.

"చాలా సంతోషం. బాబుగారు పెళ్ళి చేసుకుంటారు. నేనూ, మా నాన్నా అమ్మగారికి పనిపాటలు చేసి పెరుతూండొచ్చు, అనుకుంటూండే దాన్ని...."

"అది బాగానే వుంది. జీతం ఎవరిస్తారు మీకు?" అన్నాను.

"అమ్మగారే యిచ్చేది. కాని, మీరు ఎలాంటి మమతలూ లేనివాళ్ళు. సంబంధం ఎక్కడ చేసుకుంటారో ఉత్తరం అయినా రాస్తారా?" అన్నది బుధియా.

"నీ పెళ్ళికి నాకు వుత్తరం రాస్తావా? రాయవు, నాకు తెలుసు!" అన్నాను.

బుధియా నవ్వింది. "ఎలా రాస్తాను? వెంట తీసుకుపోకపోతే, నేనే వెంటబడి వస్తాను. ఎక్కడ వుండేదీ చిరునామా అయినా యిచ్చి పోతారా?" అన్నదామె.

"మమతలే లేనివాడికి, ఒక చోటంటూ ఎలా వుంటుంది, బుధియా?" అన్నాను.

"సరే, వెళ్ళండి. మీ రెక్కడున్నదీ మూడు లోకాలూ గాలించయినా తెలుసుకోలేననుకున్నారా?" అన్నది బుధియా.

నేను బయలుదేరి ఇంటికి వచ్చాను. ఇల్లు చక్కగా తీర్చి దిద్దినట్టున్నది. వంటమనిషి, పని కుర్రాడు. సాయంకాలానికల్లా అనిత వచ్చింది.

"ఆహాఁ, వచ్చావా?" అన్నది అనిత.

"వచ్చాను, శ్రీచరణాల దగ్గిరకు," అన్నాను.

"నీకు జ్ఞాపకం వున్నదో లేదో, అనుకున్న గడువులో ఎనిమిది నెలలు గడిచిపోయాయి. మరెవర్నయినా చూసుకుని మరీ వచ్చావా, ఈ ఖాళీ యిల్లు నిరీక్షిస్తున్న ఆ శ్రీమతిని," అన్నది అనిత.

"ఊహుఁ, చూడలేదు. ఆవిడ యింకా నేపథ్యంలో సింగారించుకుంటున్నదని మాత్రం తెలుసుకున్నాను," అన్నాను.

"చక్కగా సింగారించి, హఠాత్తుగా నీ ముందుకు తీసుకువచ్చి నిలబెట్టనూ? నీకా అనుమానం వద్దు," అన్నది అనిత.

"ఇవి ప్రతిదీ అనుమానించవలసిన రోజులు మహా యుద్ధం జరుగుతున్నదిగదా, చాలా పెద్ద పెద్ద వాళ్ళే పోతున్నారు," అన్నాను.

అనిత ఉలిక్కిపడి, "నీకేమైనా పిచ్చెత్తిందా, జయంత్" అన్నది.

"పిచ్చేం లేదు. సైనికోద్యోగాలు చాలా తేలిగ్గా దొరుకుతున్నాయి. ఒక మిత్రుడు నాకు కెప్టెన్ పదవి యిప్పిస్తానంటున్నాడు. నెలకు ఎనిమిదివందల రూపాయిల జీతం. నీకు ఆ సంగతి చెపుదామనే వచ్చాను. ఏమంటావు?" అన్నాను.

"ఏమిటేమిటీ?" అన్నది అనిత. ఆమె కంఠస్వరంలో భయం, బాధా వ్యక్తమయింది. ముఖ కవళికల్లో కూడా అవే కనిపిస్తున్నాయి. ఆమెలో కలిగిన ఆ భీతి నాకు చాలా సంతోషం కలిగించింది. "నేచెప్పవలసింది చెప్పాను. ఇక నువ్వు చెప్పేదేమిటో చెప్పు?" అని అడిగాను.

"ఊఁ హూ, నేను చెప్పను."

"ఆఁ, ఉహూలతో లాభంలేదు. ఊఁ అనే ఉత్సాహం కలిగించే శబ్దం కోసమే వచ్చాను," అన్నాను.

"ఉత్సాహం కలిగించే చోటు నుంచి నువ్వు బలవంతంగా కళ్ళు పక్కకు తిప్పేసుకుంటున్నావు. అందుకనే నీకు యుద్ధంలోకి పోవాలనీ బుద్ధి పుట్టింది. ఆకాశం మీదికే దృష్టి సారించి లాభంలేదు, కవి మహాశయా! ఇటు భూమికేసి కూడా కాస్త చూడండి," అన్నది అనిత.

"అది కాదు, అనితా!....అక్కడ మానవ రక్తం ధారపొయ్యాలి. దానితోనే భూమి భవిష్యత్తు చిగిరించి ఫలవంతమవుతుంది. మనుషుల ప్రాణాలే దానికి ఆహారం," అన్నాను.

"అలా ఆహారం అయిపోయేందుకు నువ్వు చేసుకున్న ఏర్పాట్లేమిటి?"

"పెద్ద ఏర్పాట్లేం లేవు. దరఖాస్తు మాత్రం పెట్టాను. అవసరం అయినప్పుడు డబ్బేమన్నా నీ దగ్గిర దొరుకుతుందా?" అని అడిగాను.

"ఉద్యోగం చేసి బోలెడు డబ్బు సంపాయించావనుకుంటానే!" అన్నది అనిత.

"ఆ సంపాదనంతా తెచ్చాను. ఇదుగో, ఇదొక వంద....ఇదొక రూపాయి."

"చాలా పెద్ద మొత్తమే! సరే, అది పోగా మీ ఇంటి కోసం నేను ఖర్చు పెట్టిన డబ్బు మూడువేల రూపాయిలుంది."

"ఆ బాకీ అంతా ఒకేసారి తీర్చేస్తాలే, అనితా! ఖాతా పెరుగుతుండనీ. నీకు తెలీదేమో, యమధర్మరాజు దగ్గిర మన ఎకౌంటు చాలానే వుంటుంది," అన్నాను.


"యుద్ధంలో చేరి డబ్బు సంపాయిస్తావన్నమాట! అలాంటి దాని


*With Best Compliments*

*from*

BIOLOGICAL EVANS LIMITED

**Hyderabad, Bombay, Agra & Calcutta**




మీద ఆశ పెట్టుకుని నేను డబ్బు పారవేసుకోను. ఒక సహాయం మాత్రం చేస్తాను. ఒకవేళ వ్యాపారంలో నష్టం వస్తే, కొత్త పెట్టుబడికి డబ్బివ్వగలను. ఏజన్సీ.... అప్పుడనుకున్నది, చేజారిపోయింది. మరొకటి కొత్తది దొరకవచ్చు," అన్నది, అనిత.

"ఏం దొరుకుతుందని నీ నమ్మకం?" అన్నాను.

"మిష్టర్ పురీకి అవన్నీ తెలుసు. చేయాలేగాని కోట్ల సంఖ్యలో పనులున్నాయిట."

"బాగానే వుంది. కాని, ఒక పరమపురుషార్థాన్ని గురించి ఏదో పుస్తకంలో చదివాను. యోగసాధనలో పడితే ఎలా ఉంటుందంటావు? మంచి లాభాలు తెచ్చే వ్యాపారం అటగా అది!"

"గురువనేవాడు దొరికాడా మరి?" అన్నది, అనిత.

"లేదింకా. వెతికితే దొరకవచ్చు. చాలా చీకటిగా వుండే గుహల్లో వెతకాలిట. పుస్తకాల్లో అలా అని వుంది."

"వాటిలో యింకా ఏముంది? ఇంకా నువ్వు చదివి తెలుసుకున్నవేమిటో చెప్పు?" అన్నది, అనిత.

"ప్రేమ పుస్తకం ఒకటి నా ముందు విసురుగా వచ్చి పడి పేజీలు తెరుచుకున్నది. ఎవరి భాగ్యం పండవలసివుందో తెలీదు. ఇంకా దాని పేజీలు తెరుచుకునే వున్నాయి. కాని నేను మాత్రం అక్కడేమున్నదో చదవలేకపోయాను."

"ఎందుకని చదువుకోలేక పోయావు? నీ కేమయింది?" అన్నది, అనిత.

"ఏదో అయింది మరి. నువు జ్ఞాపకం వచ్చావు. ఆ పుస్తకంలోని అక్షరాలు కళ్ళముందు గిరగిరా తిరిగిపోయినై. అందువల్ల చదవలేకపోయాను. మరిప్పుడు నీవు ఎదటికి వచ్చావు. నిన్ను చూస్తూంటేనే ప్రేమ పలాయనం అయిపోతున్నది."

"నేను పోతే, అది తిరిగి వస్తుంది, కదూ? పారిపోతాలే."

"ఊహు, ఇప్పుడే కాదు. ఆ కమీషన్ డబ్బులు చేతులో పడనీయ్, అప్పుడు చూద్దాం!" అన్నాను.

ఆ తరవాత వెళ్ళి మిష్టర్ పురీని కలుసుకున్నాను. ఆయన చాలా పెద్ద వ్యాపారం నడుపుతున్నాడు. కావాలంటే నా కోసం, పట్నంలో ఒక బ్రాంచి తెరవటానికి సిద్ధంగా వున్నట్టు చెప్పాడు.

"....కాని, ఇది చాలా బాధ్యత గల పని. బాగా కష్టపడి పని చెయ్యాలి. ఏ పనైనా కష్టపడి చేస్తే తప్ప, సరైన ఫలితం రాదు. ఒళ్ళు దాచుకుంటే ఏం కాదు," అన్నాడు పురీ.

అనిత కూడా ఆ సమయంలో అక్కడే వుంది. "ఆ కష్టపడి పని చేయటాన్ని గురించి అంతగా చెప్పనవసరం లేదులే. అంతా చక్కగా నిర్వహించుకు పోతాడు," అన్నది.

నేను మెదలకుండా వూరుకున్నాను. కాసేపాగి పురీని "ఇంకా రెండు మూడు నెలలు...." అంటూ ఏమో అడగబోయాను.

అనిత మధ్యలోనే అందుకుని, "అది సరేలే. బ్రాంచి ఏర్పాటయే సరికి ఎలానూ రెండు మూడు నెలలు పడుతుంది," అన్నది, అనిత.

నేను కాస్త భయంగా పురీ కేసి చూస్తూ, "నాకు అనుభవం తక్కువ. మరి...." అంటూ ఆగిపోయాను.

"ఉత్సాహం లేకపోతే అంతా వట్టి శ్రమ అవుతుంది—డియర్!" అన్నాడు పురీ భార్య కేసి తల తిప్పి.

"మీరప్పుడే అతడి మాటలు నమ్మారా? పనిలోకి దిగనీయండి. మొదట్లో మీరు కాస్త పైపైన చూస్తూండురుగాని. దారిలో పడితే అంతా సవ్యంగా అదే సాగిపోతుంది," అన్నది అనిత.

అప్పటికి ఆ విషయం అంతటితో ముగిసిపోయింది. తరవాత అనిత నేను ఒంటరిగా వున్నప్పుడు, "అంత తెలివి తక్కువగా మాట్లాడతావేం, జయంత్! ఆ భారమంతా మోసే దాన్ని నేనున్నాగా," అంటూ నన్ను గట్టిగా కోప్పడింది.

"రేపు సిమ్లా పోతున్నాను. సంగతి సందర్భా లేమిటో తెలుసుకు రావాలి," అన్నాను, నేను.

"అలాగే పో. నీ యిష్టం వచ్చిన చోటుకు వెళ్ళి, చావు," అన్నదామె.

"ఆ చావటం నా కిష్టమే. ఎక్కడికెళ్ళి చావమంటావో నువే చెప్పు. నాకు మాత్రం దానికి యుద్ధభూమే తగిన చోటుగా అనిపిస్తున్నది."

అనిత ముఖం చూస్తూంటే బావురుమని ఏడవబోతున్న దానిలా కనిపించింది. "అలా అనే నిర్ణయించుకున్నావా?" అని అడిగింది.

"నేను దేన్ని అంత గట్టిగా నిర్ణయించుకోలేను. అందుకే యుద్ధరంగానికి పోదలిచాను. అక్కడైతే తాడో పేడో త్వరగా తేలిపోతుంది," అన్నాను.

అనిత ఏమీ మాట్లాడకుండా స్థాణువులా కూర్చున్నది. నేను కొంచెం సేపు వూరుకుని, "అనితా, మాట్లాడవేం?.... అన్నీ! ఇటు నాకేసిచూడు," అన్నాను.

ఆమె నా వైపు చూడకుండా, మరి కొంతసేపు కదలా మెదలక వూరుకుని, తరవాత తనలో తాను గొణుక్కుంటున్నట్టుగా, "పెళ్ళయి రెండేళ్ళు కూడా కాలేదు. ఇప్పటినుంచే...." అంటూ ఆగిపోయింది.

నాకేదో భయం వేసింది. "అన్నీ—అందుకనే నేను తప్పని సరిగా యిక్కణ్ణుంచి వెళ్ళిపోవాలి," అన్నాను.

"ఉహుఁ, వెళ్ళటానికి వీల్లేదు. నువ్వు వివాహం చేసుకుంటే తప్ప నా మనస్సుకు శాంతి వుండదు," అన్నది, అనిత.

"నువ్వు బలవంతం చేస్తున్నావు గనక, సరే అంటున్నాను. కాని మరో వ్యక్తి జీవితాన్ని అనవసరంగా నాశనం చెయ్యటం మంచి పని కాదు," అన్నాను.

"నువ్వటువంటి వాడివి కాదు, నాకు తెలుసు. నీ ధర్మాన్ని నువ్వు సక్రమంగా నిర్వహించగలవు."

"ఔను, ధర్మంవరకు మాత్రం నిర్వహించవచ్చు....ఒకసారి సిమ్లా వెళ్ళివస్తాను. అన్ని వ్యవహారాలూ ఒకదారికి వస్తాయి," అన్నాను.

"నువు ఇల్లూ సంసారం ఏర్పరుచుకుని హాయిగా వుండిపోతావా సరే; అప్పుడు నేనూ, నా సంసారం సుఖంగా వుంటుంది. అలాకాక పోతే, జయంత్, నేను అగ్నిజ్వాలలమీద కూర్చున్నానే అనుకో. ఏ క్షణంలో అంతా కాలి బూడిదై పోతుందో నేను చెప్పలేను," అన్నది అనిత.

నేను భయకంపితుణ్ణయిపోయి, "అనితా!...." అని గట్టిగా పిలిచాను.

అనిత కుర్చీలోంచి లేచి, "నీకు తెలియందేమీలేదు. ఏ పని చేసినా బాగా ఆలోచించుకు మరీ చెయ్యి. నా సంసారం చక్కదిద్దినా, సర్వ నాశనం చేసినా, నువ్వే. ఆలోచించు," అంటూ వెళ్ళిపోయింది.

ఆమె మాటలు నాకు ఏదో నిగూఢ సమస్యలా తోచాయి. చాలా సేపు ఆలోచిస్తూ కూర్చున్నాను. తరవాత ఓ నిశ్చయానికి వచ్చి, ఆ మరసటి రోజునే సిమ్లాకు వెళ్ళిపోయాను.

అక్కడ అన్ని పరిస్థితులూ అనుకూలంగానే వున్నాయి. సైనికో ద్యోగం బాగా గట్టుబాటయేలా కనిపించింది, పైగా చేతినిండుగా పని వుంటుంది. ఊరికే తీరి కూర్చుని, ఏదో మథనపడుతూ వుండే అవ సరం తప్పుతుంది. ఈ జన్మ దుర్భరం; అన్నిబాధలకూ మూలం. ఈ జీవితంనుంచి ముక్తి లభ్యమయితేనే నిర్వృతి....నిర్వాణం! బౌద్ధ, జైనులనే ఆ పదంలో ఎంతో సత్యం వుంది.

సిమ్లానుంచి యిక బయల్దేరి వెళదామనుకున్న రోజునే కుమార్ కని పించాడు. అతడు తటస్థపడటం మంచిదే అయింది. నాకు నిజంగా అక్కణ్ణించి వెళ్ళిపోవాలని లేదు. కుమార్ మూలాన ఒక వారం రోజులు అక్కడే వుండిపోయాను. ఆ వారం దినాల్లో, ఒక విచిత్రమైన పరిణామం జరిగింది.

కుమార్ యూరప్‌వెళ్ళే ప్రయత్నంలో భార్యనుకూడా వెంటతీసుకు వచ్చాడు. వాళ్ళిద్దరితోపాటు మరో అమ్మాయికూడా వున్నది. ఆ అమ్మాయి తన కజిన్ అని కుమార్ చెప్పాడు. ఆ అమ్మాయి పొడ



కార్టన్ ప్రింటింగ్
కార్టన్ పంచింగ్
వార్నిషింగ్

మా ప్రత్యేకత

# వెంకటేశ్ ప్రెస్

**గౌలిగూడ, హైదరాబాద్-12**

ఫోన్ : 44104




వుగా, బక్కపల్చగా వుంటుంది. మంచి స్ఫూర్తిగల రూపం ఆమెది. మొదటి రోజున చాలా ఉల్లాసంగా కనబడింది. రెండోనాడు ఆ ఉల్లాసం కాస్త తగ్గింది, మూడోనాడు మనిషి పూర్తిగా మందకొడిగా కనిపించింది.

"నేనో పెద్ద చిక్కులోపడ్డాను, నువ్వు కాస్త సహాయం చేయాలి, జయంత్," అన్నాడు కుమార్.

"ఏమిటా సహాయం?" అని అడిగాను.

"అది నువ్వు చెయ్యగల సహాయమే. నాకు గట్టినమ్మకం వుంది. నాకేంతో ఉపకారం చేసిన వాడివవుతావు."

కుమార్ ధోరణి నాకేం అర్థం కాలేదు. అతనంతగా నన్ను బతిమాలవలసిన అవసరంగాని, వినయంగా మాట్లాడవలసిన అవసరంగాని ఏమీలేదు. పైగా మనిషి తత్వం అదికాదు కూడా. జంకుకొంకులు అతడిలో లేవు. తలుచుకున్న పని తక్షణం విజయవంతంగా అయిపోయే అదృష్టవంతుల లెక్కలోకి వస్తాడతను. కష్టాలుగానీ, ఏ సమస్యను గురించీ తికమకపడటం గాని అతడెరుగడు.

కాసేపు మౌనంగా వూరుకుని కుమార్, పిడుగుపాటులా, "చంద్రిని గురించి నీ అభిప్రాయం ఏమిటి, జయంత్?" అని అడిగాడు.

"ఎవర్ని గురించీ నాకెలాంటి అభిప్రాయాలూ లేవు. సంగతేమిటో సూటిగా చెప్పు," అన్నాను.

కుమార్ నవ్వాడు. "ఏం చెప్పేది, జయంత్! రెండు రోజుల్నించి ఆలోచిస్తున్నాను....నీవల్ల తప్పక అవుతుంది—చంద్రి కూడా సంతోషిస్తుంది. ఆమెను నా దగ్గిర్నుంచి తీసుకుపో!"

అతడి స్వార్థం, కటువైనమాటలూ నాకు చాలా కష్టం కలిగించాయి. "నేనిస్తున్నాను, నువు పట్టుకుపో" అనేందుకు స్త్రీ యేమైనా ప్రాణంలేని వస్తువా? అలా తక్కువచేసి మాట్లాడటం పెద్దమనిషి తరహా అవుతుందా?

"అసలు విషయం ఏమిటి? వివరంగా చెప్పు," అని అడిగాను.

కుమార్ ఎంతో ఉత్సాహంగా, "నేను నిజం చెప్తున్నాను, జయంత్! చంద్రి తాను కూడా యూరప్ వస్తాననీ తన ఖర్చులు తానే పెట్టుకుంటాననీ—అంటున్నది. కాని మరి....నా వెంట ఊటీ (భార్య ముద్దుపేరు) వున్నది కదా? చంద్రి మా వెంట రావటం ఆవిడకేమాత్రం యిష్టం లేదు. పైకి నవ్వుతూ మాట్లాడుకున్నా, మనసుల్లో వాళ్ళిద్దరికీ ఒకరంటే మరొకరికి ఎక్కడలేని అసహ్యం. 'దాన్ని వెనక్కి పంపేసెయ్యి, లేకపోతే....' అంటుంది ఉదిత. నాకు భయంగా వుంది, ఏ అఘాయిత్యం చేస్తుందో అని! చంద్రిని బతిమాలి నచ్చ చెప్పాలని చూశాను. ఈ అవకాశాన్ని జారవిడవకుండా మాతోపాటు యూరపు చూసి రావచ్చని తప్ప, ఆవిడ అసలు విషయం అర్థంచేసుకోలేకపోతున్నది. పొరపాటు నాదే! నే నామెలో కోరికల్ని రెచ్చకొట్టకుండా ఉన్నట్టయితే....పోనీ, ఆ సంగతులన్నీ యిప్పుడెందుకులే! నిన్ను చూసినప్పటినుంచీ ఆమెలో చాలా మార్పు వచ్చింది. నీ ఆకర్షణలో బాగా పడిపోయింది. నువ్వు కావాలనుకుంటే ఆమెను యిక్కడే వుంచెయ్యగలవు జయంత్! నేను బతికిపోతాను. నీకు ఆజన్మ కృతజ్ఞుడుగా వుంటాను," అన్నాడు.

నాకు చాలా కోపం వచ్చింది. "నువ్వనేదేమిటి? చంద్రిని పెళ్ళి చేసుకోమంటావా? నీ కేమన్నా పిచ్చెత్తిందా?" అన్నాను.

"ఆ అమ్మాయిలో వున్న లోటేమిటో చెప్పు? ఊటీ వుండిపోయింది గాని లేకపోతే నేనే....నువు నా ఆప్తమిత్రుడివి....కాదంటావా?"

ఈ మాటల్తో నాకు నవ్వొచ్చింది. "కూటికూడా లేనివాణ్ణి, కుమార్!" అన్నాను.

కుమార్ చిటికెవేసినవ్వి, "ఇంకా అయిదు జన్మల వరకూ సరిపోయే ఆస్తిపాస్తులు ఆమె దగ్గిరున్నాయి. నువ్వు, ఊఁ అను, చాలు. నిన్ను చూస్తున్నప్పుడు ఆమె కళ్లు ఎలా మెరుస్తున్నవో గమనించావు కదూ? ఏం మంత్రతంత్రాలు వుపయోగించావో కాని...." అన్నాడు.

"నేను చాలా విచారిస్తున్నాను, కుమార్. నేను...."

మాట మధ్యలోనే అతడు అందుకుని, "పోనీ పెళ్ళి చేసుకోకపోతే పోయె, ఏదో విధంగా మా వెంట రాకుండా ఆపు, చాలు. అయిదారు రోజులు కాస్త ఆవిడతో కాస్త రోమాన్స్ నడుపు. స్టీమర్ ఎక్కేస్తాం. ఆ తరవాత నువు...."

అంతలో కుమార్ భార్య ఉదిత అక్కడికొచ్చింది. కాలేజీలో చదువుకునే రోజుల్లోని ఊటీలా లేదు. వస్తూనే నా ముందు ఏడుపు ప్రారంభించింది. భర్తలాగే మాట్లాడటం మొదలు పెట్టింది: "జయంత్, నువు రావటం నిజంగా మా అదృష్టం. నువు మాట మాత్రం అంటే చంద్రి ఆగిపోతుంది. దానికి కుమార్ మీద మోజు పడినట్టుంది. దానికి నా సంసారం నాశనం చేస్తున్నాననే బుద్ధే వున్నట్టు లేదు. ఈ గొడవల్లో నేను ఏ అఘాయిత్యం చేస్తానో నాకే తెలీదు....లేకపోతే, వాళ్ళిద్దర్నే

యూరపు బొమ్మను, నేనే యిక్కడ దిగబడిపోతాను. కాని, ఆ తరవాత మళ్ళీ....'' అంటూ చేతుల్ని కళ్ళకు అడ్డం పెట్టుకుని ఏడ్వ సాగింది.

కటిక దరిద్రుణ్ణి; నాకు పట్టిన అదృష్టం సంగతి ఏం చెప్పేది! నా కిప్పుడు అర్థమైంది, పాపం, కుమార్ ఎలాంటి చిక్కుల్లో తగుల్కొన్నాడో. ఉదిత దుఃఖానికి కారణం కూడా నే నర్థం చేసుకోగలిగాను. ఆవిడకు కుమార్‌తో పెళ్ళయి మూడేళ్ళయింది. ఒక కొడుకు పుట్టాడు. వాణ్ణి నాయనమ్మ దగ్గిర వదిలి దంపతులిద్దరూ ఉత్సాహంగా యూరప్‌కు బయలుదేరారు. కాని, చంద్రి పానకంలో పుడకలాగా తయారైంది. ఆమె తనకు తానై రాలేదు. కుమార్ వత్తిడిచేసి పిలిస్తేనే వచ్చింది. పాపం, ఉదిత వల్ల తన ప్రయాణానికి విఘ్నం వాటిల్లుతుందని ఆవిడ అనుకుని వుండదు....

నేను ఉదితతో, "చంద్రిని కూడా మీ వెంట తీసుకుపోతే ఏం? ఆమె ఖర్చు లామెవే గదా? అక్కడి కెళ్లిం తర్వాత, వేరే మరెక్కడన్నా వుండేట్టు మీరే ఒప్పించవచ్చు. ఈ మాట చెప్పేందుకు మీకు మొహమాటం అయితే—నేనే ఆవిడకు చెపుతాను," అన్నాను.

"అంతా ఎరిగే యిలా మాట్లాడుతున్నావా? అక్కడి కెళ్ళాక ఉరి పోసుకు చచ్చేకంటే, యిక్కడే ఆ పనిచేస్తాను," అన్నది ఉదిత బొంగురుపోయిన కంఠంతో.

సమస్య బాగా జటిలమైందిగా కనిపించింది. "కుమార్‌ను వివాహం ఆడావ్, ఒక పిల్లవాణ్ణి కూడా కన్నావ్. అతణ్ణి గురించి నీ కెందుకీ కుశ్శంకలు? ఫర్వాలేదు, చంద్రిని వెంట తీసుకుపొండి," అన్నాను.

ఉదిత నాకేసి చూసిన చూపులోని భావం వర్ణించటం సాధ్యం కాదు. "నువ్వు పెళ్ళి చేసుకోకుండా యిలాగే వుండిపోతావా, జయంత్?" అన్నదామె.

"అలాంటి శపథం ఏమీ చెయ్యలేదు. ప్రస్తుతానికి సైన్యంలో చేర బోతున్నాను," అన్నాను.

"మిలటరీవాళ్ళు పెళ్ళి చేసుకోకూడదనా నీ ఉద్దేశం?" అనడిగింది ఉదిత.

"అదేం కాదు. నా పెళ్ళికేం తొందర! చంద్రిని చూసి యింత బెదిరిపోతావేం? నువ్వింత దుర్బలవని నే నెప్పుడూ అనుకోలేదు సుమీ," అన్నాను.

"సహాయం చేయగలిగితే చెయ్యి. ఈ అనవసరమైన మాటలన్నీ ఎందుకు!" అన్నది ఉదిత.

ఇప్పుడు నా మనసులో మాట చెపుతాను. కవినే అయినా—మామూలు మనిషినే కదా, నేను! భావ వీధుల్లో తేలిపోతూ, జీవిత సమస్యలనుంచి విముఖుణ్ణి కావటం ఎల్లకాలం ఎలా సాధ్యమవుతుంది? చంద్రకళను చూస్తూంటే నిత్యం నిద్రావస్థలో వుండే నా హృదయం కూడా చటుక్కున మేల్కొంటున్నది....

—ఆ రోజున అందరం దేవాలయంకేసి బయలుదేరాం. మామూలు


Phone : 74386
Resi : 74383

Grams : 'FANCYPAPER'

*With best compliments from*

**GOLI ESWARAIAH**

GENERAL BAZAR, SECUNDERABAD - A. P.

***Distributors & Stockists :***

The Titagarh Paper Mills. Co. Ltd.
Straw Products Ltd., Bhopal.

Ballarpur Paper & Straw Board Mills Ltd.
Seshasayee Paper & Straw Board Ltd.
Hoogly Ink Co. Ltd.




పద్ధతిప్రకారం అయితే ఉదిత నా పక్కన వుండాలి, చంద్రకళ కుమార్ పక్కన వుంటుంది. కాని యివ్వాళ ఉదిత చిన్న మార్పు చేసింది. ఆ కారణంవల్ల, నేనూ, చంద్రీ ముందుపోతున్నాం. మేం దేవాలయాన్ని సమీపించేసరికి, ఒక కోతుల గుంపు మా మీదికి వచ్చింది. చంద్రి నా భుజం గట్టిగా పట్టుకున్నది, భయంవల్ల వణికిపోతూ. నేను ఎడమచేత్తో చంద్రిని పొదివి పట్టుకుని, కుడిచేతులో వున్న శనగల్ని కోతులముందు వెదజల్లాను. కోతులు మమ్మల్ని వదిలి వాటిని ఏరుకు తినసాగాయి. అదే సమయమని మేం యిద్దరం ముందుకు సాగి, దేవాలయం ఆవరణలో ప్రవేశించాం.

"చంద్రీ, నువు నన్ను బాగా ఎరగవు. అయినా ఒకమాట చెప్ప దలిచాను, వింటావా?" అన్నాను.

"ఏమిఁటది?" అన్నది చంద్రి.

"నువు యూరప్ వెళ్ళటానికి అంతగా మోజెందుకు పడుతు న్నావ్?"

"నేను యూరప్ ఎందుకని వెళ్ళకూడదో మీరే చెప్పండి!" అన్నది చంద్రి.

"నా అభిప్రాయం—వాళ్ళిద్దర్నీ స్వేచ్ఛగా వెళ్ళనీయటం బావుంటుం దని," అన్నాను.

"మీరీ ఉచిత సలహా లెందుకిస్తున్నారు. మీ రెవరు నన్ను పోవద్దని చెప్పటానికి?" అన్నది చంద్రి కోపంగా.

"నే నెవర్నీ కాదు—సరే, మీరు పదండి!" అంటూ నేను వెను దిరిగాను.

"ఇదుగో....ఆగండి....ఒక మాట!" అంటూ పిలిచింది చంద్రకళ.

కాని, నేనా పిలుపు వినిపించుకోకుండా వెళ్ళిపోయాను. కుమార్, ఉదితా నా కెదురయారు. వాళ్ల నన్ను చంద్రిని గురించి అడిగారు.

"ఆలయంలో ఎక్కడో వున్నది,నిదానంగా వస్తుందిలే," అన్నాను.

"అలా కాదు. మేం యిక్కడ కూర్చుంటాం. నువ్వెళ్ళి ఆవిణ్ణి పిలుచుకురా. ఆకలిగా వుంది, ఫలహారాలు వెంటతెచ్చాం గదా," అన్నాడు కుమార్.

చంద్రి, నన్ను అంత దూరాన చూస్తూనే, "ఏం? మళ్ళీ వచ్చారేం?" అని ప్రశ్నించింది. ఆ కంఠస్వరం చాలా తీక్షణంగా వుంది.

"ఇక లే, వెళదాం రా!" అన్నాను.

"మీ రెళ్ళండి. మిమ్మల్నెవరు పిల్చారు?" అన్నది చంద్రి వున్న చోటునుంచి కదలకుండా.

నే నామె రెక్క పుచ్చుకుని, "ఊఁ, నడు!" అన్నాను.

"నన్ను విడిచిపెట్టు!" అంటూ చంద్రి పెనుగులాడింది.

నేను మరింత గట్టిగా రెక్క పట్టుకుని లాగుతూ, "పద!" అన్నాను. ఇక ఎలాంటి మొండితనం చూపించకుండా బయలుదేరింది. కుమార్, ఉదితలున్న చోటుకు చేరాం. అక్కడ వాళ్ళతో కూర్చుని ఫలహారాలు చేస్తూ, నవ్వుతూ, కుమార్‌తో హాస్యాలాడ సాగింది చంద్రి.

ఉదిత నా చెవిలో మెల్లిగా, "ఇదీ వరస! దానికేమన్నా సిగ్గూ బిడియం అంటూ వుందా?" అన్నది.

నేను చిన్నగా నవ్వి, "వాళ్ళిద్దర్నీ పోతేపోనిద్దూ. నేనున్నాగా నీ పక్కన," అన్నాను.

"ఛూత్!" అన్నది ఉదిత కాస్త కోపంగా.

ఫలహారం కాగానే నేను లేచి, ముందుగా బయలుదేరాను. చంద్రి నా వెనకాలే వచ్చి, గుడిమెట్ల దగ్గిర నా చేయి పుచ్చుకుని, "అయితే నన్ను వాళ్ళవెంట యూరప్ వెళ్ళవద్దంటావా?" అని అడిగింది.

నేను చేతిని లాగేసుకుంటూ, "నన్నడుగుతా వెందుకు? నాకేం సంబంధం," అన్నాను.

ఆ తరవాత వాళ్ళందరికన్న కాస్త ముందుగా, నా గదికి వచ్చేశాను. రాత్రిళ్ళు సిమ్లాలో చాలా చలిగా వుంటుంది. అప్పటికి తొమ్మిది గంట లయింది. ఆ సమయంలో చంద్రి నా గదిలోకి వచ్చి, "ఏం, కోపం వచ్చిందా?" అని అడిగింది.

"నాతో నీ కేం పని?" అనేశాను.

"నిజం చెప్పు, వెళ్ళవద్దంటావా? వెళ్ళటం బావుండదనే నాకూ తోస్తున్నది," అన్నది చంద్రి.

"అదేం నాకు తెలీదు," అన్నాను.

"నువ్వు వెళ్ళవద్దని గట్టిగా చెప్పావంటే వెళ్ళను. నాకు సలహా లిచ్చేవాళ్ళెవరూ లేరు మరి."

"వెళ్ళటోకు." అన్నాను.

"వెళ్ళవద్దంటావా? నిజంగానా?"

"ఔను."

"సరే, వెళ్ళను. బాగా జ్ఞాపకంపెట్టుకో. నీ కారణంగానే వెళ్ళ కుండా వూరుకుంటున్నాను," అన్నది చంద్రి.

ఆ మాటకు ఏదో జవాబు చెప్పాలనుకున్నాను. కాని, చంద్రి ఆ మాట అని తుర్రున వెళ్ళిపోయింది.

## 4

చంద్రి అన్నమాట తలపుకువస్తే, నాకు చాలా ఆశ్చర్యం కలుగుతుంది. స్త్రీ హృదయ సూత్రం సాఫీగానే వుంటుంది. దానికి ఎన్ని మెలికలూ, ముళ్ళూవున్నా—జటిలత్వం మాత్రం తక్కువ. కాని ఆ సూత్రం చేతికి దొరికే దెప్పుడు?

"జయంత్! నీకు నేనెంతగానో కృతజ్ఞుణి. మాతోపాటు నువు బొంబాయి రావాలి, తప్పదు!" అన్నాడు కుమార్.

"ఎందుకు?" అని అడిగాను.

"ప్రతి విషయాన్ని తర్కిస్తున్నట్టు అడగకు, జయంత్! చంద్రి ఏమంటున్నదో తెలుసా? 'నేను యూరప్‌కు రానని ఉదితతో అనకు. కాని బొంబాయి దాకావచ్చి వెనక్కు తిరిగి పోతాను' అంటున్నది. ఆ మాటలు నమ్మటం ఎట్లా? కనక నువుకూడా బొంబాయి దాకా రావలిసిందే!" అన్నాడు కుమార్.

చుట్టూ ఏదో ఉచ్చు అల్లుకుంటున్నట్టు తోచింది, నాకు. 'వెళ్ళబోకు. అక్కడ నువ్వు ప్రమాదాల్లో చిక్కుకుపోవచ్చు' అని ఎవరో లోపలి నుంచి చెపుతున్నట్టు విన్పించింది. "నేను బొంబాయి రావటం కుదరదు. క్షమించు," అని కుమార్‌తో స్పష్టంగా చెప్పేశాను.

సిమ్లానుంచి తిరుగు ప్రయాణం పెట్టుకున్నాను. ఇంకా సామాను సర్దుకోవలసివుంది. మెట్లు దిగి వరండాలోకి వస్తూ, పైకి చూశాను. చంద్రి కనిపించింది. ఆవిడ కిందికి ఒక్క దూకుదూకేయాలన్నంత ఆవేశంలో వున్నట్టు కనిపించింది.

"వెళ్ళిపోతున్నారా?" అనడిగింది చంద్రి.

"ఔను. వెళ్తున్నాను."

"బొంబాయి రారా?"

"రాను."

"నేను మాత్రం వెళ్ళవలసిందే!" అన్నది చంద్రి కంఠంలో ఎంతో పట్టుదల ధ్వనింపచేస్తూ.

"వెళ్లండి," అన్నాను.

అటునుంచీ, యిటునుంచీ తుపాకి గుళ్ళు పేల్తున్న ధోరణిలో సాగిపోయింది, మా సంభాషణ. నేను గదికివచ్చి, తలుపులు తెరిచి లోపల ప్రవేశించాను.

"ఇదుగో ఒకమాట!" తుపాకీ పేల్చినట్టన్నది, చంద్రి.

వెనక్కు తిరిగి చూశాను. నా వెనక బాణం ఎక్కుపెట్టిన విల్లులా నిలబడివుంది, చంద్రి. "ఏమిటి నీ ఉద్దేశం?" అన్నది తీవ్రమైన కంఠస్వరంతో.

"ముందు కూర్చోండి!" అంటూ ఓ కుర్చీ చూపించాను. కాని, చంద్రి ఆ కుర్చీని అవతలకు నెట్టేసి, తలుపుల్ని మూసి గడియపెట్టింది. నా కెందుకనో భయం వేసింది.


"ఇదివరకు యూరప్ వెళ్ళనని అన్నాను. ఇప్పుడంటున్నాను. విను.


దీపావళి శుభాకాంక్షలు

పొలికేక సచిత్ర వారపత్రిక

ప్రముఖ రచయితలు, రచయిత్రుల కథలు, సీరియల్ నవల, సినిమా, వ్యవసాయవిజ్ఞానం,
మహిళాలోకం, బాలానందం శీర్షికలతో, త్రివర్ణ ముఖచిత్రంతో
సర్వాంగసుందరంగా వెలువడుతున్నది. ఊరూరా, ఏజంట్లు కావలెను.

పొలికేక
కొండవీడు ప్రెస్, సోమాజిగూడ,
హైదరాబాద్-4.
ఫోను: 36383




వెళతాను! వెళతాను! చాతైతే యిప్పుడు ఆపు, చూస్తాను!" అన్నది చంద్రి ఆవేశంగా.

నాకూ ఆవేశం కలిగింది. "వెళితే వెళ్లండి. కాని, ముందు బయటికి పొండి," అన్నాను.

"వెళ్ళమంటావా? లోగడ వెళ్ళొద్దని ఎందుకు చెప్పావ్?"

"పొరపాటు. బావిలోకి దూకే స్వతంత్ర అందరికీ వుంటుంది. వద్దని చెప్పేందుకు నేనెవణ్ణి!" అన్నాను.

"నన్ను బావిలోకి తోస్తున్నది, నువు! బొంబాయికి రానని కుమార్‌తో అన్నావటగా? నేను యూరప్‌కు పోవటం మానుకున్నట్టయితే, బొంబాయినుంచి ఒంటరిగా తిరిగి వచ్చేదా? ఆ మాత్రం ఆలోచన నీ కెందుక్కలగలేదు?" అన్నది చంద్రి.

"అసలు బొంబాయికే వెళ్ళకు," అన్నాను.

చంద్రి కుర్చీని ముందుకు లాక్కుని కూర్చున్నది. ఏదో ఆలోచిస్తూ తనలో తాను అనుకుంటున్నట్టుగా, "వెళ్ళటం మానేయనా?.... కాని బొంబాయికి మాత్రం వెళ్ళి తీరవలసిందే. కుమార్‌ను పంపించి రాక తప్పదు," అన్నది.

నేను గడియారం కేసి చూస్తూ, "ఇక నేను బయల్దేరాలి, టైం అయిపోతున్నది." అన్నాను.

"డబ్బు—నా ఖర్చులకు మించే వున్నది నా దగ్గిర. బొంబాయికి వస్తావా?" అని అడిగింది.

"థాంక్స్, రాను." అంటూ నా లెదర్ సూట్‌కేస్ తీసుకోబోయాను. ఆమెకూడా అదే సమయంలో దాని హేండిల్ పట్టుకున్నది. నేను పెట్టె వదిలి తలెత్తి చూశాను. మా ఇద్దరి మధ్యా మూరెడు దూరం కూడా లేదు. ఆమె రొప్పుతున్నది. వక్షో భాగం ఎగిరెగిరి పడుతున్నది. నాకు కోపం ముంచు కొస్తున్నది.

"జయంత్!" అంటూ చంద్రి వెక్కి వెక్కి ఏడ్వసాగింది.

"జయంత్!" ఈసారి ఆమె కంఠస్వరం బాగా కంపించింది. లోహం బాగా వేడెక్కి ద్రవిస్తున్నట్టున్నది. కాని, నా కోపం మాత్రం నాలోనే గడ్డకట్టుకుపోయి వున్నది. నేను చప్పున వంగి సూట్‌కేసును చేతికి తీసుకున్నాను.

"జయంత్!" అంటూ చంద్రి తూలి నా మీద పడిపోయింది. ఇలా జరుగుతుందని నేననుకోలేదు. ఆమె నా వక్షం మీద వాలిపోయింది. రెండు చేతుల్తో నా కంఠాన్ని పెనవేసి, ఎక్కి! ఎక్కి ఏడ్వసాగింది. ఆమె ఏడ్పుకు నేనేమీ చలించలేదు.

కాసేపాగి, "వెళ్ళి ఆ కుర్చీలో కూర్చో!" అన్నాను. ఆ మాట వింటూనే ఆమె నన్ను మరింత గట్టిగా కావిలించుకున్నది. నే నామెను తీసుకుపోయి మంచం మీద కూర్చోబెట్టాను.

"నువు ఏం చేయమంటే అదిచేస్తాను, జయంత్! నాకేమీ తోచడం లేదు," అన్నది చంద్రి.

"నీ మనస్సుకు ఎలా తోస్తే అలా చెయ్యి. ఉదిత జీవితాన్ని మాత్రం పాడు చెయ్యకు," అన్నాను.

"ఊటీ క్షేమంతో పాటు నా సంగతీ కాస్త ఆలోచించు మరి. మన పట్ల మనకూ కర్తవ్యం అంటూ వుంటుంది గదా? నువు తొందరగా వెళ్ళవలసి వుందా? సరే.... నీ అడ్రసు యిచ్చిపో," అన్నది చంద్రి.

"నా అడ్రసు ఏం చేసుకుంటావు? యుద్ధంలోకిపోతున్నాను. అక్కడ మాకు పేర్లంటూ వుండవు. అన్నీ నంబర్లే!" అని, అనిత చిరునామా మాత్రం యిచ్చాను.

"జయంత్! మరోసారి అడుగుతున్నాను, బొంబాయి రాలేవా?"

"ఊహుఁ పద!"

చంద్రి మారుమాటాడకుండా, తన్ను తాను సంబాళించుకుని, చిన్న సామానులు కొన్ని తాను కూడా పట్టుకుని, నా వెంట స్టేషను దాకా వచ్చింది. ఒకటి తరవాత ఒకటిగా ఎన్నో అవమానాలను సహిస్తూ కూడా, ఆమె ఎంతో సంయమనంతో నన్ననుసరించి, నాకు రైలు తప్పిపోకుండా చేసింది. నేను అనిత దగ్గిరకు తిరిగి వచ్చేశాను.

చంద్రిని గురించి ఏం చెప్పేది? బండి కదలగానే, ఆమె చేతులు జోడించి నమస్కారం చేస్తూ వీడ్కోలిచ్చిన సమయంలో, ఆమె ముఖంలో ప్రస్ఫుటమైన భావాలు....నా హృదయంలో నుంచి త్వరగా తొలిగిపోలేదు....

వచ్చిం తరవాత అనితతో చెప్పాను: సైన్యంలో చేరటానికి అవసరం అయిన ఏర్పాటంతా జరిగిపోయిందనీ, వెళ్లేందు కింకో నెల గడువుందనీ.

"అనితా! బాగా విను. ఇప్పుడీ యుద్ధం జరుగుతున్నదంటే ఎందుకు జరుగుతున్నదని నీ అభిప్రాయం? ఇది మరణించవలసిన అవసరాన్ని పూర్తిచేయటానికే జరుగుతున్నది. ఆ సత్యాన్ని మనం మర్చిపోతూ వుంటాం; బతుకు మీది మమకారాన్ని వదులుకోలేక దాన్ని అంటిపెట్టుకుని వుంటాం; కాని ప్రకృతి మాత్రం మర్చిపోదు. అందుచేత

యుద్ధాలు జరుగుతూ వుండవలసిందే. దానికి ఏవేవో కారణాలు చెపుతారు—కాని వాటన్నిటినీ మించిన ముఖ్యమైన కారణం వేరే వుంది. ప్రజలంతా యుద్ధదేవుని ఆరాధన అహరహం సాగిస్తున్నారు. ఈ ఆరాధనకు గుడిగోపురాలు అవసరంలేదు. ఇల్లిల్లా ఒక గుడే! పచ్చని పొలాలు, మైదానాలు, దుకాణాలు, కార్ఖానాలు—అన్ని చోట్లా, యీ అఖండ యుద్ధదేవోపాసన సాగుతూనే వుంది. యుద్ధం వచ్చి పడిందంటే, ఉద్యోగాలు కొల్లలుగా దొరుకుతాయి. డబ్బు వర్షాపాతంలా దిగుతుంది. బతుక్కి సార్థక్యం కలిగినట్టే తోస్తుంది. నువు, 'శాంతి.... శాంతి' అంటూంటావు కదూ, అనితా! పైగా ఎప్పుడూ నా పెళ్ళిమాటే గుర్తు చేస్తూంటావు. శాంతి ఎవర్ని పెళ్లాడుతుందో నీకు తెలుసా? యుద్ధదేవుణ్ణే పెళ్ళాడుతుంది. చూశావా, పాపం, శాంతి యుద్ధదేవుడి అర్ధాంగి! మామూలు పత్ని అనుకునేవు; కాదు, ధర్మపత్ని! ఆ పత్నీత్వం పాతగిలితే మళ్ళీ పచ్చపచ్చగా, కనులకింపుగా స్వయంవరపు ఏర్పాట్లు సాగుతాయి. 'స్వయంవరం' అన్నాను కదూ! ఔను, మరింకేం అనేది? నీతిపరులు, ధర్మవేత్తలు కూడా శాంతిని వరించాలని కోరుతారు. కాని....విజేత—యుద్ధదేవుడు, తన ఆసనం మీంచి లేచి, 'శాంతి నాక్కావాలి!' అనేసరికి, వరించ వచ్చిన వాళ్ళంతా ఎక్కడివాళ్ళక్కడ పలాయనమవుతారు. శాంతి చేతిలోని వరమాలను తనమెడలో వేయించుకునేందుకు, ఒక్క యుద్ధదేవుడు మాత్రమే ఆమెకు ఎదురుగా నిల్చుని వుంటాడు. ఆ వరమాల అతడి మెడలో పడిపోతుంది. 'అరె, అతని కంఠం నుంచి, నెత్తురోడుతున్న మానవ కళేబరాలు గుత్తులు గుత్తులుగా వేలాడుతున్నాయే!' అంటావు, నువ్వు! అయినా, అనితా, శాంతి హస్తాల్లోని వరమాలకు మరో స్థానం లేనేలేదు. నేను యుద్ధంలోకి పోతున్నానంటే, శాంతికోసమే పోతున్నాను, అనితా!" అని చెప్పాను.

ఈ నామాటల ధోరణి నాకే ఆశ్చర్యం కలిగించింది. అయినా వూరుకోక, "అనితా! శాంతి అంటే మీ లౌకిక శాంతి కాదు. కావలసింది అనశ్వర శాంతి, ఆధ్యాత్మిక శాంతి. అది సిద్ధించేందుకే ఈశ్వరుడు ప్రసాదిస్తున్న మృత్యుదానం, ఈ యుద్ధం! తెలిసిందా, అనితా? ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః!" అన్నాను.

"అంతటితో ఆగావేం? ఇతిస్వాహా! అను," అన్నది అనిత.

"స్వాహా అయిపోతుంది. ఆ తర్వాత శాంతి లభిస్తుంది." అన్నాను.

"స్వాహా అయిపోవడానికి నీ దగ్గిర మిగిలున్నదేమిటి? ఇల్లూవాకిలీ వుందా? అప్పుచేస్తూ పరాయి వాళ్ళ ఇంట్లో వున్నావు. రెండు వేల అయిదు వందల రూపాయిలు మీ అక్కయ్య దగ్గిర వున్నాయి. మీ అన్నయ్యా వాళ్ళంతా సుఖంగా కాలక్షేపం చేస్తున్నారు. నీలో వున్న ప్రతిభ అందరికీ లభ్యమయేది కాదు. ఇంటిపట్టున హాయిగా వుండమంటున్నాను. నీకు నువే నిప్పుబెట్టుకోవాలని ఆలోచిస్తున్నావ్. నేను లోపల ఎంతగా దహించుకుపోతున్నానో....ఆ ఆలోచనే కలగదాయె నీకు!" అన్నది అనిత.

"ఐశ్వర్యం కోసం, కీర్తికోసం పట్టుదలతో పురోగమించే నాబోటి


Grams : **'PAPERHOUSE'**

Phone { Off. 73962
Res. 74193

**For All Varieties of**

**PAPER and BOARDS**


*CONTACT :*

# SIDDAMSETTI ESHWARIAH & SON

**7121, General Bazar, Secunderabad.**

*Distributors and Stockists :*

BALLARPUR PAPER & STRAW BOARD MILLS LTD.,
MEERUT STRAW BOARD MILLS,
SESHASAYEE PAPER & BOARD MILLS LTD.,
THE TRAVANCORE RAYONS LIMITED,
*DEALERS IN INDIAN AND FOREIGN PAPERS & GOVERNMENT SUPPLIERS*




వాడికి....ఈ ఆలోచన లసలు పట్టనే పట్టవు. అనితా, నువ్వెళ్ళి హాయిగా నీ కుటుంబ వ్యవహారాలు చక్కదిద్దుకో. సైనికాధికారి పదవంటే తేలి కనుకున్నావా? నెలకు ఎనిమిది వందలు తెచ్చుకుంటాను. ఆఫీసర్ దుస్తులు వేసుకుని నీకు కనిపిస్తాను; చూద్దువుగాని. మీ బిజినెస్ ఏపాటి; నే నాఫీసర్నయి పోతున్నాను, తెలుసా?" అన్నాను.

"నీకు యుద్ధంలో ఏనాడూ విశ్వాసం లేదు గదా?" అన్నది అనిత.

"నిజమే. కాని నా అభివృద్ధిలో కూడా విశ్వాసం లేదని ఎందు కనుకుంటున్నావ్?" అనడిగాను.

"నీ అభివృద్ధి నువ్వు చూసుకుంటున్నావన్న నమ్మకమే నాక్కలిగించ గలిగితే, నీ నుదుట తిలకందిద్ది నిన్ను సంతోషంగా యుద్ధంలోకి పంపిస్తాను."

"ఆఁ, అలాగే తిలకందిద్దు. మేకపోతుకు....కుంకం అదీ పెట్టి బాగా సింగారించటం....బాగా గుర్తుంది. ఇంకేం నాక్కూడా...."

అనిత నా ముఖంలోకి ఓ క్షణకాలం కన్నార్పకుండా చూసి, "జయంత్!" అంటూ చీత్కారం చేసింది.

అనితలో వున్న దక్షత మెచ్చుకోదగిందే. ఆమె ఎంతో గౌరవ ప్రతిష్టలుగల గొప్ప యింటి కోడలు. నావంటి అడవి జంతువును పెంపుడు జంతువుగా మార్చాలని ప్రయత్నిస్తున్నది. 'యోగః కర్మ సుకౌశలం' అని భగవద్గీతలో వుంది. ఈ కర్మ కౌశల్యాన్ని, పాపం అని పిలవాలనిపిస్తుంది, నాకు....

కుమార్ దగ్గిర్నుంచి టెలిగ్రాం వచ్చింది. నేను వెంటనే బయలు దేరి రాకపోతే తను అరేబియా సముద్రంలో దూకి చస్తాడట. 'భేష్, అలాగే చెయ్యి. నేను రాలేను...రాను' అని జవాబు రాద్దామనిపించింది. కాని అలా రాయడానికి మనస్సు శంకించింది-సంశయాత్మా వినశ్యతి-వినాశం నా తలనెక్కి కూర్చున్నది! వస్తున్నానని, ఉత్తరం రాశాను.

అనిత దగ్గిర చేయి చాచాను; డబ్బు దొరికింది. బొంబాయివెళ్ళి చూద్దును—పరిస్థితులు చాలా విషమించాయి. ఓడ బయల్దేరేందుకు యింకా అయిదు రోజులుంది. చంద్రికూడా టిక్కెట్టు కొన్నది. ఉదిత కుమార్‌కు అల్టిమేటమ్ యిచ్చేసింది. చంద్రి వేరే హోటల్లో వుంటున్నది.

నేను ఉదితను మందలిస్తూ, "ఇదుగో, ఊటీ! నువ్వొక్కే ఓడలో మరెవ్వరూ ఎక్కకుండా, అంతా నువ్వే రిజర్వు చేసుకోక పోయావా? ప్రయాణాలు పెట్టుకున్న ప్రజలు టిక్కెట్టు కొనుక్కుంటారు." అన్నాను.

"అదుగో, ఆయన బలవంతం మీదే యీ ప్రయాణం పెట్టుకున్నాను," అన్నది ఉదిత కోపంగా.

కుమార్ నా ముఖంలోకి పరీక్షగా చూస్తూ, "జయంత్! నువ్వు పూనుకున్నవంటే, మా ఇబ్బందులన్నీ తొలిగిపోతై," అన్నాడు.

అతడు చెప్పిందంతా విన్నాను. ఉదిత సత్యాగ్రహం మొదలు పెట్టింది. పెళ్ళాం కాదు, కుమార్ మెడకు ఉరి అనిపించింది, నాకు. ఆ పరిస్థితుల్లో ఏం చెయ్యను? చంద్రి వుంటున్న హోటలుకు వెళ్ళాను. చంద్రి బాగా సింగారించుకుని వుంది. మనిషి చాలా ఉత్సాహంగా కనిపించింది. నాకు ఆప్యాయంగా స్వాగతం యిచ్చింది. ఏవేవో టిఫిన్లు తెప్పించి, వాటిని బల్లమీద పెట్టించి, నన్ను, "ఊఁ, ఏవిఁటీ విశేషాలు?" అని ప్రశ్నించింది.

"ప్రయాణమై పోతున్నావన్నా మాట?" అన్నాను.

"వెళుతున్నాను!" అంటూ నవ్వి, "ఇందులో పెద్ద విశేషం ఏమీ లేదు," అన్నది.

"ఎందుకు వెళుతున్నావ్?"

"మీరు ఎందుకు బతుకుతున్నారని నేనడగవచ్చా?"

"నువ్వన్నది నిజమే, చంద్రీ! ఇతర్ల వ్యవహారాల్లో వేలు పెట్టటం చాలా పెద్ద పొరపాటు," అన్నాను.

చంద్రి వెంటనే, "అక్కడ లిటరేచర్‌లో ఎం. ఎ. డిగ్రీ తెచ్చుకోవాలని నా ఉద్దేశం," అన్నది.

నేను సంతోషం కనబరుస్తూ, "ఇంకేం, బావుంది. నన్ను క్షమించు," అన్నాను.

"క్షమించటమా? దేనికి?"

"నేను....మరోలా అనుకున్నాను. చాలా విచారిస్తున్నాను," అన్నాను.

"మీ ఉద్దేశం నే వెళ్ళటం మంచిదనేగా?"

"అందులో నష్టం ఏముంది? అక్కడ ఎం. ఏ. పాసయి రావటం చాలా గొప్ప సంగతి!" అన్నాను.

"మరి....మీరు ఇదివరకు...."

"ఔను, వద్దన్నాను. అందుకే గదా యిప్పుడు క్షమాపణ అడుగుతున్నది?" అన్నాను.

"సరే, అదిపోనీండి. వాళ్ళ ఉత్తరం రాస్తేనే గదా మీరు వచ్చింది? రావటంతో అయిపోయిందా....మీ కర్తవ్యం?"

"ఆఁ, అయిపోయింది."

"కాని, నేను వెళుతున్నా గదా."

"అందుకు నాకు చాలా సంతోషంగా వుంది," అన్నాను.

"ఈ సంగతే వాళ్ళతో చెబుతారా? పాపం, వాళ్ళ కోసమైనా మీరు కాస్త దుఃఖపడతారూ?" అన్నది చంద్రి.

"అదేవిఁటి, చంద్రీ! ఊటీతో మాట్లాడి, బాగా నచ్చజెప్పి...."

చంద్రి నా మాటకు అడ్డొచ్చి, "పోనీండి, సాయంత్రం మీ ప్రోగ్రాం ఏవిఁటి?" అని అడిగింది.

"సాయంత్రం నేనిక్కడికే వస్తాననుకో. ముందుగా ఓసారి వెళ్ళి వాళ్ళిద్దరి దగ్గిరా సెలవు తీసుకుని వద్దాం," అన్నాను.

"ఊహుఁ, నేనక్కడికి రాను. ఆవిడకు నేనంటే అసహ్యం, నాకూ ఆవిడంటే అసహ్యం."

"చాల్లే లే, వెళదాం," అంటూ నేను, చంద్రిని భుజం పట్టుకుని కుర్చీలోంచి లేవదీశాను. మరుక్షణంలోనే ఆమె ముఖంమీది నీలి మబ్బు చ్ఛాయలు మటుమాయమయాయి. ఎంతో ఉత్సాహంగా కనిపించింది.

"ఎక్కడికైనా వస్తాగాని, వాళ్ళ దగ్గిరకు మాత్రం రమ్మని బలవంతం చేయక," అంటూ చంద్రి నా వెంట బయలుదేరింది. చంద్రి నిజంగా మంచి పిల్ల!....చాలా కాలంనాటి సంగతి....బహుశా నేను చెడ్డ వాణ్ణని ఆమె భావిస్తూండవచ్చు. లేక నేను తనను చెడ్డదని భావిస్తున్నట్టు ఆమె అనుకుంటున్నదేమో ...సరే, అదంతా వదిలేద్దాం. ఆ సందర్భం వచ్చినప్పుడు చూడవచ్చు—

టాక్సీలో బయలుదేరి చూడవలసిన చోట్లు చాలా చూశాం, ఎక్కడికి వెళ్ళినా మేం యిద్దరమే! ఇక మిగిలిన జనం—స్త్రీలూ, పురుషులూ, వస్తువులూ—అన్నీ మాకు కేవలం దృశ్యాలుగా మాత్రం వుండిపోయాయి. ఆమె చేతివేళ్ళు, నా చేతిలో చక్కగా యిమిడిపోయాయి....సన్నని మృదువైన ఆ వేళ్లు!

"ఇక వెనక్కు తిరిగిపోదామా, చంద్రీ?" అని అడిగాను.

"వెనక్కా? వద్దు, జయంత్! రా, పోదాం. ముందుకే పోదాం. ఇంకా ముందుకే పోదాం!" అన్నది చంద్రి.

ఈ మాట నిజం, ఆ క్షణాన నాలో ఆపాటి కవిత్వం లేదు. "పద, చంద్రీ! పద!" అన్నాను మెల్లగా.

చంద్రి పరవశురాలై పోతూ, "ఊఁ, పద!" అన్నది.

"సరే అలాగే, ఇంతవరకూ నువ్వు రమ్మన్న చోటుకల్లా నేను వచ్చాను. ఇప్పుడు నేను రమ్మన్న చోటుకు నువ్వు కిమ్మనకుండా రావాలి," అన్నాను.

"నువు చాలా చెడ్డవాడివి. సరే పద!" అన్నది చంద్రి.

కుమార్ వుంటున్న చోటుకు వచ్చాం. చంద్రి ముఖంలో ఏదో కొత్త వెలుగు తొణికిసలాడుతున్నది. ఆమె ఉదితను చూస్తూనే పరుగు పరుగునపోయి కావిలించుకున్నది. దంపతులిద్దరూ ఆశ్చర్యచకితులయ్యారు.

"ఊటీ! చంద్రి కేంబ్రిడ్జి యూనివెర్సిటీలో జాయిన్ అవుతుంది," అన్నాను.


*With Best Compliments*


*from*

# COATES OF INDIA LIMITED

**Printing Inks Manufacturers**

**MADRAS.**

★




"అక్కడ వుండేందుకు వసతీ అదీ ఏర్పాటైందా?" అని అడిగింది ఉదిత.

"ఏర్పాటు కాలేదు. కాని...." అంటూ చంద్రి ఏమో చెప్ప బోయింది. మాట మధ్యలో నేనందుకుని, "వసతి అక్కడే ఏర్పాటవు తుందిలే. అయినా, ఊటీ! మీరు మాత్రం చంద్రిని మీ దగ్గిర కాక వేరే వుండనిస్తారా ఏవిఁటి?....సరే, ఇక పోదాం పద, చంద్రీ!" అన్నాను.

హోటలుకు తిరిగి వచ్చాం. ఇద్దరం కలిసే భోజనం చేశాం. తరవాత నేను కుమార్ వున్న చోటుకు తిరిగి వచ్చాను. పరిస్థితి అంతదారుణంగా ఏమీలేదు. చంద్రి వెంట రాగూడదన్న పట్టుదల ఉదితలో లోగడ వున్నంత తీవ్రంగా లేదు.

మూడోనాడు ఉదిత మాటలు విని నే నాశ్చర్యపోయాను. ఆమె నాకేసి అదోలా చూస్తూ, "అలా మాట్టాడతావేం, జయంత్! చంద్రి ప్రయాణం మానుకున్నది. కొన్న టిక్కెట్టు కాన్సిల్ చేసేసుకున్నది," అన్నది.

నే నీ మాటలు నమ్మలేకపోయాను. సరాసరి వెళ్ళి చంద్రి నడిగాను. ఆమె, "ఏం చేసేది మరి? నా పాస్‌పోర్ట్ కాయితాల్లో ఏదో తప్పున్నదట. మరి నేనెలా ప్రయాణమై పోగలను?" అన్నది.

ఎంతో ఆప్యాయంగా, ఉత్సాహంగా సంతోష వాతావరణంలో మేము ఒకరి నొకరం వీడ్కోలు చెప్పుకున్నాం. ఆ సన్నివేశం నాకిప్పటికీ జ్ఞాపకం వుంది. వాళ్ల స్టీమర్‌లోకి వెళ్ళేప్పుడు, కుమార్ కేసీ, ఊటీ కేసీ చేరుమాలు వూపుతూ చంద్రి చాలాసేపు అలాగే నిలబడిపోయింది. ఆమె కళ్ళల్లో ఆక్షణాన అశ్రువులు తిరిగినై.

## 5

కుమార్, ఉదితా వెళ్ళిపోయారు. నేనూ, చంద్రీ సముద్రపు ఒడ్డున చాలాసేపు అలాగే కదలామెదలక నిలబడ్డాం. ఉన్నట్టుండి హఠాత్తుగా చంద్రి నాకేసి అయినా చూడకుండా చప్పున వెనుదిరిగి గబగబా నడవ సాగింది. నేను వేగంగా నాలుగంగల్లో ఆమెను సమీపించి, "ఎక్కడికి వెళుతున్నావ్?" అని అడిగాను.

"మీరెక్కడికి వెళుతున్నారు?" అన్నది చంద్రి.

"నిన్ను హోటల్లో దిగబెట్టి...."

"నే వెళ్ళగలను.... అవసరం లేదు లెండి."

అయినా నేను ఆమె వెంట హోటలుకు వెళ్ళాను. ఆమె సామా నంతా కట్టి వుంది. నేను ఆశ్చర్యపడి, "ఈ పూటే వెళ్ళిపోవాలను కుంటున్నావా?" అన్నాను.

"మరి?"

నేను ఆమె ముఖంలోకి చూశాను. అక్కడ ఏదో ఆపేక్ష గూడు కట్టుకుని వున్నట్టు నాకు తోచింది. జీవితంలో అనివార్యమైన క్షణం ఒకటి ఎదురవుతూ వుంటుంది. ఇప్పుడది అటువంటి దుర్ఘటనగానే నాకు కనిపించింది.

"ఇంటికే వెళతావా?" అని అడిగాను.

"చిత్తం."

"సరే.... నేనూ వెళతాను."

నిజం చెప్పాలంటే నాకు వెళ్లాలని లేదు. ఆవిడచేత బతిమాలించు కుని వుండిపోవాలని నేననుకున్నాను.

"ట్రెయిన్ టైమ్స్ కనుక్కుని చెబుతారా కాస్త?" అన్నది చంద్రి.

"ఇవాళ శుక్రవారం. శుక్రవారం రోజున రైళ్ళేమీ కదలవేమో! వారానికి ఒక రోజు సెలవంటూ వుంటుంది గదా?" అన్నాను.

చంద్రి ఓ క్షణకాలం నా ముఖంలోకి చూసి, "మీకు శ్రమెందుకు లెండి, నేనే కనుక్కుంటాను," అంది కోపంగా.

"రక్షించారు. సెలవిప్పిస్తే, ఇక వెళతాను మరి," అంటూ, చేతులు జోడించి నమస్కారంచేసి, గదిలోంచి బయిటికి వచ్చేసి, నా గదికి వెళ్ళిపోయాను. ప్రేమ అంటే ఏవిఁటో నాకేం అర్థం కాలేదు. అది, మనిషి తనమీద తాను చేసుకునే యుద్ధంలా తోచింది.

నేను ఎందుకూ పనికి వచ్చే మనిషిని కాదు. ఏదీ సరిగా ఆలోచించ లేను, ఏ పనీ సక్రమంగా నిర్వహించలేను.... రైలు వచ్చే వేళ తెలుసుకుని సమయానికి స్టేషనుకు వచ్చాను. చంద్రి ఒక్కతే ఫస్ట్ క్లాస్ కంపార్ట్‌మెంట్‌లో ధీమాగా కూర్చుని వుంది. నేను ఇంటర్ క్లాసు పెట్టెలో సామాను పెట్టుకుని కూర్చున్నాను. తరవాత ఒక జంక్షన్‌లో బండాగింది. నేను చంద్రి కూర్చున్న పెట్టె కిటికీ దగ్గిరకు వెళ్ళి, "టీ కావాలా దొరసానిగారూ?" అని అడిగాను.

"టీ అక్కర్లేదు!" అని, వెళ్లిపొమ్మన్నట్టు చేయి వూపింది. నేను కదిలి నాలుగడుగులు వేసేసరికి, "ఏయ్, టీ యిలారా!" అంటూ పిలిచింది.

నేను వెనుదిరిగిపోయి, "చెప్పండి దొరసానిగారూ!" అన్నాను.

"లోపలికి రా."

నేను పెట్టెలోకి వెళ్ళాను. రైలు కదిలింది. నేను దిగబోయాను. ఆమె నాచేయి పట్టుకులాగి కూర్చోబెట్టింది. "ఒక్క మాట అడుగుతాను, జయంత్! నేనంటే నీకంత భయం వేస్తున్నదా? నేను గొప్ప ఇంటి దాన్ని, నువు అనర్హుడివి.... ఇలాంటి మాటలు కుమార్‌తో ఎందు కన్నావు? నేను అటువంటి ఆధిక్య తేదీ నీముందు చూపలేదే!" అన్నది.

నేను కాస్త కంగారు పడి, "కుమార్ వట్టి పిచ్చి మనిషి.... అయినా నేను దిక్కూ దివాణం లేని వాణ్ణి. నేనింకేం అనగలను!" అన్నాను.

"జయంత్! స్త్రీ అంటే పురుషుడి మెడకు గుదిబండ అనా, నీ అభిప్రాయం?.... నువు కవితల్లజుణ్ణని చెప్పావు కదా? అలా కాక, 'నేను వట్టి అభిమానం గడ్డకట్టిన బొమ్మను' అని అనరాదా? నేను బయలుదేరి వచ్చేప్పుడు, 'పోనీలే ఏం చేస్తాం! ఇక ఒకటే నిశ్చింత' అనుకున్నాను, మనసులో. కాని, మరి యిలా వెంటబడ్డావెందుకు? నేను గొప్పింటిదాన్నే మరి! ఏం చేసేదీ?" అన్నది చంద్రి.


నా మనస్సు చాలా వ్యాకులపడింది. ఆమెను గుండెలకు హత్తుకో బోయాను. కాని, నన్నామె చేతుల్తో దూరంగా నెట్టివేసింది. "వెళ్ళి పో! నేను గొప్పింటిదాన్ని!" అంటూ వెక్కి వెక్కి ఏడ్వటం మొదలు పెట్టింది. ఆమె కన్నీళ్లలో నాలో మిగిలి వున్న ఆ కొద్దిపాటి ప్రతిఘటనా శక్తీ కొట్టుకుపోయింది. ఆమెను ఒళ్ళో కూర్చోబెట్టుకుని, తల నిమురుతూ శాంతిపడేలా చేశాను. ఇద్దరం మధ్యలో ఒక స్టేషన్‌లో దిగి, ఊళ్ళోకి పోయాం. అక్కడ మూడు రోజులున్నాం. సంప్ర తించుకుని కొన్ని విషయాల గురించి ఒక నిర్ణయానికి వచ్చాం. వాటిల్లో ముఖ్యమైంది, నేను మిలిటరీలో చేరకముందే మా వివాహం జరిగి పోవాలని.

చంద్రి యీ వార్త తన బంధుగణంతో చెప్పేందుకు వెళ్ళి పోయింది. నేను దారి మధ్య ఒక పట్నంలో దిగి అనితకు ఉత్తరం రాశాను. ఆ ఉత్తరం చూసుకుని అనిత చాలా విచారం వెళ్లబుచ్చుతూ పెద్ద ఉత్తరం రాసింది. ఏమిటీ? ఎవరూ? ఎక్కడా?—అన్న ప్రశ్నలే ఉత్తరం నిండా.

నేను ఆవిడకు యిలా రాశాను: "అనితా, అంతా అనుకోకుండా జరిగిపోయింది. ఏం చెయ్యను, చెప్పు? రా, లభించిన దాన్ని స్వీక రించి, కృతార్థులమైనట్టు సంతోషిద్దాం."

నేను ఉత్తరం పోస్టుచేసిన నాలుగో నాటికల్లా అనిత నేనున్న పట్నానికి రానేవచ్చింది. పురికి యిక్కడ వ్యాపార రీత్యా ఏదో అర్జంటు పని పడిందట. నా దగ్గరవున్న చంద్రి ఫొటో అనితకు చూపించాను.... అందంగా వుంది కాని, సుఖపెట్టే లక్షణాలున్న మనిషికాదేమో అని అనిత సందేహించింది.

"నువు యింత తొందర పడ్డావేం? నేను నిద్రపోతున్నా నను కున్నావా?" అంటూ అనిత తనవెంట తెచ్చిన ఓ అమ్మాయి ఫొటో నాకు చూపింది. చూసి, ఫొటో ఆమె కిచ్చేశాను.






"జయంత్! ఇల్లాలు కాదగిన మనిషి ఒక తీరుగా వుంటుంది. నాకు తెలుసు మరి. ఏమంటావ్?" అన్నది అనిత.

"అనితా, చంద్రిని గురించి నేనేం ఆందోళన పడవలసిన అవసరం వుండదు. యుద్ధంలో నాలుగైదు సాహసకార్యాలు చేశానంటే, యిక నాకు తిరుగుండదు. నాక్కావలసింది చంద్రిలాంటి చొరవా, సాహసం వున్న యువతే!" అన్నాను.

"అట్టే వదరకు. నేను తెచ్చిన అమ్మాయినే నువ్వు పెళ్లాడాలి," అన్నది అనిత.

"కుమార్, ఉదితలతోపాటు యూరప్ పోకుండా చంద్రిని ఆపాను. ఆమె అలా ఆగిపోవటానికి కారణం చెప్పాగదా. ఇప్పుడామెను కాదని మరోపిల్లను ఎలా పెళ్ళాడేదీ?" అన్నాను.

"వాళ్లెవరికో మేలు చేసేందుకు, చంద్రిని వివాహమాడుతున్నావన్న మాట. ఈ సంగతి ఆమెకు తెలిస్తే......ఏమనుకుంటుందో ఆలోచించావా?" అన్నది అనిత.

"అనితా! ప్రేమ వేరు కర్తవ్యం వేరు—అనే సూత్రాన్ని నేనిప్పుడు ఒప్పుకునే స్థితిలో లేను. కేవలం పరాయి వాళ్ళకు మేలు చెయ్యటమే కాదు....నా మనసులో చంద్రిపట్ల మరింకో భావంకూడా కొంచెం వుంది....కాని అది మాత్రం కాదు....కాదు," అన్నాను.

"జయంత్!" అంటూ అనిత వివశురాలై పోయింది. గదిలో మేమిద్దరమే వున్నాం. నేను గొంతు పెగలించుకుని, "అది....ప్రేమ....అది నన్ను శాశ్వతంగా విడిచి పోయింది. అది మళ్ళీ తిరిగిరాదు. నా ఈ జీవిత శ్మశానంలోకి ఆ వస్తువు ఒక్కనాటికీ రాదు—రాబోదు...." అన్నాను.

అనిత పూర్తిగా విచలితఅయి నామీద వాలిపోతూ, "జయంత్!" అంటూ వెక్కి వెక్కి ఏడ్వసాగింది. ఆమెను ఓదార్చటం చాలా కష్టమైంది. శరీరం ఒక పదార్థం. అందువల్లనే అది కుళ్ళి నాశనమై పోతుంది. ప్రాణం ప్రవాహం లాంటిది. దాని శక్తివల్లనే శరీరం అజేయం అవుతున్నది. కాని, ఏమిటీ ధోరణి? నలభై అయిదేళ్ళ వయసు గడిచిపోయిం తర్వాత, జీవితం అంతా అర్థవిహీనం అయిపోయిందనే భావం నా నరనరాన్నీపట్టి పీడిస్తున్నా, యీ సమయంలో, నేను యీ నా సొంత గాథ చెప్పుకు పోతున్నాను. నా బరువు నేనే మోసుకుంటూ బతుకంతా వెళ్ళబుచ్చాను. నన్ను, పరిపూర్ణంగా మరొకరికి సమర్పించుకోలేకపోయాను....

కాస్త స్థిమితపడిం తర్వాత అనిత, "ఇక నేను ఏమీ అడ్డంకులు పెట్టను, జయంత్! నీ స్థానంలో కనీసం కోడలినైనా పొందాలనే వాంఛ నా మనసులో వున్నది; నిన్నెలాగూ పోగొట్టుకున్నాను గదా! అయినా, నీవు చెప్పే ఆ చంద్రిలో మాత్రం నేను కోరుకునే కోడలు లభిస్తుందనే నమ్మకం నాకు లేదు," అన్నది.

ఇలాంటి మాటలంటే నాకు చాలా బాధగా వుంటుంది. అందుకని ప్రసంగం మార్చి, పెళ్ళికి జరగవలసిన ఏర్పాట్ల గురించి అడగసాగాను.

అనిత ఉత్సాహంగా, "పెళ్ళి ఏర్పాట్లన్నీ మిస్టర్‌పురీ చేస్తారు. ఆయనకి నీ మీద ఎంత ప్రేమో తెలుసా నీకు, జయంత్! నువు యిక్కడ వున్నట్టు యింకా ఆయనకి తెలీదు. ఆయనతో, 'అలా బజారుకు వెళ్ళివస్తాను' అని మాత్రం చెప్పొచ్చాను. నువ్వోసారి వచ్చి ఆయనకి కనిపించావంటే అన్ని ఏర్పాట్ల గురించీ వివరంగా ఆలోచించవచ్చు," అన్నది.

అంతా అనిత చెప్పినట్టే జరిగింది. నా వివాహోత్సవ భారం మిష్టర్ పురీ తన పైన వేసుకున్నాడు. నావంటి ఒక అనామక వ్యక్తి పెళ్ళి అంత వైభవోపేతంగా జరిగిందంటే—అది ఏదో అలౌకిక సంఘటనగా అనిపిస్తుంది.

ఈనాడు అనుకుంటున్నాను—పురీ ఎవరు? అనిత ఎవరు? ఎవరు ఎవరికి మాత్రం ఏమౌతారు—ఆలోచించి చూస్తే....

వివాహం జరిగిపోయింది. అనిత ఆనందం ఏం చెప్పను? పెళ్ళి తంతులూ, లాంఛనాలూ ముగియగానే, ఆమె మా ఇద్దర్నీ ఒక బంగళాలో విడిచి అంతర్థానమై పోయింది.

చంద్రి గృహాన్ని చక్కదిద్దుకునే పనుల్లో మునిగిపోయింది. కొత్త సామానులూ, ఫర్నిచర్ తెప్పించింది. నేను యుద్ధంలోకి వెళ్లేందుకు యింకా మూడు వారాలు మాత్రమే గడువుంది. రెండు వారాలపాటు హనీమూన్‌కు వెళ్ళి రావాలని ప్రయత్నం. అందు కవసరం అయిన ఖర్చుల విషయం మాట్లాడుతూ, చంద్రి, "నీ ఎకౌంట్‌లో డబ్బే మాత్రం వుంది?" అని అడిగింది.

"నా ఎకౌంటా?" అన్నాను, ఆశ్చర్యపోతూ.

"అవును, బాంక్‌లో ఎంత డబ్బుందీ?"

"అక్కయ్య వేయి రూపాయిలు పంపించింది. మిష్టర్ పురీ నా ఎకౌంట్‌లో రెండున్నర వేలు క్రెడిట్‌చేసి పోయాడట. అయినా అది అప్పుగా భావించవలసిందే!" అన్నాను.

"మిసెస్ పురీ అంటే ఎవరు?" అని అడిగింది చంద్రి.

"అనిత సంగతా నువ్వడిగేది?" అన్నాను.

అది హఠాత్తుగా ఆమె మనసులో మెదిలిన ప్రశ్నకాదు. ఎంతో కాలంగా ఆవిణ్ణి వేధిస్తున్న ప్రశ్న అయివుంటుంది.

"ఇంతకాలంగా, యీ ఖర్చులూ అవీ భరించింది ఆవిడే. లేకపోతే నా దగ్గిర ఏముంది? మిష్టర్ పురీకి నామీద ఎంతో వాత్సల్యం. అనిత కుటుంబంతో మానాన్నగారికి చాలా సన్నిహితత్వం వుండేది," అన్నాను.

"మీ అక్కయ్యగారు పెళ్ళికి రాలేదు. డబ్బు పంపి వూరుకుంది. ఎందువల్ల?"

"భలే ప్రశ్న అడిగావు, చంద్రీ. అనిత కారణంగా వాళ్ళందరూ మనతో బాంధవ్యాలు తెగతెంపులు చేసుకున్నారు," అన్నాను.

"పెళ్ళికోసం ఆమెపెట్టిన ఖర్చెంత వుంటుంది? ఇవాళే చెక్కు రాసి పంపితే సరిపోతుంది," అన్నది చంద్రి.

చంద్రి హృదయం నా కర్థమైంది. అందులో ఏ మాత్రం కాఠిన్యం లేదు. తనకు మరో భాగస్వామిని వుండటం మాత్రం ఆమె సహించ లేదు—

చంద్రి చెక్కు రాసి, దానితోపాటు ఒక ఉత్తరం కూడా రాసి పెట్టింది. భాషలో చాలా వినమ్రత కనిపించింది, కాని ఆమె ఉద్దేశం మాత్రం స్పష్టం అవుతూనే వున్నది. నేను ఆ వుత్తరంతోపాటు మరో ఉత్తరం రాసి కవర్లో పెట్టాను: "నాకెందుకనో భయం భయంగా వుంది. అయినా నువు యీ చెక్కు తీసుకో."

మేము బయలుదేరి వెళ్ళేదానికి ముందే అనిత నుంచి ఉత్తరం వచ్చింది. ఆమె హృదయంలోని భయం, గాభరా అంతా అందులో వుంది.

"చంద్రీ, చెక్కు పంపటం అనితకు చాలా బాధ కలిగించినట్టుంది," అన్నాను.

"అందుకు మనమేం చేయగలం? పంపకుండా వుండటం ఏం బావుంటుంది?" అన్నది చంద్రి.

నేను మాట్లాడకుండా వూరుకున్నాను. ఒక్క రెండు వారాలపాటు కాశ్మీర్‌లో హనీమూన్ గడిపి, ఆ తరవాత యుద్ధంలో చేరాలి, నేను. యుద్ధంలో చనిపోయిన వాళ్ళ పేర్లు శాశ్వతంగా నిల్చిపోతాయి; వారికి అమోఘమైన వీరస్వర్గం దొరుకుతుంది. అక్కడ వారిని రకరకాల సుఖభోగాలు సంతృప్తి పరుస్తాయి. ఆ స్వర్గద్వారం వైపు సాగిపోతున్న నాకు—ఈ రెండు వారాల హనీమూన్ ఏమంత గొప్పగా కనిపించలేదు.

## 6

కాశ్మీర్‌లో హనీమూన్ దినాలు ఆనందంగానే గడిచాయని చెప్పాలి.

మేం యిద్దరం రెండు తరంగాల మాదిరిగా సాగిపోతున్నట్టనిపించింది, నాకు. అంతా వుంది, ఎలాంటి లోటూ లేదు. అయినా నా హృదయంలో యీ రోగం ఏమిటి? నాకు పట్టిన అదృష్టానికి నేనే చకితుణ్ణయిపోసాగాను....


Season's Greetings

★

**G. JAMNADAS**

**3-4-376/15, Lingampally,**

**HYDERABAD-27.**

*Phone* : **52071**

SOLE DISTRIBUTORS

For

**PLENITA** printing inks

AND

Suppliers of stitching wires & industrial adhesives.

★

**USE PLENITA INKS FOR QUALITY PRINTING**



ఇవాళ యిక్కడ, రేపు మరోచోట—కాశ్మీర్‌లోని ఒక్కో ప్రదేశానికి ఒక్కో ఉపమానం నే నెలా చెప్పగలను? ఈ హనీమూన్‌కు నేనూ ఆనందపడుతున్నట్టే కనిపిస్తున్నాను. ఉహుం, నటన ఎన్నాళ్లు సాగుతుంది? చంద్రి కళ్ళల్లో ఏదో అనుమానం, సంశయం గూడుకట్టుకో సాగాయి. చంద్రి నిగ్రహంగా వుంటున్నది. మనసులో ఏమున్నా బైట పడటం లేదు. ఆమెకు అందం, యవ్వనపు జిగీ, ఆత్మాభిమానం వున్నాయి.

పహల్‌గాం దాటిన తర్వాతి సంగతిది: ఈ విహారం యిక మూడు రోజుల్లో ముగుస్తుంది. ఆ మర్నాడే తిరుగు ప్రయాణం పెట్టుకున్నాం. ఆ రాత్రి బసకు చాలా ఆలశ్యంగా చేరాం. బయట వెన్నెల మనోహరంగా వుంది. రాత్రి కొంత గడిచాక బసలోంచి బైటికి వెళ్ళాను. సర్వం వెన్నెల వెలుగులో విలీనమైనట్టుంది. ప్రకృతి నర్తించటం లేదు, ప్రశాంతంగా నిద్రిస్తున్నట్టున్నది.

కొంతసేపు ఆ వెన్నెల వెలుగులో తిరిగి, బసకు వచ్చాను. చంద్రి మంచం మీద అలాగే పడుకుని వుంది. కాని నిద్రపోవటం లేదు. "వచ్చారా?" అన్నది నన్ను చూసి.

"మేల్కొనే వున్నావా, చంద్రీ?" అని అడిగాను.

నేను కుర్చీలో కూలబడి బూట్లు విప్పుకుంటున్నాను. చంద్రి పక్క మీద లేచి కూర్చుని, "కలుసుకుని వచ్చారా?" అన్నది.

ఆశ్చర్యపోతూ ఆమె కేసి చూశాను. "బహుశా, చంద్రుణ్ణి కలుసుకోవటానికి వెళ్ళారు కాబోలు-కలుసుకున్నారా?" అన్నది మళ్ళీ.

"నువు నిద్రపోయావనుకున్నాను, చంద్రీ!" అన్నాను క్షమాపణ కోరుతున్న వాడిలా.

"చిత్తం. నిద్రపోయాను. నేను నిద్రపోయాకనే మీరు కలుసుకునేందుకు పోతూంటారు. ఒక్క సంగతి అడగనా?....కవివి! ఆకాశంలోని చంద్రుణ్ణే కోరుతూంటావుగదా. మరి యీ భూమి మీద బతికే చంద్రిని—నన్నెందుకు పెళ్ళాడావూ?" అన్నది చంద్రి.

బూట్లు ఊడదీశాను, ఉన్ని కోటు విడచి గోడకు తగిలించాను. ఆమె అంతా చూస్తున్నది. నేనేమీ మాట్లాడ లేదు.

"జయంత్!" ఆమె కంఠస్వరం మామూలుగా లేదు. దుఃఖం పొర్లివస్తున్నట్టున్నది.

"పడుకో, చంద్రీ!" అన్నాను.

ఒకటి రెండు క్షణాలపాటు ఆమె నా ముఖంలోకి కన్నార్పకుండా చూసింది. ఆ చూపు ఎలా వుందని వర్ణించను? చప్పున కప్పుకున్న దుప్పటి తీసి అవతల పారేసింది. నైట్ డ్రెస్‌లో....ఆ సమున్నత దేహం—మరింత ఉన్నతంగా కన్పించింది. ఆ కళ్ళల్లో మెరుపులు మెరుస్తున్నవి. విల్లులాగా ఠీవిగా వెన్ను విరిచి నిల్చున్నది. నా హృదయంలో ఏదో ఆహ్లాదం కలగసాగింది. కాస్త గాభరాపడుతూ అన్నాను: "అదేవిఁటి? లేచావెందుకు? చలివేస్తుంది!"

చంద్రి పళ్ళు పటపటకొరుకుతూ, హఠాత్తుగా మీద వున్న ఉత్తరీయాన్నికూడా నా మీదికి విసిరివేస్తూ, "ఇకనేం చలివెయ్యదు!" అన్నది.

ఇక నన్ను నేను నిగ్రహించుకోవటం కష్టమైపోయింది. చంద్రిని రెండు చేతుల్తో పట్టుకుని ఎత్తి మంచంమీద పడవేశాను. పెనుగులాడుతుందేమో అనుకున్నాను. ఏదో కాస్త పెనుగులాడింది, కాని అది ప్రతిఘటించే తరహా పెనుగులాట కాదు, లొంగిపోదలిచిన పెనుగులాటే. అంతే, పరుపు మీద మాటాడకుండా ప్రశాంతంగా పడుకున్నది.

—తెల్లవారి లేచేసరికి, చంద్రి ప్రయాణపు ఏర్పాట్లు చేస్తున్నది. "పాపం అని యింత వరకూ నిద్ర లేపలేదు. తయారవు, ఇక మనం బయలుదేరాలి," అన్నది చంద్రి.

ఆ తరవాత కాసేపటికి అనిత దగ్గిర్నుంచి టెలిగ్రాం వచ్చింది, మా యింట్లో దొంగలు పడ్డారట. తను మా ఇంటికి వెళుతున్నది. త్వరలోనే వచ్చేస్తున్నాం. అనవసరంగా శ్రమపడవద్దని మేం తిరుగు టెలిగ్రాం యిచ్చాం. తిరుగు ప్రయాణంలో నేను చంద్రికి ఒక బరువుగా మాత్రమే తయారయాను. నేనే సర్దవలసినా, మోసుకు పోవలసినా సామానులా పడివున్నాను.

ఇంగ్లీషులో 'పర్‌వర్స్' అంటారే—ప్రతిదాన్నీ వ్యతిరేకించాలనే మొండితనం — నా మనస్తత్వం కూడా అలాంటిదే అయి వుంటుంది!....నాటికీ నేటికీ మధ్య చాలా కాలం గడిచింది. ఆనాటి సంగతులు జ్ఞాపకం తెచ్చుకుని రాస్తున్నాను—ఆ రోజుల్లో నాలో అహంభావం తొణికిసలాడుతూండేది....ఈనాడు ఆమె జ్ఞాపకం వచ్చిందంటే, ఆ హృదయంలో ఆమె పట్ల కృతజ్ఞతాభావం నిండిపోతుంది-కాని, ఇప్పు డామె ఎక్కడ వున్నది? ఈ లోకంలోనే వున్నది; కాని నాకు మాత్రం స్వర్గంకున్న దూరంగా ఎక్కడో వున్నట్టనిపిస్తుంది. నిజాని కామె ఎక్కడ వుంటుందో అక్కడ స్వర్గమే! చంద్రి, సర్వదా సుఖాల మధ్య జీవించాలని కోరుతాను. పొరబాటున అయినా నే నామెకు గుర్తు రాకూడదనేదే నా ఆకాంక్ష.

"నువు కవివి! నా క్కావలసిందేమీ లేదు. నీ కవిత్వ కల్పనా

లోకంలో నేను ఇమడకపోతే, నువ్వేమీ విచారించవలసిన అవసరం లేదు. అలా దిగులుగా వుంటావెందుకు?'' అంటూండేది, చంద్రి.

ఆమె నా ముందు ఎంతో భక్తి గౌరవాలతో తలవంచేది. నేను కసురుతూ మకీ బెట్టుచేసే వాడిని.

"పోనీలే, నేను మరో గదిలో పడుకుంటాను, నువలా విచారంగా వుంటావెందుకు?" అనే దామె.

నేను ఆమెను బొమ్మని నెట్టేసేవాడిని. ఆమె మెదలకుండా వెళ్ళి పోయేది. భర్త సామీప్యాన్ని ఆశిస్తూ, అప్పుడే విచ్చిన మల్లె మొగ్గ లాంటి చిరు కోరికలతో, శోభనపు పెళ్ళికూతురులా ఆమె కని పించేది. నేను నాలోని అసంతృప్తిని మరింత తీవ్రతరంగా ప్రదర్శించే వాడిని....

మా ఊరుకు తిరిగి వచ్చాం. అనిత మాకు స్వాగతం యిచ్చింది. "భగవంతుడి దయవల్ల దొంగలు సొత్తేమీ ఎత్తుకుపోయినట్టు లేదు. "ఏవమ్మా కోడలా! ఇంటో వస్తువులన్నీ ఓసారి చూసుకో," అన్నది.

"ఏమీ పోలేదులే, అక్కగారూ!" అన్నది చంద్రి.

"ఇక నీ యిల్లు నువ్వు చక్కబెట్టుకో, నే వెళతాను, కోడలా!" అన్నది అనిత.

"ఇప్పుడేం ప్రయాణం, అనితా! రేపు ఉదయం పోవచ్చు,"అన్నాను.

"మా అక్కయ్య యిప్పు డెక్కడికి పోతుంది?" అంటూ చంద్రి అనిత చేయి పట్టుకుని లోపలి గదిలోకి తీసుకుపోయింది.

ఆ తరవాత నిద్రవేళ కాగానే గదిలోకి పోయాను. రెండు మంచాలు మాత్రం వేసి వున్నాయి. మూడో మనిషి పడుకునేందు కెక్కడా మంచంగాని, పరుపుగాని కనిపించలేదు.

"చంద్రీ! నువు...."

నా ప్రశ్న వినకుండానే చంద్రి, "మా అక్కయ్యగారికి పక్క వేశానుగా!" అన్నది.

నేను ప్రశ్నార్థకంగా చూశాను. "ఇది నా యిల్లు. నే నెక్కడైనా పడుకోగలను. నువ్వడగదలుచుకున్న ప్రశ్న అదేనా?" అన్నది, చంద్రి. ఆ మాటల్లో వ్యంగ్యం ఏమీ కనిపించలేదు, నాకు.

అనితతో ఆ కబురూ యీ కబురూ చెపుతూ పడుకున్నాను.

"ఇప్పుడు టైమెంత?" అని అడిగింది అనిత.

"పదీ పది నిమిషాలు."

"మీ ఆవిడ కనబడదేం? ఏం చేస్తున్నట్టు? నా పక్క ఎక్కడ వేశారో చెప్పు?" అన్నది అనిత.


"అదేం, నువు పడుకున్నదే, నీ మంచం," అన్నాను.

అనిత చటుక్కున నా ముఖం కేసి చూసి, మంచంనుంచి లేచి, "కోడలు ఏం చేస్తున్నదో చూసి వస్తాను," అంటూ బయలుదేరింది.

"ఆ పక్క మీ కోడలు వేసిందే! దానికి తిరుగులేదు," అన్నాను.

అనిత వున్న చోటునే ఆగి, "ఇంతకూ కోడ లెక్కడ? ఏం చేస్తున్నది?" అన్నది.




చంద్రిని కేక వేసి పిల్చాను. గదిలోకి వస్తూనే, "నేను సర్దుకోవలసిన పని చాలా వుంది. మీరు పడుకుని నిద్రపోండి." అన్నది.

"నీ పక్క ఎక్కడ?" అని అనిత అడిగింది.

"ఈ నౌకర్లు నన్ను నిద్రపోనిస్తారా? ఇంకా పళ్లాలూ పాత్రలూ కడగటం కాలేదు," అంటూ చంద్రి వెళ్ళిపోయింది.

అనిత మంచంమీద పడుకుని శాలువా కప్పుకుంటూ, "జయంత్! ఏమిటిదంతా?" అని అడిగింది.

"అంతా ఏముంది? ఏమీ లేదు," అన్నాను.

"నువు పెళ్ళెందుకు చేసుకున్నావ్, జయంత్! మరి చేసుకున్నప్పుడు...."

"నాకు తెలీలేదు, అనితా!" అన్నాను.

"ఏం తెలీలేదు?"

"నేను.... నే నొక మంచుగడ్డనని!"

"మంచుగడ్డ కూడా కరుగుతుంది. జయంత్!....కాని నీకు కరగటం యిష్టంలేదు....సరే, నీ చావేదో నువు చావు....కాని ఇతర్లను కూడా చంపుతా వెందుకు?"

"అనితా!" అంటూ నే నామెకు దగ్గరగా పోయాను. చేయి చాచి ఆమె తల వెంట్రుకలలో వేళ్ళు దూర్చి సవరించ సాగాను. ఆమె అభ్యంతరపరచలేదు, కదల్లేదు, మెదల్లేదు. చాలాసేపటివరకు స్పృహ లేని ప్రాణిలా అలా పడుకునే వుంది.

కాసేపటి తర్వాత ఆమె మంచంమీద లేచి కూర్చుని, "ఏదీ నువ్వీ మధ్య రాసిన కవిత్వం, తీసుకురా, చూస్తాను," అన్నది.

నేను వెళ్ళి పుస్తకం తెచ్చాను. కవిత్వం అనేది అంత అపూర్వ వస్తువు వేమీకాదు. అది వాస్తవానికి చాలావరకు వ్యతిరిక్తంగానే వుంటుంది. ఆశల్లోంచీ, కోరికల్లోంచీ కల్పన ప్రభవిస్తుంది. అందులో చెప్పుకో దగిన సార్థకత ఏముంటుంది?....ఇలాంటి ఉపోద్ఘాతంతో ఆ కవిత్వాన్ని అనితకు యిచ్చాను.

"ఈ కబుర్లన్నీ ఎందుకు? ఆ కవిత్వం ఏదో చదివి వినిపించు," అన్నది అనిత.

కవిత్వం అనేది పట్టి దగా అనే చెప్పాలి. పద్యం తరవాత పద్యం చదివి వినిపించ సాగాను. ఎంత పొద్దుపోయిందో కూడా తెలీదు. నేను వినిపిస్తూన్న కవిత్వం—ఆమెకు కనబడుతూన్నట్టుగా....ఆమె నా కవితాధారలో లీనమైపోయింది.

"ఇక చాల్లే....ఆపు! చాలా పొద్దుపోయింది, నిద్రపో!" అన్నది అనిత హఠాత్తుగా.

నేను పడుకున్నాను, ఆమె కూడా తన పక్కమీద ఒక పక్కకు ఒత్తిగిలి పడుకున్నది. నాకు ఎంతకూ నిద్రపట్టలేదు. అనిత నిద్రపోతున్నదో లేదో అని, "అనితా!" అని మెల్లిగా పిల్చాను.

ఆమె కాస్త కదిలింది. "ఇదుగో చూడు, అనితా! నువు పురీబాబుని అన్యాయం చేయటం లేదుగదా?" అన్నాను.

"నోరు మూసుకుని నిద్రపో!" అంటూ ఆమె లేచి స్విచ్ ఆఫ్ చేసింది. లైటు ఆరిపోయింది. ఆ చీకట్లో యిక నేను మాట్టాడలేక పోయాను. చీకటి మహా భయంకరమైన వస్తువు....

కొంతసేపయాక, నేను కాస్త మగత నిద్రలో వుండగా, అనిత పక్కమీంచి లేచి బయిటికి వెళ్ళింది. నే నది గమనించి, కళ్ళు మూసుకుని నిద్రపోతున్నట్టుగా పడుకున్నాను.

అనిత తిరిగి వచ్చి నన్ను తట్టి లేపుతూ, "జయంత్!" అని గట్టిగా పిలిచింది.

నేను కళ్ళు తెరుస్తూ, "ఏమిటి, ఎందుకూ?" అన్నాను.

"నీకు కళ్ళున్నాయా? కోడలు వంటింట్లో చాపమీద పడుకుని నిద్రపోతున్నది," అన్నది అనిత.

"అలాగా?"

"నువు మనిషిలాగా మెలగటం నేర్చుకోవాలి, జయంత్! ఇప్పటికేనా ఇల్లు సగం నాశనం అయిపోయింది. మిగిలిన సగం అయినా అలా వుండనిస్తావా?" అన్నది అనిత.

నేను చేతుల్తో ముఖం కప్పుకుని పూరుకున్నాను. అనిత తీవ్ర స్వరంతో, "జయంత్, నేను పురీబాబు ఇంటి మనిషిని. కాని, ఆ ఇంటిదాన్నిలా వుండలేకపోతున్నాను. ఇప్పుడిహ యీ ఇంట్లో కూడా నాకు స్థానంలేదని తెలిసిపోయింది. లే....నన్ను వెళ్ళిపోనీ!" అన్నది.

ఆ తరవాత ఆమె ఒక్క క్షణం కూడా ఆగకుండా వెళ్ళిపోయింది. నేను ఏం చేసేందుకూ తోచక చంద్రి పడుకున్న వంట గదిలోకి వెళ్ళనేలేదు. తెల్లవారింది. చంద్రి మళ్ళీ మామూలుగా తన పని పాటల్లో మునిగిపోయింది.

నేను గదిలోంచి బయటికి రావటం చూస్తూ చంద్రి అన్నది: "అక్కగారు యింకా లేవలేదా?"

"ఆమె తెల్లవారు జామునే వెళ్ళిపోయింది," అన్నాను.

"ఏవిఁటీ, వెళ్ళిపోయిందా? నా మూలానే వెళ్ళిపోయిందన్నమాట!" అన్నది చంద్రి.

నేనేమీ మాట్లాడలేదు.

"నా నేరం ఏవిఁటో చెబుతావా?" అని అడిగింది, చంద్రి.

దానికీ నేనేం జవాబివ్వలేదు.

"అలా అయితే, సరే! ఒకరికి భారంగా పడివుండటం నాకిష్టంలేదు. నువు విచారించ నవసరంలేదు," అంటూ చంద్రి, గబగబా సామాన్లవీ సర్దుకుని, నేను యుద్ధంలోకి వెళ్లేంత వరకైనా ఆగకుండా-ఆ రోజునే బయలుదేరి తండ్రిగారింటికి వెళ్ళిపోయింది.

# 7

ఉంతా మహబాగా జరిగిపోయింది! అనితా వెళ్ళిపోయింది; చంద్రీ వెళ్ళిపోయింది. ఇక మిగిలిన వాణ్ణి నే నొక్కణ్ణే. మనిషి పుట్టేప్పుడు బంధుమిత్ర గణంతో పుట్టడు, పోయేప్పుడు వాళ్ళందరితో కలిసిపోడు. ఈ మధ్యకాలంలో వచ్చే యీ సంబంధాలన్నీ వట్టి తగులాట మారివే. ఇవాళ్టికి నా దారి నిరాటంకమయి పోయింది. ఏం జరిగినా మన మంచి కోసమే; అనుకున్నాను.

బయలుదేరిపోయి సైన్యంలో చేరాను. యుద్ధం....దూరాన వుండి ఊహించిన దానికంటె బ్రహ్మాండంగా వుంది. ప్రతివాడికీ తలకు మించిన పని. ఈ యుద్ధ వ్యవహారాల్లో మునిగి తేలే వారికీ—దాని గొడవే పట్టదు.

నిజం చెప్పుకోవాలంటే యుద్ధం మనిషికి మహోపకారం చేస్తుంది. చావటానిగ్గాని లేక నిరంతరం ఏదో కార్యమఘ్నుడై వుండటానికిగాని, యుద్ధం మంచి అవకాశం యిస్తుంది. నేనేకాదు, యింకా చాలామందిమి—ఏం చేయాలో తెలియక కాలం వెళ్ళబుచ్చుతూండే వాళ్ళం—ఇప్పుడీ యుద్ధంలోచేరి నిరంతర కర్మణ్యులంగా తయారయాం.

చాలా త్వరలోనే నేను పూర్తిగా మారిపోయాను. నేనిప్పుడు పూర్వపు జయంతుణ్ణి కాదు. నాలోమంచి వినయం వచ్చేసింది. అందరూ నన్ను మెచ్చుకుంటున్నారు. మంచి చాకచక్యమూ, చొరవా గలవాడనైనా నిప్పుడు. అందరూ నన్నో వీరుడి కింద మాట్లాడుతున్నారు. ఎటువంటి విపత్కర కార్యంలోనైనా సరే చొరబడే సాహసం అబ్బింది నాకు. ఎందువల్ల యింతగా మారిపోయాను? అన్న ఆశ్చర్యం కలుగుతుంటుంది, నాకు. రాత్రివేళల్లో అంతగా నిద్రపట్టకపోతే, ఓ కాయితం తీసుకుని....దానిమీద పెన్సిలుతో ఏదో గీకేస్తాను. హృదయంలో సంశయాలు, ప్రశ్నలు, స్మృతులు తల ఎత్తితే, అవన్నీ కాయితం మీదికి ఎక్కించి, దాన్ని తలగడకింద పెట్టుకుని నిద్రపోతాను.

యుద్ధరంగంలో శత్రుభయం ఎప్పుడూ మన గుండెల్లో సందడిస్తూ వుంటుంది. ఇంద్రియాలూ, మనస్సూ అప్రమత్తతతో వుంటాయి,


ఫోన్ : 42626

అందరికీ దీపావళి శుభాకాంక్షలు!

★ ఆంధ్ర రాజధానిలో

★ అందరి ఆదరాభిమానములతో

ప్రఖ్యాతిగాంచిన

రవీంద్ర హోటల్

(బోర్డింగ్ అండ్ లాడ్జింగ్)


అబిడ్ రోడ్, హైదరాబాద్

రుచికరమైన మాంసాహార, శాఖాహార భోజనము - విశ్రాంతికి పరిశుభ్రమైన గాలి వచ్చు గదులు

అన్ని ఆఫీసులకు, వ్యాపార సంస్థలకు అతి దగ్గర

మర్యాద మన్ననలకు ప్రసిద్ధి గాంచిన మీరా రవీంద్ర హోటల్

వెంట్రుకా? — మీదే —
ఇందాక అప్పడాలొత్తుతూంటే
పడిపొయ్యుంటుంది



మరి ఎదురుగా శత్రువాయె! ఆ శత్రువును ఓడించాలి. అంతకు మించి మాకు వేరే అదృష్టమూ, భగవంతుడూ లేడు. తుచ్ఛవాతావరణంలో నుంచి ముందుకుపోయి విరాట్పురుషులమవుతాం. సంశయాన్ని వదిలి, సంకల్ప బలంతో పురోగమిస్తాం—

—ఇలాంటిదే ఏదో జరిగింది నాకు. నాకైతే అంతగా జ్ఞాపకం లేదు. నా ఉనికే నాకు బాగా గుర్తుండేది కాదు. కయ్యానికి కాలు దువ్వుతూ ధైర్యంగా ముందుకు సాగిపోయాను. ముందు రాబోయే మరణంలోనే సార్థక్యం వున్నదనిపించేది. అప్పుడు సర్వం సమాప్తమై పోతుంది.... అప్పుడు సమస్తం పొందినట్టే.......

....ఆ తరవాత నాకేం జ్ఞాపకంలేదు. స్పృహవచ్చి కళ్ళు తెరిచి చూసి ఆస్పత్రిలో వున్నట్టు గ్రహించాను. అప్పుడు తెలిసింది బాధ. నా పొట్టలో, నా అనుమతి లేకుండా ప్రవేశించిన కొన్ని ఇనప ముక్కల్ని ఏరి బైటికి తీశారని తెలిసింది. అలాంటి స్థితిలో నా ఊపిరీ, గుండే ఎందుకు ఆగిపోలేదో చాలామంది డాక్టర్లకు ఆశ్చర్యం కలిగించింది. శస్త్రచికిత్స జరిగింది, పొట్టమీద కుట్లు కుట్టారు. జయంత్ బతుకుతాడన్నారు.

ఆఖరికి నేను చావకుండా బతికే వుండటం జరిగింది. ఎందుకోసం? ఏమో నాకీ నాటికీ అర్థం కాలేదు! డాక్టర్ల ముఖాల్లో ఆనందం చూశాను. నా సాహసం పత్రికల్లో ఘనంగా ప్రశంసించబడిందనీ, నా కొక పతకం యిచ్చారనీ చెప్పారు. నేను అనన్య సామాన్యమైన సాహస పరాక్రమాలు ప్రదర్శించానట. కాని, బతికి బయట పడ్డానెందుకు?....బాధ చాలావరకు తగ్గింది. ప్రాణభయం తప్పింది. కాని, ఇంకా గాయం మానాలి. ఇంకా చాలా రోజులపాటు నన్ను విశ్రాంతి తీసుకోమంటారని కూడా తెలియవచ్చింది.

ఏవో కొన్ని ఉత్తరాలు తెచ్చి యిచ్చారు. వాటిలో ఒకటి అనిత రాసింది. దానిమీద పదిరోజుల కిందటి తారీకు వున్నది.

"జయంత్! ఈ వుత్తరం నీకు చేరుతుందో లేదో నాకు తెలియదు. భగవంతుడు నా ప్రార్థనలు ఆలించి, నువు బతికి బయటపడటం జరిగితే, నన్ను క్షమించు. నేనప్పుడు వెంటనే బయలుదేరి రాలేకపోయాను, రావాలంటే భయం వేస్తున్నది. నువు కులాసాగా వున్నట్టు వుత్తరం రాస్తే బయలుదేరి వస్తాను. చంద్రికి యీ కబురు రాశాను. మూడు రోజులపాటు ఆమె దగ్గర్నుంచి వరసగా టెలిగ్రాములు వచ్చాయి. ఆ తరవాత మళ్ళీ, ఉత్తరంకూడాలేదు. బహుశా, ఆమె నీ దగ్గిరికి వచ్చిందేమో! ఆమెకోసమన్నా నువ్వు త్వరగా ఆరోగ్యవంతుడివి కావాలి, జయంత్! ఇక్కడి సమాచారాలు చాలా వున్నాయి. అవన్నీ యిప్పుడు నీకు రాయదలుచుకోలేదు. నీ ఆరోగ్య విషయమైన సమాచారం కోసం ఎదురు చూస్తూ వుంటాను...."

చంద్రి రాసిన వుత్తరంకూడా వుంది ఒకటి వాటిల్లో. ఆసుపత్రి అధికారులకు నన్ను చూచేందుకు అనుమతి కోరుతూ టెలిగ్రాంలు యిచ్చిందట. దయచేసి మీ క్షేమ సమాచారాలు రాయండి—అని మాత్రమే ఉత్తరంలో రాసింది. అంతే, ఉత్తరం పైన నన్ను గురించిన సంబోధన వాక్యం ఏమీలేదు. ఆ ఇద్దరికీ టెలిగ్రాములు పంపాను.

నా చికిత్స వ్యవహారాలు చూస్తున్న డాక్టర్, నాకు మరోచోట వుండేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పాడు. నాకు యీ శిబిరం లోని ఆస్పత్రి చాలకపోయిందా అనుకున్నాను. మర్నాడు సర్జన్‌తో పాటు, ఒక సివిల్‌డాక్టరు కూడా వచ్చాడు. సర్జన్ ఆయన్ని నాకు పరిచయంచేసి, "మీరు వీరితోపాటు వారింటికి వెళ్ళేందుకు అభ్యంతరాలేవీ చెప్పకండి." అన్నాడు.

"మీరు నన్నెరుగుదురా, డాక్టర్ బాబూ?" అని ప్రశ్నించాను.

"నా భార్య వత్తిడిచేసి పంపింది. మా ఇంట్లో మీకెలాంటి అసౌకర్యమూ కలగదు." అన్నాడు డాక్టరు.

ఆ మాటలు నా తలమీద ఎవరో గట్టిగా మోదినట్టు తగిలాయి.ఇదంతా అనిత చేస్తున్న ఏర్పాట్లేమో అనిపించింది. అయినా నే నిప్పుడామెకు వేల మైళ్ళ దూరంలో వున్నా గదా!

"మీ భార్యగారేమైనా నన్నెరుగుదురా?" అని అడిగాను.

డాక్టర్ చిరునవ్వు నవ్వి, "ఎరుగునేమో!" అన్నాడు.

నేను సర్జన్‌తో, "నే వెళ్ళవలసిందే నంటారా? ఇంకా బాధతగ్గలేదు. కుట్లు విప్పేంతవరకూ యిక్కడే వుండనీ కూడదా?" అన్నాను.

అందుకు సర్జన్ ఒప్పుకున్నాడు. "మీ ఇష్టం ఎలాగో అలాగే కాని వ్వండి. మేం సాయంత్రంవచ్చి కలుస్తాం," అన్నాడు డాక్టరు.

"అలాగే దయచెయ్యండి," అన్నాను.

మూడు గంటల వేళప్పుడు కపిల దంపతులు వచ్చారు. కపిలబాబు స్థానికంగా పేరు మోసిన మంచి హోమియో డాక్టరు. సర్దా అయిన వాడు, అందరికీ ఆయనంటే ఎంతో గౌరవం. అసలు ప్రతిష్ఠంతా ఆయనగారి భార్య కపిలాదేవిది. ఆమెకు సంఘసేవ అంటే చాలాప్రీతి. మేము అప్పుడప్పుడూ వారింటికిపోయి తేనీరు పుచ్చుకుని వస్తూండే వాళ్ళం.

"ఒంట్లో ఎలావుంది, జయంత్‌బాబూ! పొట్ట ఆపరేషన్ చేశారట గదా?" అని అడిగాడు కపిలబాబు.

ఆయన భార్య కపిలాదేవి ఆయన పక్కనే నిలబడివుంది. నేనప్పుడప్పుడూ ఆమెను కామధేనూ! అని పిలుస్తూండే వాడిని. "కులాసాగానే వున్నాను. నమస్కారం కామధేను తల్లీ!" అన్నాను.

"నమస్కారం. డాక్టర్‌గారనటం...."

కపిలబాబు అందుకుని, "నువిక్కడ యింకా వుండటం ఎందుకు? నీ కామధేను తల్లి నిన్ను ఇంటికి తీసుకుపోవాలంటున్నది," అన్నాడు.

"ఎలా వచ్చేది! తీరా మీ ఇంటికివచ్చాక, డాక్టర్ కుట్టిన కుట్లు తెగిపోతే నేనేం కావాలి?" అన్నాను.

కపిలబాబు నవ్వుతూ, "నేను మాత్ర యిచ్చి నిన్ను సరాసరి వైకుంఠానికి పంపుతాను," అన్నాడు.

"మావారు చెప్పినట్లు చెయ్యి, జయంత్ బాబూ! నువు కాదు గూడదంటే మేం చేసేదేముంది," అన్నది కపిలాదేవి.

"నన్ను డాక్టర్ బధావర్‌గారి నర్సింగ్‌హోమ్‌లో చేరుస్తున్నారు. అదీ యిప్పుడు జరుగుతున్న ఏర్పాటు," అన్నాను.

"ఏర్పాటా....ఎవరు చేస్తున్న ఏర్పాటది? బధావర్ చాలా పెద్ద డాక్టరు. ఫీజు చాలా పెద్ద మొత్తాల్లో వస్తే తప్ప ఆయన వైద్యం చెయ్యడు...."

"జయంత్ బాబూ! నీ కామధేను తల్లి చెప్పినమాట వినాలి నువ్వు" అన్నది కపిలాదేవి.

నేను ఎటూ తేల్చి చెప్పకుండా వూరుకున్నాను. వాళ్ళు వెళ్ళిపోయారు. చీకటి పడుతూండగా డాక్టర్ బధావర్ వచ్చాడు. ఆయన వెంట భార్య కూడా వచ్చింది. ఆమె నా మంచం దగ్గిరకు వచ్చి, "నువు సంతోషంగా బయలుదేరు," అన్నది.

ఆ మాట ఆజ్ఞలా వినిపించింది నాకు. ఆమె ముఖంకేసి చూస్తూంటే నా కెందుకనో చాలా ఆనందం కలిగింది. "నాకు కొంచెం ఆశ్చర్యంగా వుంది. మీరు నన్నెరుగుదురా? మనం కలుసుకోవటం యిదే మొదటిసారిగా కనిపిస్తున్నది," అన్నాను.

"చంద్రి మా పినతండ్రి కూతురు," అన్నదామె.

"మై డియర్...." అంటూ డాక్టర్ బధావర్ భార్యతో ఏదో అనబోయాడు.

ఆమె కాస్త కంగారుపడుతూ, "ఔను....కాదు....ఆమె—సర్జన్‌గారు చెప్పారు. మిమ్మల్ని తీసుకుపోయేందుకు వచ్చాం," అన్నది.

ఈ వ్యవహారం వెనక చంద్రి కూడా వున్నదన్న మాట! మనసులోనే ఆమెకు కృతజ్ఞత చెప్పుకున్నాను.

"ఆమె యిక్కడే వుందా ఏవిఁటి?" అని అడిగాను.

"లేదు....ఎవరూ? ఊహుఁలేదు," అన్నది శ్రీమతి బధావర్.

"అసలామె యిక్కడికి వచ్చిందా?"

"ఏవిఁటీ? ఊహుఁ."

ఆ మాటల్తో నాకు కాస్త ధైర్యం వచ్చింది. ఆమెను ఏ ముఖం పెట్టుకుని చూడగలను?



FDSA1454TE A

"మిష్టర్ జయంత్! వెళ్దాం, తయారవు! సర్జన్‌తో మాట్లాడి వస్తాను," అంటూ బధావర్ వెళ్ళిపోయాడు.

నాకు మాత్రం వాళ్ళింటికి వెళ్ళటం ఏమాత్రం యిష్టంలేదు. కాని, నాలో పౌరుషం, పట్టుదలా తగినంతగా లేవనుకుంటాను. ఆ కారణం వల్లనే స్త్రీలు నాతో యిలా వ్యవహరిస్తూంటారు. నా పరాక్రమానికి మెచ్చి బహుమతిగా యిచ్చిన పదకం యింకా నా దగ్గిరేవుంది. కాని, శ్రీమతి బధావర్ చేతుల్లో నేను ఒట్టి తడిమట్టిలా అయిపోయాను.

ఆమె చేయవలసిన ఏర్పాట్లన్నీ ఎంతో జాగ్రత్తగా చేసింది. కాని నాకు మాత్రం ఆమె పినతండ్రి కూతురు—చంద్రిని గురించిన భయం వదలటం లేదు. భయం అంటున్నా నెందుకంటే—ఆదరభావమే ఘనీభవించి, భయంగా పరిణామం చెందుతూంటుంది....

రెణ్ణాళ్ళు గడిచాయి. మూడోనాడు చూద్దునుగదా—ఆమె నిజంగా శ్రీమతి బధావర్ కానేకాదు. దుస్తులూ అవే, ముస్తాబు కూడా అదే. ఎవరు మరి? కొంచెం పొడవుగా వుంది....చంద్రే!

ఆమె ముఖంలోగాని, నడక తీరులోగాని అస్వాభావికత ఏమీ లేదు. ఒక చేతిలో పింగాణీ పూలకుండీ, మరో చేతిలో ఉత్తరం ఒకటి పట్టుకుని నా దగ్గిరకు వస్తూ, "గుడ్ మార్నింగ్! ఇదిగో మీ ఉత్తరం!" అన్నది.

పింగాణీ పూలకుండును మేజా మీద పెట్టి, ఉత్తరాన్ని నా కందించింది. ఉత్తరం తీసుకుని నేను ఆమె వైపే చూస్తున్నాను. అవును, ఎలాంటి భేదమూలేదు. మనిషిలో రామణీయకత పూర్వంకన్నా కాస్త హెచ్చింది.

"కపిలాదేవిగారుట, మూడు రోజుల్నించీ వస్తున్నది. కాదని పంపేస్తున్నాను, ఈసారి పిలవనా రమ్మని," అన్నది.

"నిన్నా మొన్నా ఎందుకు పంపేశావ్?" అనడిగాను.

"ఇప్పుడు పిలవనా?"

"నీకు యిష్టం కాకపోతే, వద్దులే," అన్నాను.

"ఉహుం, ఇవాళ ఆమెను వెళ్ళమనటం నా చేత కావటం లేదు."

"వెళ్ళిపొమ్మని చెప్పు."

నా జవాబు విని చంద్రి నిశ్చేష్టురాలై పోయింది. కన్నుల్లో నీళ్ళు తిరిగాయి. ఆమె నా మంచం దగ్గిర మోకాళ్ళమీద కూలబడింది. నా కుడిచెయ్యి పుచ్చుకుని, తలవంచి నుదురు ఆనించి, "నన్ను క్షమించు!" అన్నది.

నాకు సహించలేనంత వేదన కలిగింది. "ఆవిడను వెళ్ళిపొమ్మని చెప్పు," అంటూ చేయి లాక్కున్నాను. చంద్రి మంచం పక్కగా వున్న తివాచీమీద వాలిపోయి వెక్కివెక్కి ఏడ్వసాగింది.

ఈ నాడు నే నేమీ చెప్పలేని స్థితిలో వున్నాను. ఆ సంఘటన ఇప్పటికీ అర్థం కావటంలేదు. ఎన్నో ఏళ్ళ క్రితం యిది జరిగిపోయినా, యీ క్షణాన జరుగుతున్న సంఘటనలా అనిపిస్తుంది, నాకు. అందువల్లనే అంటున్నాను. అంతా వ్యర్థం. నేను వ్యర్థుణ్ణి. జ్ఞాన, విజ్ఞానాలు వ్యర్థం. ఎక్కడా ఎందులోనూ ఏ మాత్రం సార్థక్యం కనిపించదు.


మా కాతాదారులందరకూ

దీపావళి శుభాకాంక్షలు

# ది స్టాండర్డ్ ప్రింటర్స్ ప్రొవైడర్స్

**5-9-279,** గన్ ఫౌండ్రి

హైదరాబాదు

ముద్రణ యంత్రములు తదితర పరికరముల వ్యాపారులు

మరియు

## స్టాండర్డ్ ప్రింటింగ్ మెషినరీ కంపెనీ

9, మౌంటురోడ్, మద్రాస్-2.

వారికి ఏజంట్లు

గ్రామ్స్: 'ప్రింట్ మాకో'

చంద్రి లేచింది. జుట్టంతా చెదిరిపోయి వుంది. బొంగురుపోయిన గొంతుతో యిలా అన్నది. "నీ దారికి అడ్డు రాకూడదనే ప్రతిన పట్టాను. అయినా పొరపాటు జరిగింది. నువు బ్రతుకుతావనుకోలేదు. మరణంలో నిన్ను నానుంచి ఎవరూ దూరం చేయలేరుగదా అనుకుంటూ వచ్చాను. నీకు స్వస్థత చిక్కిన తరవాత ఒక్కసారి నిన్నీ కళ్ళతో చూచుకుని, వెళ్ళిపోదామనుకున్నాను. అలా చేయలేక పోయాను. నన్ను క్షమించు, జయంత్!"

అంతలో చంద్రి మూర్ఛ వచ్చిన మనిషిలా నా మంచం పట్టె మీద తల పెట్టి వాలిపోయింది. "ఈ రోజునుంచీ నా ముఖం మళ్ళీ నీకు చూపించను. ఇవాళ్టికి నన్ను క్షమించు, జయంత్!" అన్నది.

ఆమె చీర చెరగు తొలగిపోయింది. జుట్టు విరబారి వున్నది. శరీరమంతా వణుకుతున్నది. చెదిరి వున్న ముంగురులు నన్ను ఆహ్వానిస్తున్నాయి. కాని నేను కదల్లేదు, మెదల్లేదు. కాసేపటికి సంబాళించుకుని, మంచం దిగి, మేజామీద వున్న పూలకుండు అందుకుని గోడకేసి విసిరికొట్టాను.

"ఆ వచ్చిన వాళ్ళెవరు? ఇక్కణ్ణించి పొమ్మను," అంటూ అరిచాను. చంద్రి తలెత్తి నాకేసి గుడ్లప్పచెప్పి చూస్తూ కూర్చున్నది. తరవాత లేచి పగిలిపోయిన పూలకుండీ ముక్కలు ఏరి తీసుకుని బయిటికి పోయి, కొద్ది సేపటికల్లా తిరిగి వచ్చింది. ఈ సారి ఆవిడతో పాటు కపిలాదేవి కూడా వచ్చింది.

"కులాసాగా వున్నావా,జయంత్ బాబూ?"అని అడిగింది కపిలాదేవి.

"ప్రాణానికేం సుఖంగా లేదు. జయంత్‌బాబు నిన్ను లోపలికి రాకుండా రెండు సార్లు తిప్పి పంపాడు గదా?" అన్నాను.

"లేదే, ఎవరు చెప్పారు నీకు? నేను యివాళే గదా యిలా వచ్చాను."

"ఈమె నెరుగుదువా కపిలాదేవీ? మా యజమానురాలు! చంద్రీ, యిలారా! ఈమె మిసెస్ కపిలాదేవి!" అన్నాను.

"ఏమన్నావ్?....అదా సంగతి!" అంటూ కపిలాదేవి, చంద్రిని కావిలించుకున్నది. చంద్రి వంగి ఆమె పాదాలు స్పృశించింది.

## 8

రోజులు గడుస్తున్నాయి. అనిత దగ్గిర్నుంచి రెండుత్తరాలు వచ్చాయి. అనిత ఈ ఉత్తరాల్లో రాస్తున్న దేమిటి? ఎవరికి రాస్తున్నట్టు? ఒక్కోరోజే ఎలాగో గడుపుతూ, నాది అన్నదేమీ యీ లోకంలో లేకుండా—హిందీ, చిత్రకళ, ఫొటోగ్రఫీ నేర్పుతూ-ఈ హోమియో డాక్టర్‌గారింట్లో కూర్చుని, ఆయన ఔదార్యంవల్ల తిండికి లోటు లేకుండా ఒక రకంగా హాయిగానే కాలం వెళ్ళబుచ్చుతున్నాను. అనిత మూడవ ఉత్తరం మాత్రం నాకు మింగుడు పడలేదు. అది నన్ను విచారసాగరంలో ముంచివేసింది. ఇక ఎక్కడికి పారిపోవాలి నేను?


దీపావళి శుభాకాంక్షలతో

# మద్రాస్ ఎనామిల్ వర్క్స్ లిమిటెడ్

65, సైడెన్‌హామ్స్ రోడ్డు,

మద్రాసు-3.

విట్రియస్ ఎనామిల్ సైన్ బోర్డ్లు, హాస్పిటల్ వేర్స్ మొదలైన

ఎనామిల్ వస్తువులు తయారుచేయువారు

వివరములకు వ్రాయండి.

గ్రామ్స్: "ఎనామిల్‌సైన్"  ఫోన్: 32346

## ఎక్కువ వడ్డీతో

## కొత్త స్మాల్ సేవింగ్సు సెక్యూరిటీలు

I 7-ఏళ్ళ నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్ (4) తడవ
వడ్డీ $7\frac{1}{4}\%$ ఏడాది కొకసారి ఇవ్వబడును
(వ్యక్తులకు మాత్రమే)

II పోస్టాఫీస్ (టయిమ్ డిపాజిట్లు)

రు. 50/-, దాని గుణిత సంఖ్యలలో లభించును

పరిమితి లేని ఎంత మొత్తమైనా పెట్టుబడి పెట్టవచ్చును

(వ్యక్తులకు మాత్రమే)

వడ్డీ

1 సంవత్సరం టయిమ్ డిపాజిట్-$5\frac{1}{2}\%$

3 సంవత్సరములు టయిమ్ డిపాజిట్-$6\frac{1}{4}\%$

5 సంవత్సరములు టయిమ్ డిపాజిట్-$6\frac{3}{4}\%$

వడ్డీ ఏడాది కొకసారి ఇవ్వబడును

III పోస్టాఫీస్ (రికరింగ్ డిపాజిట్లు)

నెలకు రు. 10/- వెనకవేస్తే అది 5 ఏళ్ళలో
రు. 700/- కు పెరుగుతుంది
(వడ్డీ $6\frac{1}{4}\%$)

సర్టిఫికెట్లపైనా, పై రెండు రకాల నేషనల్ డిపాజిట్లపైనా, ఏడాదిలో రు. 3000/- వరకు పన్ను తగ్గింపు కలదు.

ప్రకటించినవారు:

**స్టేట్ కమిషనర్, నేషనల్ సేవింగ్సు,**
**బోర్డ్ ఆఫ్ రెవెన్యూ- (ఎ. పి.), హైదరాబాదు,**


ఒక పెద్ద సేనానాయకుణ్ణి నేను. శత్రువుల తుపాకీ గుండ్లకు ఎదురుగా ఛాతీ విరుచుకుని దూకిన పరాక్రమశాలిని. ఎక్కడికి పారిపోవాలి? ఎటు పోవాలన్నా, నా దారికి అడ్డంగా అనిత కనిపిస్తూనే వున్నది-

ఒకనాటి సాయంకాలం డాక్టర్ కపిల్ గదికి వచ్చి, "జయంత్ బాబూ! ఎవరో మిష్టర్ పురీట. ఫోన్‌లో పిల్చి నిన్నుగురించి అడిగాడు. 'మేం వస్తున్నాం అని చెప్పండి,' అన్నాడు. ఎవరీ పురీ, జయంత్ బాబూ?" అని అడిగాడు.

"ఆ మిష్టర్ పురీ ఎక్కణ్నించి ఫోను చేసినట్టు?" అని అడిగాను.

"ఏదో హోటల్‌నుంచి అనుకుంటాను," అన్నాడు కపిల్‌బాబు. నేను మౌనంగా వుండిపోయాను. అనిత, భర్తను వెంట బెట్టుకు రావటం నాకు చాలా దుస్సాహసం అనిపించింది.

కపిలాదేవి నా ముఖం కేసి చూస్తూ నిలబడింది. ఆమె అనితను ఎరుగును. ఈ లోపల బయిటికి పోయిన డాక్టర్ కపిల్ గబగబా లోపలికి వస్తూ, "నీ బంధువు పురీ మహాశయు డొచ్చాడు," అన్నాడు.

"అంత తొందరేం! లోపలికి వస్తున్నారా, ఏం? డ్రాయింగ్ రూమ్‌లో కూర్చోపెట్టండి. నేను జయంత్‌బాబును అక్కడికి తీసుకు వస్తాను," అన్నది కపిలాదేవి.

కపిలబాబు వెళ్ళిపోయాడు. కపిలాదేవి నా తలమీద చేయి వేసి నిమురుతూ, "బతుకంటేనే దుఃఖం, జయంత్ బాబూ! అంతా మర్చిపోవటంలోనే వుంది సుఖం. లే, వెళదాం!" అన్నది.

లేచి బయలుదేరాను. పురీబాబు నన్ను చూసి చాలా సంతోషించాడు. పత్రికల్లో నన్ను గురించి పడిన ప్రశంసలూ, పొగడ్తలూ చదివాడట. నన్ను తమతోపాటు వచ్చివేయమన్నాడు. తాను మాత్రం రాత్రికే ప్రయాణమై వెళతాననీ, అనితకు తన వెంట నన్ను మర్నాటి ప్లేన్‌లో తీసుకురమ్మనీ చెప్పాడు.

నేను మెల్లిగా, "పురీ బాబూ! నే నిక్కణ్నించి రాలేను," అన్నాను. కాని, ఆయన బలవంతం చేశాడు. సరే, నేనూ వాళ్ళవెంట వాళ్ళు దిగిన హోటల్‌కు వెళ్ళక తప్పలేదు. అ రాత్రి పురీ బాబును రైలెక్కించేందుకు స్టేషన్‌దాకా పోయి, నేనూ, అనితా హోటల్ గదికి తిరిగి వచ్చాం. చలి విపరీతంగా వుంది. అనిత గది మూల వున్న కుంపటిలో బొగ్గులు వేసి నిప్పు చేసింది. చేతులకు తొడుగుకున్న గ్లాస్ తీసి మంచంమీద విసిరివేసింది. నేను బూట్లు విప్పి, కోటు తీసి వంకెకు తగిలించి, వచ్చి మంచంమీద పడుకుని ముఖం మీదివరకూ దుప్పటి కప్పేసుకున్నాను.

కొంతసేపు తర్వాత దుప్పటి తొలగించి అనిత కేసి చూశాను. అనిత అలాగే కుర్చీలో కూర్చుని వుంది. నేను లేచి ఒంటినిండా దుప్పటి చుట్టబెట్టుకుని ఆమె దగ్గిర కెళ్ళాను.

“లేచా వెందుకు?” అన్న దామె.

“నేను నీ వెంట రావలసిందే నంటావా?” అని అడిగాను.

“ఔను, రావలసిందే!” అన్న దామె మెల్లిగా.

నే నామె భుజం గట్టిగా పట్టుకుని, “ఇలా నా ముఖం చూసి మాట్లాడు!” అన్నాను.

అనిత కొంచెంసేపు నా ముఖంలోకి చూస్తూ వూరుకుని, “స్త్రీ దేహాన్ని అపవిత్రం అంటూ వర్ణించాయి మన శాస్త్రాలు. నీ అభిప్రాయం కూడా అంతేనా?” అన్నది.

నా నోట మాట పెగలలేదు. అనిత నా భుజం గట్టిగా పట్టుకుని తీవ్రస్వరంతో, “చెప్పు, జయంత్! స్త్రీ ఒక పిశాచమా?....చంద్రి నన్ను కలిసింది....అలోమని ఏడుస్తున్నది. చెప్పు, నీక్కావలసిందేమిటి?” అన్నది.

నే నామె పట్టు విడిపించుకుని, మంచం దగ్గిర కొచ్చి కూర్చున్నాను. అనితలో ఆవేశం మరింతగా పెరుగుతున్నట్టు నాకు తోచింది.

అనిత బుసకొడుతున్నట్టుగా, “నువ్వేమైనా అంధుడివా? నా వివాహం అయిపోయింది. మరొకరి భార్యను. నీక్కావలసిందేమిటి?” అన్నది.

“అనితా....” అన్నాను. అంతే, ఆపైన మాట్లాడలేకపోయాను.

“అనిత అంటూ ఎవళ్ళూ లేరు! నువు కోరుతున్నది అనితను కాదు, ఒక పాపిష్టిదాన్ని. నువ్వు నీచుడివి, అధముడివి, రాక్షసుడివి!” అన్నది. అనిత ఆవేశంగా.

నేను మంచంమీంచి లేచిపోయి, భుజాలు పట్టుకుని ఆమెను సరిగా కుర్చీలో కూర్చోపెడదా మనుకున్నాను. ఆమె నన్ను దూరంగానెట్టివేస్తూ, “దుర్మార్గుడా! పాపీ! జాగ్రత్త....నన్ను ముట్టుకున్నావంటే....” అంటూ దూరంగా పోయింది. నేను నిశ్చేష్టుణ్ణయిపోయాను. అనిత వికటంగా నవ్వుతూ, “నువ్వేగా పదకం సంపాయించిన మహావీరుడివి! ముందుకు రావేం మరి? రా....దగ్గిరకు....రా....” అన్నది.

అనిత అలా అనటంతో.... ఇక సహించలేకపోయాను. ముందుకో అడుగువేసి రెండు జబ్బలూ గట్టిగా పట్టుకున్నాను. ఆమె నన్ను గిచ్చింది, ఒళ్ళంతా రక్కింది, కొరికింది. ఆ పెనుగులాటలో ఆమె చీర అంతా నలిగిపోయింది. అయినా ఆమె పెనుగులాట మానలేదు. నేను బలంగా చెంపదెబ్బ కొట్టాను.

ఆ దెబ్బ కామె బిత్తరపోయింది. గుడ్లప్పగించి చూడసాగింది. నేను సిగ్గుపడి ఒకడుగు వెనక్కి వేశాను. ప్రపంచంలోని ఆశ్చర్యమంతా ఆమె కన్నుల్లో ద్యోతకమవుతున్నది....జరిగిన దానికి లజ్జపడుతున్నట్టుగా గబగబాపోయి పక్కమీద పడుకున్నది.

*COMPLIMENTS FOR THE SEASON*

**NOTA BENE ENTERPRISES**

**III-S-30, Lal Bahadur Stadium**

**HYDERABAD**

**Branch : Main Road, Kakinada.**

**PRODUCTS HANDLED**

| DOMESTIC | INDUSTRIAL & AGRICULTURAL |
| --- | --- |
| Crompton Lamps & Tubes | Loadster Miniature Circuit Breakers |
| Crompton Fittings | Crompton Exhaust Fans |
| Crompton Ceiling and Table Fans | Crompton Metal Clad Plugs & Sockets |
| Sumeet Mixers | Crompton Motors & Pumpsets |
| Larsen & Toubro Fuse Switches | Essen Deinki Control Accessories |
| Tenby Pilot Electrical Accessories | |
| Telson Cables | |

ఆ తరవాత జరిగిందేమిటో నాకు జ్ఞాపకంలేదు. ఏవో సంగతులు మాట్లాడుకున్నాం. తెల్లవారి చాలా పొద్దెక్కేవరకూ అనిత పక్కమీంచి లేవలేదు. లేచిం తరవాత మామూలుగానే తన పనుల్లో నిమగ్నురాలై పోయింది.

"జయంత్! మన మీ రాత్రికి ప్రయాణమై పోవాలి!" అన్నదామె.

"అనితా! జరిగిందానికి చాలా విచారిస్తున్నాను," అన్నాను.

అనిత చెంపలు తడివి చూసుకుంటూ, "వీట్ని గురించేనా నీ విచారం? నాకూ విచారంగానే వుంది. ఈ గుర్తులు స్థిరంగా వుండి పోయేవి కాదు గదా!" అన్నది.

అనిత మందహాసం చేసింది. కాని, ఆ మందహాసంలో ఎటువంటి విషాదరేఖ! ఆమె ఎంతో ప్రశాంతంగా నాకేసి చూస్తూ, "జయంత్! రాత్రి జరిగిందంతా మర్చిపో, నే నప్పుడు స్పృహలో లేను. ఇప్పుడు పూర్తిగా స్పృహలో వుండి మాట్లాడుతున్నాను. ఇదుగో, నీ ఎదురుగానే వున్నాగదా? కావాలంటే స్వీకరించు.... ఆడది ఎప్పుడూ యిలా చెప్పదు, ఎంత సిగ్గెగులు లేనిదైనా చెప్పదు. నువ్వన్నావు— ఇతర్ల ఉపయోగం కోసం, సౌకర్యం కోసం బతకనని— సరే, నువుకాదన్నా, సర్వదా నీ సౌకర్యం కోసమే నా జీవితాన్ని వినియోగించేందుకు సిద్ధంగా వున్నాను. తన కోసం తాను బతకడమనేది ఎక్కడన్నా వుందా? స్త్రీ పురుషుడిలో, పురుషుడు స్త్రీలో, తమ తమ విలయాన్ని సాధించుకోవాలి. ఎందువల్ల మరి, భగవంతుడు అర్థనారీశ్వరుడై య్యాడనుకున్నావ్?.... చంద్రి తెలివి తేటలులేని పిల్ల. హృదయంలోని ఏవేవో కోరికలు ఆమెనలా మూర్ఖురాల్ని చేసివుంటాయి. నేను చంద్రిని కాదు. ఈ సమయంలో, నాలో ఏ విధమైన వాంఛాలేశమూ లేదు...."

అబ్బ! ఏవిటిదంతా! ఇంకా ఏమేం విన్నానో అదంతా జ్ఞప్తికి తెచ్చుకోవాలన్న కోరిక నాకు లేదు. ఆ రాత్రే అనితను స్టేషను దాకా పంపించటానికి వెళ్ళాను. ఆ సమయంలోనే, నా నిర్ణయం ఏమిటో ఆమెకు చెప్పాను: "నే నిక కాషాయ వస్త్రాలు ధరించవలసిందే. ఇదివరకు ఉద్యోగాలకోసం వెతిక్కాను. ఇప్పుడిక విశ్రాంతి పొందాలనే నేను నిశ్చయించుకున్నాను, పురీబాబుతో కూడా చెప్పు."

"చెప్పటానికేం చెపుతాను. ఆయనేమనుకుంటారు? నిన్ను తప్పించి వేయటమేగాక, నేను తప్పించుకున్నానని కూడా అనుకుంటారు," అన్నది అనిత.

"అనుకోనీయ్. కాని.... ఇక్కడ తప్పించుకుపోగల వారెవరూ లేరు. ఆ సంగతి తెలిసిందే గదా! అందరికీ చావు రానేవస్తుంది, దాని వల్లనే బతుకు లభ్యపడుతుంది."

అనిత జవాబిచ్చేలోపల రైలు కదిలిపోయింది. నా ఇహ జీవితం నుంచి.... తన సమయం రాగానే అనిత కూడా కదిలిపోయింది!

—ఆ రోజునుంచీ ఇదీ నా వేషం! నిష్కామకర్మిష్ఠినీ, పరివ్రాజకుడినీ అయాను. గీతాలు రాస్తూంటాను, అవి పాడుతూ పోతుంటాను. నేను కవినని ప్రజలంటున్నారు. ఔనేమో! నా భగవంతుడన్నిచోట్లా వున్నాడం, నాకు తెలుసు. నావర కెక్కడాయన్ని పొందగలిగితే, అక్కడే నా ప్రయాణం ముగుస్తుంది. అదే నాకు ముక్తి!

గత జీవితం గత జీవితమే అయినా, అది నా వెంట వుంటూనే వుంది. ఇక యిప్పుడు అంతా రాసి దూరంగా నెట్టివేస్తున్నాను. ఇప్పుడు నా వయసు నలభై అయిదు సంవత్సరాలు. అప్పుడప్పుడూ మృత్యువు గుర్తు కొస్తూంటుంది....పూర్వ పరిచయస్తు లందరూ కలిశారు. బుధియా కూడా ఒకసారి వచ్చింది. ముందు నాకు పాదాభివందనం చేసి, తల ఎత్తి ముఖంలోకి చూసి—అప్పుడు నన్ను గుర్తించింది. ఆ వెంటనే ఆమెకు దుఃఖం పొర్లి వచ్చింది. ముఖాన్ని చేతులతో కప్పుకుని గబగబా వెళ్ళిపోయింది. సుమిత అతి శృంగారంగా నవ్వుతూ వచ్చింది— నవ్వుతూనే వెళ్ళిపోయింది. కుమార్ భార్య ఉదిత చనిపోయింది.... చంద్రి యిప్పు డతని దగ్గిరే వుంది. వాళ్ళూ ఒక మారు నన్ను చూడవచ్చారు. చంద్రి రెండో కొడుకు, రెండున్నర సంవత్సరాల వయసువాడు, తల్లి వేలు పట్టుకుని పక్కనే నిలబడ్డాడు. తల్లి చెప్పగా వచ్చి, నాకు పాదాభివందనం చేశాడు. ఎంతో భక్తిగా తన నుదురును నా కాళ్ళకు ఆనేట్టు వంగి నమస్కారం చేశాడు. ఆ సమయంలో చంద్రి, "అడుగు నాన్నా! వారికి మన పైన ప్రేమ వున్నదో లేదో!" అన్నది.

ఆ కుర్రవాడు వచ్చీరాని మాటల్తో, "బాబూ! మీకు మా మీద ప్రేమ లేదా?" అని అడిగాడు.

నేను సన్యాసిని! ప్రేమ భిక్ష ఎవరికి పెట్టకుండా దాచుకోగలను? అయినా, నా కనిపిస్తూ వుంటుంది: "జీవితం నిరర్థకమైన భారం మాత్రమే!" అని. దీన్ని ఎక్కడో, ఎప్పుడో, ఎవరికో—సమర్పించుకుని వదలగొట్టుకుంటే బావుండేది! ఇలా అక్కడా యిక్కడా తిరగడం, ఆయాస పడటం తప్పేవి! కానీ, ఆ పని నేను చేయలేకపోయాను. కానీ.... పునర్జన్మ అంటూ ఒకటుందని చెబుతున్నారు గదా! ఇక నాకున్న ఆశ అదొక్కటే!

———

Published by D.H. Rao, at No.1, Arcot Road, Madras-26. Printed by him at Kranti Press, 12, Francis Joseph Street, Madras-1
Controlling Editor : Sri "CHAKRAPANI"